ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
16
శుక్రవారం 11 ఆగస్టు 2017



ఉక్కబోత.. కుండపోత

ఏలూరులో గురువారం మధ్యాహ్నం వరకూ ఎండ మండితే.. సాయంత్రం కుండపోతగా వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రహదారులు నీటితో నిండిపోయి జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 6లో



కుళ్లిన గుడ్లు కావాలా తల్లీ..!

కుక్కునూరు మండలంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు కుళ్లిన గుడ్లను ఉడకపెట్టి సరఫరా చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే ఇష్టమైతే పట్టుకుని వెళ్లండి.. లేకుంటే లేదంటూ ఘర్షణకు దిగుతున్నారు. మధ్య పేజీల్లో





స్కెచ్ రెడీ

తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ క్రమబద్ధీకరణకు చర్యలు మొదలు!

- ఇప్పటికే వ్యాపారులకు హామీ ఇచ్చిన మంత్రి మాణిక్యాలరావు
- ఆక్రమణదారుల్లో అత్యధికులు ఆదాయపు పన్ను చెల్లింపుదారులే
- అది కూడా ప్రభుత్వం నిర్ణయించే నామమాత్రపు ధరకేనట
- సర్వే కోసం రంగంలోకి దిగిన రెవెన్యూ శాఖ
- రెవెన్యూ అడంగళ్‌లో సిద్ధుల చెరువుగా నమోదు
- మార్కెట్ విస్తీర్ణం 9.48 ఎకరాలు.. విలువ రూ.100 కోట్లు
- మునిసిపాలిటీకి ఏటా వచ్చే ఆదాయం రూ.32 లక్షలు

మార్కెట్ విలువ
రూ.100 కోట్లు

బ్రహ్మానందరెడ్డి మార్కెట్ 9.48 ఎకరాల్లో విస్తరించి ఉంది. దాని విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్ల వరకు ఉంటుంది. వ్యాపారులకు క్రమబద్ధీకరించి యాజమాన్య హక్కులు కల్పిస్తే ప్రభుత్వానికి రూ.10 కోట్లు కూడా వచ్చే అవకాశం లేదు.

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి): ఇది తాడేపల్లిగూడెం బ్రహ్మానంద రెడ్డి మార్కెట్. వందలాది మంది వ్యాపారాలు చూస్తూ.. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వినియోగదారులు ఇక్కడకు వచ్చి తమ కావాల్సిన సరుకులు కొనుక్కుని వెలుతుంటారు. నిత్యం కోట్లలో వ్యాపార లావాదేవీలు జరుగుతాయి. ఇప్పుడు ఈ మార్కెట్ విస్తీర్ణం సుమారు పదెకరాలు ఉంటుంది. మార్కెట్ విలువ వందకోట్లపైనే. మునిసిపాలిటీకి షాపుల అద్దెల రూపంలో ఏటా రూ.32 లక్షల ఆదాయం వస్తుంది. ఈ మార్కెట్‌లో వ్యాపారుల ఆధీనంలో వున్న స్థలాలను క్రమబద్ధీకరించి.. వారికే యాజమాన్య హక్కులు కల్పించేందుకు రంగం సిద్ధం అవుతోంది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాలు 15లో



జేబులో ప్లాస్టిక్

- 2 రకాల కార్డులు మోయాల్సిందే
- నిత్యం వీటితోనే కుస్తీ
- ఇంటిలో నలుగురుంటే 40 కార్డులున్నట్టే
- ఐటీ మహిమ

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రోడ్డు మీద బండి నడపాలంటే కచ్చితంగా మీ దగ్గర డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ ఉండాల్సిందే. బ్యాంకుకు వెళితే.. ఆధార్, పాన్, ఏటీఎం కార్డులు తప్పనిసరి. వ్యక్తిగత గుర్తింపు అడిగితే ఓటరు కార్డు చూపించాల్సిందే. వీటికితోడు మరికొన్ని కార్డులు. సరాసరిన ■ మిగతా.. 15వ పేజీలో..





ఆక్వా జోన్‌లు

- మోడల్ జిల్లాగా పశ్చిమ
- ఇక ఎడాపెడా అనుమతులుండవ్
- సమాంతరంగా ఆక్వాకు ప్రోత్సాహం
- మిగతా జిల్లాలకు ఇదే ఆదర్శం
- ప్రభుత్వానికి కలెక్టర్ భాస్కర్ ప్రతిపాదన
- ప్రశంసించిన ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ప్రసాద్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఇప్పటిదాకా ఆక్వా రంగ విస్తరణ ముసుగులో సాగుతున్న దోబూచులాటకు తెరబడనుంది. జిల్లా అంతటా ప్రత్యేక ఆక్వా జోన్‌లు ఏర్పాటుకు వీలుగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పర్యావరణ పరిరక్షణతోపాటు ■ మిగతా 15వ పేజీలో..



• కామెంట్



ఐదు వేల ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. త్వరలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలలను అనుసంధానం చేస్తూ విజ్ఞాన దాయక (వర్చువల్) తరగతులు నిర్వహిస్తాం. ఫైబర్ గ్రిడ్ ద్వారా పాఠశాలలను అనుసంధానం చేసి, ఏకకాలంలో విద్యార్థులు వినేలా, ఒకరికొకరు సంభాషించుకునే విధంగా అభివృద్ధి చేస్తున్నాం. విద్యార్థుల్లో నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించే దిశగా పాఠ్యాంశాల అభివృద్ధిపై ఎథికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేస్తాం.

– గంటా శ్రీనివాసరావు, విద్యా శాఖ మంత్రి

• చంద్రన్న సైకిళ్లపై.. చదువుల తల్లులు..

చంద్రన్న భరోసా పథకంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచితంగా అందజేసిన సైకిళ్లపై చదువుల తల్లులు ఉన్నత విద్యనభ్యసించడానికి వెళ్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలు తమ పిల్లలను మండల కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉండే ఉన్నత పాఠశాలలకు పంపి ఉన్నత చదువులు చదివించలేకపోతున్నారు.. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం బాలికలు ఇంగ్లీషు మీడియంలో ఉన్నత విద్యనభ్యసించాలని ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేసింది. దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచి ఉచిత సైకిళ్లపై వెళ్తున్న బాలికల దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' క్లిక్‌మనిపించింది..

– ఫొటోగ్రాఫర్/నాని



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

బయోమెట్రిక్ భారం

ఆర్.ఎస్.హరనాథ్, జిల్లా జేఏసీ చైర్మన్



బయోమెట్రిక్ విధానం ఉద్యోగులకు భారంగానే ఉంది. ఈ విధానానికి మేం వ్యతిరేకం కాదు..కాని సిగ్నల్ వ్యవస్థ సరిగ్గా లేనప్పుడు ఉద్యోగులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. జిల్లా కలెక్టర్ భాస్కర్ ఉద్యోగుల విషయంలో సఖ్యతగానే ఉంటున్నారు. ఎన్ని సంఘాలు వచ్చినా మా సంఘం మాత్రం ఉద్యోగుల సంక్షేమానికి మొదటి నుంచి కృషి చేస్తుంది. ఇది నిర్విరామంగా కొనసాగుతుంది.. అంటున్న జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఆర్.ఎస్.హరనాథ్‌తో మాటామంతీ..

బయోమెట్రిక్ అనుకూలమా, వ్యతిరేకమా..?

ఉద్యోగులు కొన్ని ఇబ్బందులు పడుతున్నారు. కాని బయోమెట్రిక్‌కు మేం అనుకూలం. అయితే నెట్, కరెంటు, సిస్టమ్స్ సరిగ్గా ఉండాలి. చాలా చోట్ల ఇలాంటి పరిస్థితిలేదు. సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అధిగమించేలా చర్యలు తీసుకోవాల్సింది జిల్లా యంత్రాంగమే.

ఉద్యోగులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు..?

ఒకటేమిటి.. చాలా సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటికీ చాలా చోట్ల మౌలిక సదుపాయాలు లేవు. ఆఖరుకి టాయిలెట్‌కు దిక్కులేదు. పని భారం పెరిగింది. ఖాళీలు భర్తీ చేయడంలేదు. అంతకంటే మించి ఉన్న పని భారాన్ని తక్కువ సంఖ్యలో ఉన్న ఉద్యోగులే అదనంగా మోయాల్సి వస్తుంది. మొదటి నుంచి మేం డిమాండ్ చేస్తున్నది.. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని. ప్రభుత్వానికి ఈ మేరకు రాష్ట్ర నాయకత్వం విజ్ఞాపన కూడా చేసింది.

ఉద్యోగులు ప్రభుత్వానికి అనుకూలంగా లేరా..?

ఈ వాదన ఒట్టిమాట. ప్రభుత్వం ఏదైనా పని చేయాల్సిన బాధ్యత మా మీద ఉంది. ప్రభుత్వ విధానాలను తప్పక ఆచరించాల్సిందే. కావాలనే కొందరు ఇలాంటి ప్రచారం చేస్తారు. మా జేఏసీలో ఉన్న ఉద్యోగ సంఘ సభ్యులందరూ బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ విధానాలు క్షేత్ర స్థాయికి చేరేలా చేస్తున్నదీ మేమే. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సైతం అంగీకరించారు.

కలెక్టర్ వ్యవహార శైలి ఎలా ఉంది..?

కలెక్టర్‌కు, ఉద్యోగులకు మధ్య మంచి సమన్వయం ఉంది. ఉద్యోగులు బాగా కష్టపడి పని చేశారు కాబట్టే చాలా విభాగాల్లో మన జిల్లానే మొదటి స్థానంలో నిలిచింది. కలెక్టర్‌కు మంచి పేరు వస్తే అది ఉద్యోగులకు వచ్చినట్టే. కలెక్టర్ అన్ని శాఖలను సమన్వయం చేస్తున్నారు. .

ప్రభుత్వం పెండింగ్ హామీలు..?

ఇంకా రెండు విడతల డీఏ రావాలి. మొన్నీ మధ్యనే ఒక డీఏను విడుదల చేశారు. పెన్షన్‌దారులకు మాత్రం నగదు వర్తించేలా చేయాల్సిన అవసరం ఉంది. 11వ పీఆర్సీని నియమించాలి. హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలి. పెన్షన్ విధానంలో పాత పద్ధతినే పునరుద్ధరించాలని కోరాం.. ప్రభుత్వం నుంచి స్పందన రావాల్సి ఉంది.

అవినీతి మాటేంటి..?

అవినీతి ఎక్కడా ఉండకూడదు. అవినీతి మాట మాట్లాడే మాట ముందు రాజకీయ అవినీతిని తగ్గించాలి. అన్ని స్థాయిల్లోనూ అవినీతి తొలగిపోవాలి. దీనికి ఉద్యోగులు కట్టుబడి ఉండాలి. అవినీతికి ఎవరు పాల్పడినా అది నేరమే. అవినీతిని తుడిచిపెట్టేయాలన్న ప్రభుత్వ ఆకాంక్షకు మేం కట్టుబడి ఉన్నాం.

రాజకీయ ఒత్తిళ్ళు ఎలా ఉన్నాయి..?

ఉద్యోగుల పట్ల ప్రత్యక్షంగా కనపడదు. కాని కింది స్థాయి ఉద్యోగులపై మాత్రం తీవ్రస్థాయిలోనే పొడచూపుతుంది. అయినదానికి కాని దానికి ఇబ్బందులు... ఒకటి, రెండు శాఖల్లో మాత్రం ఇది ప్రత్యక్షంగానే కనిపిస్తుంది. ఇలాంటివి మంచిదికాదు.

– ఏలూరు, ఆంధ్రజ్యోతి ప్రతినిధి



ఏపుగా పెరిగిన కోకో పంట

పశ్చిమలో కోకో సాగా

దేశంలోనే జిల్లా టాప్

ఇప్పటికే 35వేల ఎకరాల్లో పంట

మరో 10వేల ఎకరాల్లో పెంచేందుకు కసరత్తు

తాడేపల్లిగూడెం రూరల్ : కోకో సాగులో పశ్చిమ గోదావరి జిల్లా టాప్‌లో నిలిచింది. దేశంలోనే మన జిల్లా కోకో పంటలో అగ్రస్థానంలో ఉన్నట్టు ఉద్యాన అధికారుల సర్వేలో వెల్లడైంది. దీంతో ఈ పంటను మరింత బలోపేతం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే మన దేశంలో ఏ జిల్లాలో లేని విధంగా 35వేల ఎకరాల్లో ఈ కోకో పంట సాగు చేస్తున్నారు. దీనికి తోడు మరో 10వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెంచేందుకు ఉద్యాన అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో కోకో పంటలో జిల్లా మరింత పైకి వెళ్లనుంది. ఒక పక్క ప్రదాన పంట వేస్తూనే ఈ కోకో పంటను అంతర పంటగా వేసుకునేందుకు రైతులు ముందుకొస్తున్నారు. ఇప్పటికే వేసిన కోకో పంట అంతా అంతర్ పంటగానే ఉంది. దీనికి తోడు ఈ పంట వేసిన రైతులకు లాభాల పంట రావడంతో మరింత మంది రైతులు ముందుకు వస్తున్నారు. రైతులను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది.

ధర మెండే....

కోకో సాధారణంగా కొబ్బరి తోటలో వేస్తే 4 నుంచి 6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. అయితే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో ధర కొంత ఎక్కువగానే లభిస్తోంది. ఇతర రాష్ట్రాల్లో కోకో పంట కిలో రూ.175 ఇస్తుండగా కేరళ ప్రాంతంలో ఆ ధర రూ.125 మాత్రమే పలుకుతోంది. రాబోయే రోజుల్లో కేరళ, తమిళనాడు ప్రాంతాల్లో వేసిన కోకో పంట చివరి దశకు చేరుకోవడంతో మన పంటకే మరింత డిమాండ్ పెరిగి కిలో రూ.200 పైమాటే పలికే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

అంతర్ పంటగా భేష్...

జిల్లాలో ఎక్కువగా సాగు చేసే కొబ్బరి, పామాయిల్ తదితర పంటల్లో కోకో పంట చక్కగా ఇమిడిపోవడమే ఈ పంట గొప్పదనం, దీంతో రైతులు ఇటు ప్రధాన పంటతో పాటు అంతర్ పంట ద్వారా కూడా లాభాలు గడిస్తున్నారు. దీనికి తోడు ఈ పంట ద్వారా ఖర్చు తక్కువ, ఆదాయం ఎక్కువగా వస్తుంది.

కొబ్బరికి మంచి డీల్..

కోకో పంట వేసేందుకు అంతర్ పంటగా ముందుగా కొబ్బరినే ఎంచుకుంటున్నారు. దీనికి కారణం కొబ్బరి పంట చతురస్రాకారంగా వేయడం వల్ల కింద వేసే ఖోఖో పంటకు సరిపడా సూర్యరశ్మి లభిస్తుంది. దీంతో దిగుబడి బాగుంటుంది. అదే పామాయిల్ పంట త్రిభుజాకారంగా ఉండడంతో ఇందుల్లో సాగు చేస్తే సరిగా సూర్యరశ్మి అందక దిగుబడి తగ్గుతుంది. దీంతో దీన్ని కూడా శాస్త్రవేత్తలు చతురస్రాకార పద్ధతిలో వేయాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల మంచి దిగుబడి వస్తుందని చెబుతున్నారు.

దేశంలోనే నాణ్యమైన కోకో...

దేశంలో కోకో పండించే రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, గుజరాత్ తదితర రాష్ట్రాలతో పోలిస్తే మన ప్రాంతంలో పండించే కోకో కే డిమాండ్ ఉంటుంది. దేశంలోనే కాక ఇతర దేశాల్లోని చాక్లెట్, కేక్స్, డ్రింక్స్ కంపెనీలు మన కోకో కోసం ఎగబడుతుంటారు. దీంతో విదేశీ మారక ద్రవ్యం కూడా బాగా ఆర్జిస్తుంది. దీన్ని మరింత బలోపేతం చేసే దిశగా పంట సాగు చేస్తున్నారు.

సబ్సిడీ బాగుంది..

కోకో పంట వేసేందుకు ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది. హెక్టారుకు రూ.20వేల వరకూ సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. ఇది హెక్టారు వేసిన రైతుకు మొదటి సంవత్సరం రూ.12వేలు, రెండో సంవత్సరం రూ.4వేలు, మూడో సంవత్సరం రూ.4వేలు మొత్తం రూ.20వేలకు అందిస్తున్నారు. దీంతో రైతులను ఈ పంట మరింత ఆకర్షిస్తోంది.



వేసిన పంటతో ఉద్యాన అధికారి, రైతు

సాగుపై ఆసక్తి ఉంది



అన్ని పంటల కంటే కోకో పంట వేసేందుకు రైతులు ముందుకొస్తుంటారు. కోకో మన ప్రాంతంలో బాగా సాగు చేస్తుంటారు. మా ప్రాంతంలో 200 హెక్టార్లలో సాగు చేసేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించాం. రైతులు ముందకు వస్తున్నారు.

– డి.సుధీర్‌కుమార్, ఉద్యాన అధికారి తాడేపల్లిగూడెం

కోకో లాభదాయకమే



పంట తోటలు వేసే వారికి ఈ పంట మంచి లాభదాయకంగా ఉంది. ప్రభుత్వం కూడా సబ్సిడీ ఇవ్వడం శుభ పరిణామం. ధర మరింత పెరిగితే బాగుంటుంది.

– మరిడి శ్రీనివాస్, రైతు, వెంకట్రామన్నగూడెం



అధికారులతో స్వయం ఉపాధి రుణాలు, జ్ఞానభూమి కమిటీ సమావేశంలో విద్యాశాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కె.భాస్కర్

ఇంజనీర్ల కమీషన్ కక్కుర్తి

◆ సర్వశిక్ష అభియాన్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం ◆ అధికారులతో సమీక్ష

కమీషన్ల కక్కుర్తిపై ఆగ్రహం

ఏలూరు అర్బన్: విద్యాశాఖలో చేపట్టే నిర్మాణాల్లో ఇంజనీర్ల కమీషన్ల కక్కుర్తిపై కలెక్టర్ కె.భాస్కర్ మండిపడ్డారు. విద్యాశాఖ పనితీరుపై గురువారం జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ సర్వశిక్షా అభియాన్ నిధులతో చేపట్టే నిర్మాణ పనుల్లో ఇంజనీరింగ్ అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తిపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరుతోపాటు నిర్మాణాల్లో నాణ్యతాలోపం కూడా స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూ ప్రకారం పోషకాహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. ఆహారపదార్థాల నాణ్యతపై హెచ్ఎంలనే బాధ్యులుగా చేస్తామన్నారు. నీతి సూత్రాలకు సంబంధించి విద్యార్థులకు ఎంతవరకు అవగాహన అయ్యిందో తాను స్వయంగా పరిశీలిస్తానని, ఆ సమయంలో విద్యార్థులు నేర్చుకున్న పాఠాలను తనకు చెప్పకపోతే సంబంధిత టీచర్లపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ల్లాలో 12 వేల మంది టీచర్లు ఉండగా, కేవలం 7700 మంది మాత్రమే బయోమెట్రిక్ హాజరు వేస్తున్నారని, అందరూ సంబంధిత హాజరు వేయాల్సిందేనని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఆటస్థలాలను ఏర్పాటు చేయని తాడేపల్లిగూడెం, నల్లజర్ల ఎంఈవోలకు మెమో జారీ చేసి వివరణ తీసుకోవాలని డీఈవో గంగాభవానిని ఆదేశించారు. టీచర్-పేరెంట్ సమావేశాలను ఏర్పాటు చేయని ఉపాధ్యాయుల నుంచి కూడా లిఖిత పూర్వక సంజాయిషి కోరాలని ఆదేశించారు. సమావేశంలో పీవో బ్రహ్మానందరెడ్డి, జిల్లా వైద్యాధికారి కోటేశ్వరి, డిప్యూటీ డీఈవోలు పాల్గొన్నారు.

'జ్ఞానభూమి' వివరాలు..

విద్యార్థుల సమాచారాన్ని జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో పొందుపరచాలని కలెక్టర్ కె.భాస్కర్ సూచించారు. కళాశాలల్లో కొత్తగా చేరిన విద్యార్థులు, రెన్యువల్ విద్యార్థులు శుక్రవారంలోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ డీడీ రంగలక్ష్మీదేవిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 524 కళాశాలల్లో రెన్యువల్ స్టూడెంట్ రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉండగా, 439 కళాశాలల్లో మాత్రమే పూర్తిచేయడంపై డీడీని ప్రశ్నించారు. కొత్తగా చేరిన విద్యార్థుల రిజిస్ట్రేషన్లను కేవలం 248 కళాశాలల్లో మాత్రమే పూర్తిచేశారని, ఇంకా 276 కళాశాలలో ప్రారంభించనే లేదని కలెక్టర్ వివరించారు. శుక్రవారంలోగా నూరు శాతం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాల్సిందేనని ఆదేశించారు. ప్రతీ గురువారం నిర్వహించే జ్ఞానభూమి కమిటీ సమావేశానికి నన్నయ యూనివర్సిటీ ప్రతినిధులు ఎవరూ హాజరుకాకపోవడాన్ని ప్రశ్నించిన కలెక్టర్ ఈ విషయాన్ని ఉన్నత విద్య కార్యదర్శికి లేఖ రాయాలని ఆదేశించారు.

16 నుంచి 'ఉపాధి' ఇంటర్వ్యూలు

ఏలూరు టూటౌన్: జిల్లాలో సంక్షేమ ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 16 నుంచి 31 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు కలెక్టర్ కె.భాస్కర్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్వ్యూలు సంబంధిత మండల కార్యాలయాల్లో, మునిసిపాలిటీల్లో, నగరపాలక సంస్థ కార్యాలయాల్లో జరుగుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, బ్రాహ్మణ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్లకు సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం 10.30 గంటల నుంచి ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. లేనిపక్షంలో రుణాలు మంజూరు చేయడం జరగదన్నారు. ప్రభుత్వం ఎంపిక చేసిన కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ఇంటర్వ్యూలకు హాజరుకాని అధికారులు, అనధికార సభ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ఈడీలు ఝాన్సీరాణి, పుష్పలత, వీఎస్.శాస్త్రి, ఎల్‌డీఎం పి.సూర్యారావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ ప్రసాదరావు పాల్గొన్నారు.

గ్రామ వీధుల్లో ఎల్ఈడీ వెలుగులు

ఏలూరు అర్బన్: జిల్లాలో 3 లక్షల వీధి దీపాలకు ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని నెడ్‌క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు వెల్లడించారు. గ్రామాల్లో వీధిలైట్లను ఎల్ఈడి లైట్లుగా మార్పుచేసేందుకు గురువారం కలెక్టర్ భాస్కర్‌తో ఆయన చర్చించారు. రాగల రెండునెలల్లోనే అన్ని గ్రామపంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తామన్నారు. దీనికి ప్రభుత్వం రూ.50 కోట్లు విడుదల చేసిందన్నారు. ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుతో 50 శాతం విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ఒక్కో బల్బు 50 వేల గంటలు పనిచేస్తుందన్నారు. తొలివిడత జిల్లాలోని అన్ని మునిసిపాల్టీల్లో ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశామని, తదుపరి గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో నెడ్‌క్యాప్ జిల్లా మేనేజర్ డీవీ.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు

పోలీసు సిబ్బందికి ఎస్పీ సూచనలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రవిప్రకాష్, పాల్గొన్న పోలీసు అధికారులు

ఏలూరు క్రైం: అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఎం.రవిప్రకాష్ జిల్లాలోని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా నేర సమీక్షా సమావేశంలో డీఎస్పీ, సీఐ, ఎస్ఐలనుద్దేశించి ఎస్పీ మాట్లాడారు. క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరించాలన్నారు. నేర సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు నేర స్థలానికి వెళ్ళి క్షుణ్ణంగా పరిశీలించి తగిన ఆధారాలు సేకరించాలన్నారు. ప్రతీరోజూ పోలీస్‌స్టేషన్ల పరిధిలో అధికారులు సాయంత్రం వేళ విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలోని ముఖ్య కూడళ్ళల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులు పర్యవేక్షించాలన్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం విధానం ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ వి.రత్న, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పి.భాస్కరరావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన సిబ్బందికి పురస్కారం

ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ఎస్పీ ఎం.రవిప్రకాష్ నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలను అందించారు. ఏలూరు వన్‌టౌన్ కానిస్టేబుల్ ఎస్.కె.రఫీ, త్రీటౌన్ కానిస్టేబుల్ ఎస్.కె.బాజీ, పెరవలి, ఉండ్రాజవరం హెడ్ కానిస్టేబుల్ ఎస్.కృష్ణమూర్తి, కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాస్, భీమవరం టూటౌన్ హెడ్‌కానిస్టేబుల్ ఎస్.కె.జిలాని, భీమవరం రూరల్ కానిస్టేబుల్స్ ఎం.ప్రకాష్ బాబు, కె.వి.వి.సత్యనారాయణ, జంగారెడ్డిగూడెం సీఐ జి.శ్రీనివాస్‌యాదవ్, హెడ్ కానిస్టేబుల్ ఎన్.రాజేంద్రప్రసాద్‌తోపాటు కమ్యూనిటీ పోలీసింగ్ విభాగంలో వన్‌టౌన్ ఎస్ఐ కె.రామారావు, ఆకివీడు హెడ్ కానిస్టేబుల్ జయరాజుకు నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలను అందించారు.



జిల్లాకోర్టు సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా జడ్జి జి.సునీత

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషిచేయాలి

ఏలూరు క్రైం: జిల్లాలో సెప్టెంబరు 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.సునీత సూచించారు. జిల్లా కోర్టు సమావేశ మందిరంలో గురువారం వివిధశాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. కోర్టు ఫీజు చెల్లించనవసరం లేకుండా నేరుగా ప్రీలిటిగేషన్ కేసులు కూడా కోర్టులో దాఖలు చేసుకుని లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు మునిసిపల్, బ్యాంకు, ఆర్‌టిసి, విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. జాతీయలోక్ అదాలత్‌లు జిల్లాలో అన్ని ప్రధాన కోర్టులలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏలూరు, భీమవరం, నరసాపురం, కొవ్వూరు, తణుకు, తాడేపల్లిగూడెం, చింతలపూడి, పాలకొల్లు, జంగారెడ్డిగూడెం, నిడదవోలు, భీమడోలు కోర్టు ఆవరణలలో వచ్చేనెల 9న జాతీయ లోక్‌అదాలత్‌కు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని సునీత తెలిపారు. ఫస్ట్ అడిషినల్ జిల్లా జడ్జి జి.గోపి స్పెషల్ జడ్జి ఎస్సీ, ఎస్టీ జిల్లా జడ్జి కె.సునీత, లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ కె.శైలజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.ప్రశాంతి, స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ జిఎల్‌వి ప్రసాద్, ఏఎస్పీ వి.రత్న, సీఐలు మధుబాబు, రాజశేఖర్, జి.వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరావు, మురళీకృష్ణ, మునిసిపల్ కమిషనరు సాయిశ్రీకాంత్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పి.సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో నవదీపిక ప్రతిభ

ఏలూరు రూరల్: కర్ణాటక రాష్ట్రం గంగావతిలో జరిగిన కరాటే పోటీల్లో తంగెళ్ళమూడి సూర్య స్కూలు విద్యార్థిని వి.నవదీపిక కుంతీ, కటా విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిందని పాఠశాల డైరెక్టర్ కొండపల్లి చంద్రశేఖర్ తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నవదీపికను అభినందించారు. పాఠశాలలో చదువుతోపాటు క్రీడల్లో కూడా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. మరిన్ని పతకాలు సాధించి పాఠశాల కీర్తిని, దేశ గౌరవాన్ని ఇనుమడింపచేయాలని సూచించారు. పాఠశాల ఇన్‌చార్జి బి.బాబూరావు, పాపారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు నవదీపికను అభినందించారు.

చెట్లు నరికేస్తున్నారు..

• మొక్కలు నాటండి అంటూ ప్రచార హోరు • మరోవైపు వృక్షాలను కొట్టేస్తున్నారు



చెట్టు నరుకుతున్న సిబ్బంది

ఏలూరు రూరల్: వనం-మనం, పచ్చదనం, పరిశుభ్రత ఇవన్నీ ప్రచారానికే పరిమితం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వనం-మనం కార్యక్రమం నేతల ప్రచార వేదికగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నగరాన్ని పచ్చని మొక్కలతో కళకళలాడిస్తామంటూ తొలిరోజు చేసిన ఆర్భాటం కార్యాచరణలో కానరావడం లేదు. నగరంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం దాదాపు నిలిచిపోయింది. మొక్కలు అందుబాటులో లేకపోవడం, మరో కారణమో కాదు. మొక్కలు వేలాదిగా నాటి రికార్డుల్లో నిలపాలనే ఆతృత తప్పితే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగడంలేదు. మరోవైపు ప్రభుత్వ శాఖలే అడ్డొచ్చిన చెట్లను ఇష్టానుసారం నరికివేస్తున్నాయి.

చెట్లకు విద్యుత్ షాక్..

గతంలో నాటిన మొక్కలు ఇప్పుడిప్పుడే చెట్లుగా రూపాంతరం చెందుతున్నాయి. అంతలోనే విద్యుత్ సరఫరాకు ఆటంకంగా మారుతున్నాయని నిర్దాక్షణ్యంగా మోడులుగా మార్చేస్తున్నారు. ఒకపక్క మొక్కలు నాటుతుంటే మరోపక్క చెట్లను నరికివేస్తున్నారు. ప్రధాన కూడళ్లు, రోడ్లు, డివైడర్లు, రోడ్డుకు ఇరువైపులా పచ్చదనం అభివృద్ధి చేసేందుకు లక్షలాది రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెడుతుంటే విద్యుత్‌శాఖ, టెలిఫోన్ శాఖల పుణ్యమా అని మోడువారుతున్నాయి. ప్రైవేటు స్థలాలకు సమీపంలో ప్రభుత్వ కార్యాలయాల్లో పెరిగిన వృక్షాలను యథేచ్ఛగా నరుకుతుంటే సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. వృక్షాలను నరికేటప్పుడు అనుమతి తప్పనిసరి అని చెప్పే అటవీశాఖ ఏ వృక్షం నరికినా అనుమతి తీసుకోవాలనే నిబంధన పెడితే కొంతవరకు నరికివేతకు అడ్డుకట్ట వేసినట్టే. అధికారులు స్పందించి నగరంలో చెట్లను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గురు బోధ



'ఓపెన్' పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నాం

కె.రాములు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్

కొద్దిరోజుల్లో ఏపీ ఓపెన్ స్కూల్స్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యాసకులందరూ సకాలానికి నిర్ణీత పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షల్లో ఎక్కడా అవకతవకలకు తావులేకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం. థియరీ, ప్రాక్టికల్స్ పరీక్షల పర్యవేక్షణకు తనిఖీ బృందాలను కూడా నియమిస్తున్నాం. ఈ బృందాలు అన్ని పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తాయి.

• ఏలూరు అర్బన్

5.5 మిల్లీ మీటర్ల వర్షపాతం

ఏలూరు రూరల్: గడిచిన 24 గంటల్లో జిల్లాలో 5.5 మిల్లిమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పెదవేగి మండలంలో 43.4 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదుకాగా, బుట్టాయిగూడెం మండలంలో 32.6, తాళ్ళపూడిలో 13.6, గోపాలపురంలో 8.6, కొయ్యలగూడెంలో 5.0, జంగారెడ్డిగూడెంలో 1.2, టి.నరసాపురంలో 5.4, లింగపాలెంలో 11.4, కామవరపుకోటలో 6.8, ద్వారకాతిరుమలలో 18.2, నల్లజర్ల 1.6, తాడేపల్లిగూడెంలో 1.2, భీమడోలులో 10.2, ఏలూరులో 38.0, దెందులూరులో 6.2, గణపవరంలో 0.2, తణుకులో 2.8, ఉండ్రాజవరంలో 3.4, ఉండి 1.0, ఆకివీడులో 2.8, భీమవరంలో 5.4, వీరవాసరంలో 5.2, ఆచంటలో 6.8, పోడూరులో 7.6, కుక్కునూరులో 6.0, వేలేరుపాడులో 19.6 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా మొత్తంగా 264.2 మి.మీ వర్షపాతం నమోదైంది.



కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అపుస్మా ప్రతినిధులు

విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

ఏలూరు రూరల్: విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ఉపాధ్యాయ వృత్తిలో అలక్ష్యం ఉండకూడదని ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అపుస్మా) ఏలూరు జోన్ అధ్యక్షుడు మార్మాని నాగ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఏపీ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఏలూరు జోన్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల్లో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, 25 ఏళ్ల పైబడి విద్యా సంస్థలు నిర్వహిస్తున్న కరస్పాండెంట్లకు గురువారం స్థానిక వైఎంహెచ్ఎ హాలులో జరిగిన టీచర్స్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రాం (టీఈపీ) కార్యక్రమంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ వేల మంది తల్లిదండ్రులు వారి పిల్లల బాధ్యత ఉపాధ్యాయుల భుజస్కంధాలపై పెడతారన్నారు. ఉపాధ్యాయులు అలక్ష్యాన్ని విడనాడి నిబద్ధతతో పని చేయాలన్నారు. అపుస్మా ఉపాధ్యక్షుడు ఎంబీఎస్.శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఏ పనికైనా ఏలూరు జోన్ ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఉపాధ్యాయులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు.

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంపై ఉపాధ్యాయులకు హ్యాండ్ రైటింగ్ రీసోర్స్ పర్సన్ వై.మల్లికార్జునరావు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 25ఏళ్లుగా విద్యా సంస్థలను నడుపుతున్న 9 మంది కరస్పాండెంట్లకు, ఒకే పాఠశాలలో పదేళ్లకు మించి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న 21 మందిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సెక్రటరీ కడియాల విజయలక్ష్మిచౌదరి, జోన్ ఉపాధ్యక్షుడు ఎల్.గిరిబాబు, పాలడుగు మురళీశ్యాం, పి.సాగర్ బాబు, కె.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి ఎన్ఆర్‌కేఏ.ప్రసాద్, ప్రైవేటు విద్యాసంస్థల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు వ్యాక్సిన్

ఏలూరు రూరల్: వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు అన్నారు. శనివారపుపేట దళితవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. మీజిల్స్, తట్టు, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా చిన్నారులకు టీకాలు వేయించాలన్నారు. ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలనుకాపాడేందుకు వేస్తున్న టీకా సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీహెచ్.విజయలక్ష్మి, సీహెచ్.రామలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

పేదలకు ప్రభుత్వం అండ

ఏలూరు రూరల్: ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని కార్పొరేటర్ మారం హనుమంతరావు అన్నారు. ఎనిమిదో డివిజన్‌లో కొత్తగా మంజూరైన చంద్రన్న భరోసా పింఛన్లు గురువారం అందించారు. గతంలో ఉన్న పింఛన్లు ఐదు రెట్లు పెంచి ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతీనెలా పింఛన్లు అందిస్తూ చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



పింఛన్ అందజేస్తున్న కార్పొరేటర్ హనుమంతరావు

సంక్షిప్తంగా..

తపాలా శాఖ లేఖా రచన పోటీలు

ఏలూరు రూరల్: తపాలా శాఖ జాతీయస్థాయిలో లేఖా రచన పోటీలు నిర్వహిస్తుందని ఏలూరు డివిజన్ సూపరింటెండెంట్ తెలిపారు. 'డియర్ బాపు (మహాత్మాగాంధీ), యూ ఇన్‌స్పైర్డ్ మీ' అంశంపై ఇంగ్లీషు, హిందీ, ప్రాంతీయ భాషల్లో ఎ4 సైజు పేపర్‌లోగాని, వెయ్యి పదాలు లేక 500 పదాలు మించకుండా రాయాల్సి ఉందన్నారు. ఉత్తరాలు ఈనెల 15లోపు చేరాలన్నారు. రాసిన ఉత్తరాలను ఏలూరు, జంగారెడ్డిగూడెం ప్రధాన తపాలా కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉత్తరాల బాక్సుల్లో మాత్రమే వేయాలన్నారు. ఈ పోటీలు 18 ఏళ్లలోపు, పైబడి విభాగాలు జరుగుతాయన్నారు. జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ. 50 వేలు, 25 వేలు, 10 వేలు అందిస్తారన్నారు. సర్కిల్‌స్థాయిలో ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.25 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విజేతలకు అక్టోబర్ 2న బహుమతులు ప్రదానం జరుగుతుందన్నారు.

రేపు ఏపీటీఎఫ్ సమావేశం

ఏలూరు అర్బన్: ఏపీటీఎఫ్ జిల్లా సబ్ కమిటీ సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీఎన్‌వి ప్రసాదరావు, బీఏ.సాల్మన్‌రాజు తెలిపారు. టీచర్ల ఉమ్మడి సర్వీస్‌రూల్స్, పదోన్నతులు, ఎయిడెడ్ టీచర్ల బదిలీలు, పదోన్నతులు, మున్సిపల్, ట్రైబల్ టీచర్ల సమస్యలపై చర్చిస్తామని వివరించారు. సమావేశానికి సంఘ సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

15న 'విశ్వశాంతి' వార్షికోత్సవం

ఏలూరు రూరల్: అగ్రహారంలోని ప్రతాప విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 15న విశ్వశాంతి సమాజం భగవన్నామ ప్రచార సంస్థ వార్షికోత్సవం నిర్వహిస్తామని సంస్థ అధ్యక్షుడు కె.సుబ్బారావు తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హనుమాన్‌చాలీసా పారాయణ, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు రామనామ సంకీర్తన గానం తదుపరి సభ నిర్వహిస్తామని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నేడు దత్తనాథ క్షేత్రంలో పూజలు

ఏలూరు రూరల్: శుక్రవారం శ్రావణ బహుళ చవితి, సంకట హర చవితి సందర్భంగా మండలంలోని దొండపాడు దత్తనాథ క్షేత్రంలో విశేష పూజలు, ఏకాదశ రుద్రాభిషేకం, స్వామికి విశేష అలంకరణ, గణపతి వ్రతం నిర్వహిస్తామన్నారు. భక్తులు గణపతి వ్రతాన్ని ఆచరించి స్వామి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

పాత్రికేయులకు బీమా కార్డులు

ఏలూరు రూరల్: జిల్లాలో జర్నలిస్టుల సమగ్ర బీమా పథకంలో దరఖాస్తు చేసిన పాత్రికేయులకు ఈనెల 12 నుంచి సమగ్ర బీమా కార్డులు అందిస్తామని జిల్లా సమాచార పౌర సంబంధ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.భాస్కర నరసింహం తెలిపారు. జర్నలిస్టుల సమగ్ర బీమా పథకానికి దరఖాస్తు చేసిన పాత్రికేయులు ఈనెల 12 నుంచి కార్యాలయం పనివేళల్లో కార్డులు అందిస్తామని తెలిపారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
గురువారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	40-00
వంగ	20-00
బెండ	18-00
మిర్చి	36-00
కాకర	20-00
బీర	16-00
క్యాబేజి	18-00
క్యారెట్	36-00
దొండ	20-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	29-00
దోస	14-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	28-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	30-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	34-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	64-00
రైస్	34-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	దర్శకుడు
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	గౌతమ్ నంద
అంబికా స్క్రీన్ 2	దండుపాళ్యం-2
అంబికా స్క్రీన్ 3	డిజె దువ్వాడ జగన్నాథం
మినీ సత్యనారాయణ	గౌతమ్ నంద
సత్యనారాయణ	శమంతకమణి
సాయి బాలాజీ	నక్షత్రం
బాలాజీ	గౌతమ్ నంద
క్రాంతి	నక్షత్రం

భారీ వర్షం


హోరున కురుస్తున్న వర్షం


మహిళల ఇబ్బందులు


దట్టంగా అలుముకున్న మేఘాలు


మునిగిన రహదారి









ఉత్తీర్ణత పెరగాలి : మునిసిపల్ కమిషనర్


ప్రధానోపాధ్యాయులతో సమీక్షిస్తున్న మునిసిపల్ కమిషనర్

ఏలూరు ఫైర్‌స్టేషన్: నగరపాలక సంస్థ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉత్తీర్ణత పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కమిషనర్ వై.సాయిశ్రీకాంత్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం ప్రధానోపాధ్యాయుల సమావేశం కమిషనర్ అధ్యక్షతన జరిగింది. పదో తరగతి ఉత్తీర్ణత శాతం మెరుగుపడాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అడ్వాన్స్ ఫౌండేషన్ కోర్సు, కెరీర్ ఫౌండేషన్ కోర్సులను మరింత పటిష్టవంతంగా అమలు చేయాలన్నారు. పాఠశాలల్లో క్రీడా వసతులు కల్పించడమే కాకుండా ఆట స్థలాలను మెరుగుపర్చడానికి కమిషనర్ ప్రధానోపాధ్యాయులకు తగిన సూచనలు ఇచ్చారు. ఫౌండేషన్ కోర్సులకు సంబంధించి హెచ్ఎంలకు తెలుగు మీడియం పుస్తకాలు అందించామని, అవసరమైన విద్యార్థులకు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా గత ఏడాది పదవ తరగతి పరీక్షా ఫలితాలు ఆశా జనకంగాలేవని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు ఇప్పటి నుండే పదవ తరగతిలో పదికి పది పాయింట్లు ప్రతీ ఒక్క విద్యార్థి సాధించే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. సమావేశానికి ఆలస్యంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులపై కమిషనర్ మండిపడ్డారు. ముందుగా సమాచారం ఇచ్చినా ఇంత ఆలస్యంగా వచ్చారంటే బాధ్యతలేదని అర్థమవుతుందని, ఇలాంటి మీరు విద్యార్థులకు ఏమి బోధిస్తున్నారని నిలదీశారు. ఇలాంటివి జరిగితే సహించేదిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి గైర్హాజరైన హెచ్ఎంలకు షోకాజు నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆర్.రాంబాబు, మేనేజర్ సి.హెచ్.వి.వి.ఎన్.మూర్తి, హెచ్ఎంలు, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ


శిక్షణ కార్యక్రమంలో మల్లికార్జునరావు

ఏలూరు రూరల్: పదో తరగతి పరీక్షల్లో ప్రతీ విద్యార్థి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులుకావాలనే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు హేలాపురి డైమండ్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి ప్రదీప్ తెలిపారు. శనివారపుపేట జడ్పీ పాఠశాలలో 120 మంది విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ మోటివేటర్ వై.మల్లికార్జునరావుతో చదువు, రాత పరీక్ష, పరిజ్ఞానం, జ్ఞాపకశక్తి, వ్యాకరణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. మోటివేటర్ వై.మల్లికార్జునరావు మాట్లాడుతూ పరీక్షలు రాసే సమయంలో ముందుగా ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదవాలన్నారు. ఎన్ని మార్కులకు ప్రశ్న ఇచ్చారో అన్ని మార్కులకు సంబంధించిన జవాబులన్నీ రాయాలన్నారు. అక్షర దోషాలు ఉండకూడదని, వాక్య నిర్మాణం కచ్చితంగా ఉండాలన్నారు. తప్పులు ఉండకూడదన్నారు. ఏ రోజు పనిని ఆ రోజే పూర్తిచేసి వాయిదా పద్ధతులకు స్వస్తి చెప్పాలన్నారు. విద్యార్థులకు పర్సనాలిటీ డవలప్‌మెంట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కె.విజయలక్ష్మి, జోన్ చైర్మన్ వడ్లపూడి కృష్ణమోహన్, పాఠశాల హెచ్ఎం, క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

'గరగపర్రు దళితులకు న్యాయం జరిగింది'

ఏలూరు టూటౌన్: సాంఘిక బహిష్కరణకు గురైన గరగపర్రు దళితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ ఆదేశాలను అమలు చేయడంపై మాల మహానాడు నగర అధ్యక్షుడు అబ్బూరి అనిల్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. జడ్పీ అతిథిగృహంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. దళితులకు ఇంటికి రూ.లక్ష చొప్పున, మూడు నెలలపాటు సరిపడా రేషన్, 120 ఇళ్ల పట్టాలు, 150 ఉపాధి హామీ పనిదినాలను కమిషన్ ఆదేశాల మేరకు కలెక్టర్ అందజేశారన్నారు. భవిష్యత్తులో దళితులకు అన్యాయం జరిగితే ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి వందన జీవనశ్యాం, సానాసి రమణ, టి.రాకేష్, పెనుమాల ప్రవీణ్‌కుమార్, బొద్దుల వేణు, సంచాని మహేష్, బేతాళ ప్రసాద్, తోట రవి పాల్గొన్నారు.

ముగిసిన హస్త కళల శిక్షణ

ఏలూరు అర్బన్: హస్తకళలపై సెయింట్‌థెరిస్సా మహిళా కళాశాల గృహవిజ్ఞానశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 3 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ గురువారం ముగిసింది. పిడిలైట్ సంస్థ ప్రతినిధి అరుణకుమారి మాట్లాడుతూ వర్క్‌షాపులో విద్యార్థినులకు టై అండ్ డై లిప్ ఆన్ వర్క్, గ్లాస్ పెయింటింగ్, స్టైయిన్‌ఉడ్, టీషర్ట్‌పెయింటింగ్, లిక్విడ్ ఎంబ్రాయిడరీ, ఫొటోఫ్రేమ్, నేమ్‌బోర్డు వంటి హస్తకళలపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. విద్యార్థులు తెలుసుకున్న అంశాలను ఖాళీసమయాల్లో ప్రాక్టీస్ చేయాలని సూచించారు. కళాశాల హోంసైన్సు విభాగం అధ్యాపకులు డాక్టర్ కె.రాణి, డాక్టర్ ఎం.పద్మజ, పీఎస్ భానుప్రసన్న, టి.ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

పాముకాటుతో యువకుడికి అస్వస్థత

ఏలూరు క్రైం: పొలంలో పురుగు మందు పిచికారీ చేయడానికి వెళ్ళిన యువకుడిని పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యారు. భీమడోలు మండలం అంబరుపేటకు చెందిన దాసరి సాల్మన్‌రాజు(35) వ్యవసాయ పనులు చేస్తుంటాడు. గురువారం ఒక రైతు పొలంలో పురుగు మందు పిచికారీ చేయడానికి వెళ్ళాడు. అతడిని పాము కాటు వేయడంతో తీవ్ర అస్వస్తతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌సిగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	35	24
భీమవరం	33	25
తణుకు	34	25
తాడేపల్లిగూడెం	34	25
నరసాపురం	33	26
పాలకొల్లు	33	25
నిడదవోలు	34	24
కొవ్వూరు	34	25
జంగారెడ్డిగూడెం	34	24

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	9
రాణి చిన్నయమ్మారావు సదనం	18
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	2
ఆండాళ్ సదనం	1
పద్మావతి సదనం	1
ధర్మ అప్పరాయ సదనం	98
కాటేజీలు	14

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	77.00
లైవ్ రిటైల్	91.00
విత్ స్కిన్	127.00
స్కిన్ లెస్	150.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.43

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,907
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,517
వెండి (కేజీ)	: 40,260

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70



ఏలూరు మెయిన్ బజారులో వానలో ప్రజల పాట్లు



ఏలూరులో నీటమునిగిన రోడ్డు

ఏలూరు నగరంలో భారీ వర్షం

పల్లపు ప్రాంతాలు జలమయం

ఉదయం ఉక్కపోత, సాయంత్రం భారీవర్షంతో ఉపశమనం

ఏలూరు సిటీ: ఉదయం భానుడి ప్రతాపంతో ఉక్కపోత.. సాయంత్రానికి దట్టమైన మేఘాలు ఆవరించి నగరంలో భారీగా వర్షంతో ఉపశమనం. నగరంలో గురువారం వాతావరణం తీరు ఇది. భారీ వర్షంతో నగరంలోని పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో రహదారులపై వర్షపు నీరు భారీగా నిలిచింది. వర్షపు నీరు డ్రెయినేజీ నీటితో కలవడంతో ఆయా ప్రాంతాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని ప్రాంతాల్లో రహదారులపై ఉన్న గోతులు వర్షపునీటితో పూర్తిగా నిండిపోవడంతో ఎక్కడ గోతులు ఉన్నాయో తెలియక ఇటు పాదచారులు, ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గురువారం సాయంత్రం మొదలైన వర్షం రాత్రి వరకు కురుస్తూనే ఉంది. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు వర్షపు నీటితో పూర్తిగా నిండిపోయాయి.

యనమదుర్రులో గల్లంతైన యువతి మృతదేహం లభ్యం



బొరుసు మౌనిక (ఫైల్‌ఫొటో)

భీమవరంక్రైం : భీమవరంలో యనమదుర్రు డ్రెయిన్ ఫుట్‌పాత్ బ్రిడ్జిపై నుంచి బుధవారం మధ్యాహ్నం దూకిన యువతి మృతదేహం గురువారం సాయంత్రం యనమదుర్రు డ్రెయిన్‌లో లభ్యమైంది. బలుసుమూడికి చెందిన బొరుసు మౌనిక (18) చదువు మానివేసి ఇంటి వద్దే ఉంటున్నది. తండ్రి లేకపోవడంతో తల్లి, సోదరుడు కీర్తి కుమార్‌తో కలిసి ఉంటుంది.మౌనికకు చిన్నప్పటి నుంచి ఉబ్బసంతో బాధపడుతోంది. ఇటీవల బాగా అనారోగ్యం చేయడంతో ఆమెను ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించారు. ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడం, తిన్నవెంటనే వాంతులు అవడంతో అనేక రకాల ఇబ్బందులు పడుతూంది. ఇదిలా ఉండగా ఈనెల 9వ తేదీన మధ్యాహ్నం మౌనిక ఇంటి నుంచి చెప్పకుండా బయటకు వెళ్ళిపోయింది. ఆమె సోదరుడు అన్నిచోట్లా వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం సాయంత్రం టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే బుధవారం మధ్యాహ్నం సుమారు 3గంటల సమయంలో యువతి యనమదుర్రు డ్రెయిన్‌లోకి దూకిందంటూ పెద్దఎత్తున జనం గుమిగూడటంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం రాత్రి గొల్లవానితిప్ప శివారు గూట్లపాడు రేవు వద్ద ఒక మృతదేహం తేలిందంటూ టూటౌన్ పోలీసులకు సమాచారం అందడంతో వారు అక్కడకు వెళ్ళి మృతదేహాన్ని బయటకు తీయించారు. ఆ మృతదేహం మౌనికదిగా గుర్తించినట్లు టుటౌన్ ఏఎస్‌ఐ రమణ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తామని చెప్పారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లాజట్లు ఎంపిక

తాడేపల్లిగూడెం అర్బన్ : కడప జిల్లా పొద్దుటూరులో ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక కార్యక్రమం స్థానిక భవన్స్‌లో గురువారం నిర్వహించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.హరిబాబు, ఆదిరెడ్డి సత్యనారాయణ పాల్గొని ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 178 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో అత్యంత ప్రతిభ కనబరిచిన 36 మందిని ఎంపిక చేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ సుబ్బారావు, వ్యాయామోపాధ్యాయులు నాగరాజు, ప్రదీప్, ప్రసాద్, సుజాత, హెచ్.భాస్కర్, గణేష్, బాబూరావు, చింతకాయల సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధితురాలు పద్మకు మహిళా సంఘాల బాసట

పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు అందజేస్తున్న గురజాల పద్మ

ద్వారకాతిరుమల: ఆడపిల్ల పుట్టిందని గెంటివేశారనే కథనంపై మహిళా సంఘాలు బాధితురాలికి అండగా నిలిచాయి. ఆమెకు తోడుగా వెళ్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డిఎల్‌ఎఎస్ చైర్మన్, జిల్లా జడ్జి గంధం సునీత ఆదేశాలతో భీమడోలు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దీపాదైవకృప ఆదేశానుసారం బాధితురాలు పద్మ నుంచి ఫిర్యాదు స్వీకరించినట్లు న్యాయవాదులు ఎస్.గోపి, కెఎంఎస్ శ్రీనివాసులు, కె.గంగరాజులు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఐ. వీర్రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు నెక్కంటి జగదాంబ, జిల్లా సెక్రటరీ జి.శారద, జిల్లా నాయకురాలు విజయలక్ష్మి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ సాలి రాజశేఖర్, కో కన్వీనర్ గంగరాజు, బహుజన సమాజ్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కలపాల రాజకుమార్, రాష్ట్ర మహిళా యాదవ సంఘం నాయకురాలు సాయిల స్వాతి, తదితరులు ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పెన్షన్, మ్యూచ్యువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరు వేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు అటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



కొంతేరు పంచాయతీ కార్యదర్శి సురేష్‌ను (టీషర్టు వ్యక్తి) విచారిస్తున్న ఏసీబీ అధికారులు

లంచం రూ.6వేలు

బిల్లు సొమ్ము చెల్లించేందుకు 2శాతం కమీషన్ డిమాండ్

ఏసీబీని ఆశ్రయించిన కాంట్రాక్టర్

లంచం సొమ్ము తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన కొంతేరు పంచాయతీ కార్యదర్శి

కొంతేరు (యలమంచిలి): సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టరు నుంచి లంచం తీసుకుంటుండగా కొంతేరు పంచాయతీ కార్యదర్శి కె.సురేష్‌పై గురువారం ఏసీబీ అధికారులు దాడి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ గోపాలకృష్ణ విలేకర్లకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎంపీ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో కొంతేరుకు సీసీ రోడ్డు మంజూరైంది. ఈ రోడ్డుని నిర్మించేందుకు ఆరుమిల్లి లక్ష్మణరావు అనే కాంట్రాక్టరు కాంట్రాక్టు దక్కించుకుని పనులు చేపట్టాడు. ఈ నేపథ్యంలో పనులకు సంబంధించి బిల్లుల సొమ్ము తొలుత రూ. 2లక్షలు మంజూరు కాగా రెండో దఫా రూ. 3లక్షలను పంచాయతీరాజ్ ఈఈ పంచాయతీ ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ సొమ్మును చెక్ రూపంలో ఇవ్వడానికి సంబంధిత సర్పంచ్, కార్యదర్శి సంతకాలు అవసరం. అయితే చెక్ ఇవ్వాలంటే రూ.3 లక్షలకు 2శాతం చొప్పున తనకు లంచం ఇవ్వాలని కార్యదర్శి సురేష్ డిమాండ్ చేయగా లక్ష్మణరావు నిరాకరించాడన్నారు. ఈ క్రమంలో గత నెల 19న కార్యదర్శి సురేష్ కాంట్రాక్టరుకు ఫోన్ చేసి 'అందరూ ఇస్తుంటే నీకు వచ్చిందా' అంటూ ఎగతాళిగా మాట్లాడగా ఆ మాటలను రికార్డు చేసి ఏసీబీ అధికారులను లక్ష్మణరావు ఆశ్రయించినట్టు వివరించారు. గురువారం ఉదయం 9:45 నిమిషాలకు ఏసీబీ అధికారులు ఇచ్చిన రూ. 6 వేలు కొంతేరు పంచాయతీ కార్యదర్శి సురేష్‌కు కాంట్రాక్టర్ లక్ష్మణరావు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఏసీబీ డీఎస్పీ వెల్లడించారు. లంచం సొమ్ము రూ. 6వేలు నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. సీఐలు యు.జె.విల్సన్, కె.శ్రీనివాస్‌లు దాడిలో పాల్గొన్నారు. కొంతేరుకు సురేష్ రెగ్యులర్ కార్యదర్శిగా పనిచేస్తూ నారినమెరక, గంగడపాలెం, లక్ష్మీపాలెం, కట్టుపాలెం పంచాయతీలకు కూడా కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాడు. ఏసీబీ అధికారుల వాహనాలు పంచాయతీ కార్యాలయం ఎదుట ఉండటంతో ఏమి జరిగిందోనని స్థానికులు అధిక సంఖ్యలో గుమిగూడారు.

కమీషన్ ఇవ్వాలంటూ ఇబ్బంది పెట్టాడు...

● ఆరుమిల్లి లక్ష్మణరావు, కాంట్రాక్టర్



రూ. 10లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మించేందుకుగాను కాంట్రాక్టరును దక్కించుకున్నాను. మొదటి దఫా రూ. 2లక్షలు రాగా, రెండోసారి రూ. 3లక్షలు మంజూరు అయ్యాయి. ఆ సొమ్మును పొందడానికి సంబంధిత కార్యదర్శి 2శాతం చొప్పున కమీషన్ డిమాండ్ చేశాడు. దీనికి నిరాకరించడంతో సర్పంచ్ సంతకం లేకుండా చెక్కును ఇచ్చాడు. ఆచెక్కు సర్పంచ్ సంతకం లేకపోవడంతో చెల్లలేదు. ఇదేమిటని ఫోన్ చేసి అడిగితే 'అందరూ ఇస్తూంటే నీవు ఇవ్వవా, నేను అడిగినంత ఇవ్వలేనందునే ఆ చెక్కుపై సర్పంచ్ సంతకం లేకుండా ఇచ్చాను' అని చెప్పడంతో ఆ మాటలను రికార్డు చేసి ఏసీబీ అధికారులను ఆశ్రయించాను.

రైలు ఢీకొని విద్యార్థి మృతి



దిలీప్‌కుమార్ (ఫైల్)

అత్తిలి: అత్తిలి మండలం లక్ష్మీనారాయణపురం శివారు వనెంవారిపాలెంలో గురువారం రైలు పట్టాలు దాటుతున్న ఒక విద్యార్థిని రైలు ఢీ కొట్టడంతో మృతి చెందాడు. వనెంవారిపాలెంకు చెందిన వీరవల్లి శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి దంపతులకు చిన్నకుమారుడైన వీరవల్లి దుర్గా దిలీప్ కుమార్(17) ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. దుర్గా దిలీప్ కుమార్ రైలు పట్టాలకు అవతలి వైపు ఉన్న పశువుల పాక వద్దకు వెళ్లి గేదెలకు గడ్డి వేసి తిరిగి ఉదయం 8.30 సమయంలో వస్తూ రైల్వేట్రాక్ దాటుతుండగా భీమవరం నుంచి రాజమండ్రి వెళ్తున్న పాసింజర్ ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది. దుర్గా దిలీప్‌కుమార్ భీమవరం డీఎన్ ఆర్ కళాశాలలో పాలిటెక్నిక్ చదువుతున్నాడు. గురువారం విద్యా సంస్థలు బంద్ పాటించడంతో కళాశాలకు సెలవు కావడంతో ఇంటి వద్దే ఉన్నాడు. పశువులకు గడ్డి వేయడానికి వెళ్లి దుర్మరణం పాలయ్యాడు. సంఘటనా ప్రదేశానికి రైల్వే ఎస్ఐ ప్రసాదరావు వచ్చి కేసు నమోదు చేశారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దుర్గా దిలీప్‌కుమార్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

● మేకల కాపరి మృతదేహం లభ్యం

ద్వారకాతిరుమల: పోలవరం కుడికాల్వలో పడిన మేకపిల్లను కాపాడి అదుపు తప్పి కాల్వలో పడి గల్లంతైన మేకల కాపరి మృతదేహం లభ్యమైనట్టు ఎస్ఐ ఐ.వీర్రాజు తెలిపారు. ఎం.నాగులపల్లి ఎస్సీకాలనీ అశోక్‌నగర్‌కు చెందిన మేకల కాపరి చవటపల్లి ధర్మరాజు (28) బుధవారం కుడికాల్వలో గల్లంతైన విషయం విదితమే. దెందులూరు మండలం చల్లచింతలపూడి వద్ద కాల్వలో గురువారం మృతదేహం లభ్యం కావడంతో బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

● కాల్వలో గుర్తుతెలియని మృతదేహం

ఉంగుటూరు: కైకరం వద్ద ఏలూరు కాల్వలో వంతెన సమీపంలో గుర్తుతెలియని మృతదేహాన్ని చేబ్రోలు పోలీసులు కనుగొన్నారు. సుమారు 35 సంవత్సరాల వయస్సు ఉన్న యువకుడి మృతదేహం ఏలూరు కాల్వలో కొట్టుకురావడాన్ని గమనించిన స్థానికులు చేబ్రోలు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని కాల్వ నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు చేబ్రోలు ఎస్ఐ తాడి నాగవెంకట్రాజు సెల్ నెంబర్ 94407 96658, చేబ్రోలు పోలీస్‌స్టేషన్ 08818- 251233 నెంబర్‌లో తెలపాలన్నారు.

పూళ్ళలో పిచ్చికుక్క స్వైరవిహారం

● ఎనిమిది మందికి గాయాలు

భీమడోలు: పూళ్ళ గ్రామంలో గురువారం పిచ్చికుక్క దాడి చేసి గ్రామంలోని పడమర దళితపేట, కొత్తపేటలకు చెందిన ఎనిమిది మందిని గాయపరిచింది. గాయాలైన వారిలో ఎస్. బంగారమ్మ, దినేష్, రాంబాబు, చరణ్, ఎం.ప్రియాంక, మురళీకృష్ణ, వాణి, శంకర్ ఉన్నారు. వీరంతా పూళ్ళ ప్రాథమిక వైద్య కేంద్రంలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

● విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

భీమడోలు: పూళ్ళలో విద్యార్థి అదృశ్యంపై భీమడోలు పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామంలోని కుమ్మరికుంట కాలనీకి చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న అంగడాల వాసు ఈనెల 8వ తేదీన ఉదయం పాఠశాలకు వెళ్లి మళ్ళీ తిరిగిరాలేదు. బంధువులు, తల్లిదండ్రులు అన్నిచోట్లా వెతికినప్పటికీ ఆచూకీ తెలియలేదు. అయితే వాసుకి మామయ్య వరసైన ఒక వ్యక్తి అపహరించి ఉండవచ్చని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గురువారం ఉంగుటూరు మండలం కైకరం ఏలూరు కాల్వలో ఒక యువకుడి మృతదేహం వెలుగుచూడడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్న ఆ వ్యక్తికి పూళ్ళలో దేహశుద్ధి చేశారు. అయితే కాల్వలో కొట్టుకు వచ్చిన మృతదేహం వాసుది కాదని గుర్తించారు. అనంతరం భీమడోలు పోలీస్‌స్టేషన్‌లో బాలుడి అదృశ్యంపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.

మద్యం మత్తులో పంట బోదెలో పడి మృతి



మృతి చెందిన నర్శింహమూర్తి

తణుకు: ఇరగవరం కాలనీలో నివాసముంటున్న రిక్షా కార్మికుడు మీసాల నర్శింహమూర్తి (62) బుధవారం రాత్రి పంట బోదెలో పడి మృతి చెందాడు. నర్శింహమూర్తి నరేంద్ర సెంటర్, కస్పల వెంకన్నసెంటర్‌లో రిక్షా తొక్కేవాడు. భార్య విజయలక్ష్మి ఇళ్లల్లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం రాత్రి మద్యం కోసం భార్యను రూ. 50 అడిగి రాత్రి 9.30 రిక్షా వేసుకుని వెళ్లాడు. ఇరగవరం రోడ్డులోని పెట్రోల్ బంక్ సమీపంలోని పంట బోదెలో మద్యం మత్తులో పడిపోవడంతో పైకిలేవలేని స్థితిలో చనిపోయాడు. తెల్లవారిన తరువాత స్థానికులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పట్టణ ఏఎస్ఐ బెన్నిరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుళ్లిన వృద్ధురాలి మృతదేహం

తణుకు: ఒక వృద్ధురాలి మృతదేహం కుళ్లిపోయి ఉన్నా కనీసం పట్టించుకునేవారే కరువయ్యారు. తణుకు సజ్జాపురంలోని తల్లీపిల్లల ఆసుపత్రి ఎదురుగా ఉన్న భవనంలో ఒక రిక్షా కార్మికుడు భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే ఏం జరిగిందో ఏమో కాని రిక్షా కార్మికుడి భార్య చనిపోయింది. ఎప్పుడు చనిపోయిందో తెలియదు.. గురువారం ఉదయం నుంచి దుర్వాసన వస్తుండడంతో పరిసర ప్రాంతాల వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బందులెవరు లేరనే సాకుతో వదిలేసి వెళ్లిపోయారు. ఆ తరువాత ఆమె భర్త వచ్చి చూసి వెళ్లిపోయాడు. పరిసర ప్రాంతాలవారు మాత్రం ఆ దుర్వాసన భరించలేక ఇబ్బంది పడుతున్నారు.

తాళంవేసి ఊరెళితే ఇల్లు దోచేశారు..

జిన్నూరులో భారీ చోరీ

40 కాసులకు పైగా బంగారం, 2 కిలోలు వెండి, రూ.40 వేలు నగదు అపహరణ



ఇంట్లో చెల్లాచెదురుగా పడిఉన్న సామగ్రి

పోడూరు: జిన్నూరు రాజులవీధిలో తాళంవేసి ఉన్న ఇంట్లో భారీ చోరీ జరిగింది. 40 కాసులకు పైగా బంగారం, 2 కిలోలు వెండి వస్తువులు, రూ.40 వేలు నగదు చోరీ గురయ్యాయి. ఇంటి యజమానురాలు చింతలపాటి అప్పలనర్సమ్మ ఇరవై రోజుల క్రితం హైదరాబాదులో ఉంటున్న తన కుమారుడు చింతలపాటి సురేష్‌రాజు అమెరికా వెళ్లడంతో కుమారుడిని చూసి సాగనంపడానికి వెళ్లింది. ఈ క్రమంలో ఇంటి వెనుక భాగంలో తాళం పగులు కొట్టుకుని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడినట్టు స్థానికులు చెబుతున్నారు.

గురువారం ఉదయం పనిమనిషి ముగ్గు వేయడానికి రాగా తలుపులు తెరచిఉండటంతో ఆమె చుట్టుపక్కల ఉన్నవారికి చెప్పింది. దీంతో స్థానికులు హైదరాబాదులో ఉన్న అప్పలనర్సమ్మకు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఆమె హైదరాబాదు నుంచి బయలుదేరి సాయంత్రానికి జిన్నూరుకు వచ్చింది. ఈ ఘటనపై వడ్డవానిపాలెంలో నివాసం ఉంటున్న అప్పలనర్సమ్మ అల్లుడు ఇందుకూరి దిలీప్ ఉదయం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చోరీ జరిగిన ఇల్లు

స్టీరియో సౌండ్ బాక్స్ పడి బాలుడి మృతి

జంగారెడ్డిగూడెం: జీవనోపాధి పొందుతున్న వృత్తే కుమారుడిని బలికొన్న విషాద సంఘటన ఇది. జంగారెడ్డిగూడెం పర్రెడ్డిగూడెం చెరువు గట్టుపై నివాసం ఉంటున్న దారా దుర్గారావు, గోపికలకు సంతోష్ (3), తనీష్ (9 నెలలు) సంతానం. దుర్గారావు ఫంక్షన్లకు, శుభకార్యాలకు తన వద్ద ఉన్న స్టీరియో సౌండ్ బాక్స్‌లను అద్దెకు ఇస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బుధవారం పట్టణంలో ఒక ఆలయం వద్ద జరిగే కార్యక్రమానికి తీసుకువెళ్ళేందుకు దుర్గారావు తన వద్ద ఉన్న స్టీరియో బాక్స్‌లను ఇంటి ముందు పెట్టి ఆటో కోసం బయటకు వచ్చాడు. ఈ సమయంలో దుర్గారావు పెద్ద కుమారుడు సంతోష్ బయట పెట్టిన స్టీరియో బాక్స్‌ల వద్ద ఆడుకుంటున్నాడు. ప్రమాదవశాత్తూ బరువున్న స్టీరియో బాక్స్ ఒకటి సంతోష్‌పై పడటంతో తలకు తీవ్ర గాయం అయ్యింది. వెంటనే పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో అక్కడ నుంచి ఏరియా ఆసుపత్రికి అక్కడ నుంచి ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సంతోష్ మృతి చెందాడు. అల్లారుముద్దుగా చూసుకుంటున్న కుమారుడు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గురువారం బాలుడి మృతదేహాన్ని ఖననం చేశారు.



సంతోష్ మృతదేహం



పేరులో ..సాగులో

పేరులోనేముంది!

గుభాళింపు

తణుకులో రాష్ట్రపతి రోడ్డు ఉంది.. ఆ పేరు రావడం వెనుక ఒక సంఘటన ఉంది.. అలాగే తాడేపల్లిగూడెంలో కోతిబొమ్మ సెంటర్ ఉంది.. దాని వెనుక ఒక కథ ఉంది.. ఇలా ఏ పట్టణంలో చూసినా.. పల్లెకు చూసినా ఆ పేరు వచ్చిందంటే దానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఇలాగే భీమవరంలో మల్లెతోట అనే కాలనీ ఉంది.. ఆ ప్రాంతానికి ఆ పేరు వచ్చిందంటే అక్కడ మల్లె పువ్వులు సాగు చేస్తారా ఏంటీ అంటారా.. అవును మీరూ ఊహించింది నిజమే.. ఈ నాటికి అక్కడ మల్లెలు సాగు చేస్తున్నారు.. పేరులోనే కాదు.. సాగులోనూ గుభాళించేలా చేస్తున్నారు.. ఆ ప్రాంతంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

- ఆక్వా నీడన మల్లెల సోయగం
- మల్లెసాగుతోనే మల్లెతోట పేరు
- భీమవరంలో మల్లెల గుభాళింపు
- వాతావరణ మార్పులతో తగ్గిన దిగుబడి
- సాగు చేయలేమంటున్న రైతాంగం

భీమవరం అర్బన్ : భీమవరం పట్టణ శివారు ప్రాంతం ఏడవ వార్డులో మల్లె తోట ప్రాంతం కొంతమందికే తెలుసు.ఇక్కడ 1960 నుంచి మల్లెల సాగు చేస్తున్నారు. పేరుకు పట్టణంలో ఉన్నా.. ఆ ప్రాంతానికి వెళితే మాత్రం పువ్వుల సువాసనలు ఒక వైపు.. మట్టి వాసన మరో వైపు ముక్కుపుటాలను తాకుతోంది. పట్టణంలో ఉన్నా ఆహ్లాదం.. అందం కనిపిస్తుంది. అబ్దుల్ అఖీమ్ అనే ముస్లిం వచ్చి ఈ ప్రాంతంలో మల్లెల సాగు ప్రారంభించారు..ఆ తరువాత మరో నాలుగు కుటుంబాల వారు మల్లెల సాగు ప్రారంభించారు...ఆ తరువాత వీరు నివసించే ప్రాంతం కాస్తా మల్లెతోటగా మారిపోయింది. ఆరంభంలో తోట వద్దే మల్లెలను విక్రయించేవారు.. రాను రాను మార్కెట్‌కు తరలించడం ఆరంభించారు. అయితే పట్టణం అంతా మారినా ఆ ప్రాంతం మాత్రం మారలేదు.. నేటికీ మల్లెలు సాగు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. చుట్టూ చెరువులున్నా ఇక్కడ రైతాంగం మాత్రం మారలేదు.. దీంతో పట్టణంలో ఎవరు కాస్త ఒత్తిడికి గురైనా ఆ ప్రాంతానికి వెళ్లి సేదతీరతారు..

15 కుటుంబాలకు అదే ఆధారం..

ఒక్కరు ఆరంభించిన మల్లెల సాగు నేడు ఎందరికో ఉపాధి నిస్తుంది. ఆ ప్రాంతంలో సుమారు 15 కుటుంబాలు మల్లెల సాగుపై ఆధారపడి జీవిస్తున్నాయి. అయితే పట్టణంలో ఆక్వా రాకముందు మల్లెల తోట ప్రాంతానికి చాలా డిమాండ్ ఉండేది.ఎందుకంటే అక్కడ ఏ పంట వేసినా పండేది. అయితే నేడు ఆక్వా కారణంగా వాతావరణంలో మార్పు వచ్చింది. ప్రస్తుతం మల్లెల సాగు అంతంతమాత్రంగానే ఉంటుంది. దీంతో పంట విస్తీర్ణం రోజు రోజుకు తగ్గుతోంది. అంతే కాకుండా సాగుకు కూలీలు దొరకడమే గగనంగా మారిపోతోంది. పట్టణం చుట్టూ కూలీలకు డిమాండ్ ఉండడంతో పనికి వచ్చేందుకు నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారు.

ఆదాయం బాగుంది కానీ..

సాగు చేసిన పంటకు ఆదాయం బాగుంది కానీ.. దిగుబడి మాత్రం లేదు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా దిగుబడి అమాంతం పడిపోయింది. దీంతో రైతులు మల్లెలు సాగు చేయాలంటేనే భయపడుతున్నారు. గతంలో అయితే మల్లెలు విక్రయించడానికి మార్కెట్ ఉండేది కాదు.. నేడు ప్రత్యేకంగా మార్కెట్ సౌకర్యం ఉన్నా దిగుబడి తగ్గడంతో పట్టణంలో విక్రయిస్తున్నారు. దీంతో సీజన్‌లో ఆదాయం బాగున్నా దిగుబడి లేని కారణంగా పంటలో రైతులకు నష్టాలు వస్తున్నాయి. మల్లెల సాగుకు వ్యవసాయాధికారులు సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. దీంతో దిగుబడి పెరుగుతుందని ఆశిస్తున్నారు.

100 పువ్వులు 10 పైసలకు అమ్మే వాడిని

అబ్దుల్ అఖీమ్, మల్లెతోటను ప్రారంభించిన వ్యక్తి



మల్లె తోటలను నేను 1960 సంవత్సరంలో ప్రారంభించా. అప్పట్లో మల్లె పూలను 100 పువ్వులు 10 పైసలకు అమ్మేవాడిని. పట్టణంలోనే ఈ మల్లె పువ్వులంటే చాలా గిరాకీ ఉండేది. ఈ పువ్వులపైన ఆధారపడి నా నలుగురు కుమారులను పెంచా. ప్రస్తుతం మల్లె తోటలను పెంచాలంటే సరైన సదుపాయాల్లేవు. కాలం మారింది కానీ.. కాలంతో పాటు నేను మారలేకపోయాను. అందుకే పాత పద్ధతిలోనే సాగు చేస్తున్నా.

సాగు చేయాలంటే భయమేస్తోంది..

మహ్మద్ రఫీ, కూలీ, భీమవరం



నేను మల్లెతోటలో చిన్న నాటి నుంచి పనిచేస్తున్నా.. ఇక్కడ ఈ తోటలకు నీళ్ళను తోటల మధ్యలో గొయ్యి తీసి ఆ గొయ్యిలో వచ్చే నీటితో చిన్న మోటారు ద్వారా ప్రస్తుతం తోటలను తడుపుతున్నాం. ఈ మోటార్లు వేసే రాబడి కూడా ప్రస్తుతం రావడం లేదు. దీనిపైనే జీవనం సాగించలేకపోతున్నాం. ఆదాయం బాగున్నా దిగుబడి మాత్రం పడిపోయింది. సాగు చేయాలంటేనే భయంగా ఉంటుంది.

పాలకొల్లు : దోమా.. దోమా ఎందుకు కుట్టావ్..? అంటే.. నా డ్రెయిన్‌లో మందు వేయకపోతే నేను పుట్టనా..? పుడితే కుట్టనా..! నేను కుట్టనా..? మనుషులను కుట్టనా..? పాలకొల్లులో జరిగిన దోమల సదస్సులో కుర్ర దోమలకు నిర్వహించిన పేరడీ పాటల పోటీల్లో దోమా.. దోమా.. ఎందుకు కుట్టావ్ పాటకు ప్రథమ బహుమతి లభించింది. ఇటీవల పాలకొల్లు బస్టాండ్ ప్రాంతంలో దోమల సదస్సు నిర్వహించాయి. ఈ సదస్సుకు తణుకు ప్రాంతం నుంచి వచ్చిన క్యూలెక్స్ దోమ అధ్యక్షత వహించగా భీమవరం ప్రాంతం నుంచి వచ్చిన ఎనాఫిలిస్ దోమ ప్రారంభ ఉపన్యాసం చేసింది.జిల్లాలో దోమల మనుగడ, స్థితిగతులపై పలు దోమలు సుదీర్ఘంగా చర్చించాయి. ఇటీవల జిల్లాలో ఆడ దోమలు స్థూలకాయంగా మారి ప్రత్యుత్పత్తికి ఇబ్బంది కలుగుతుందని కొన్ని దోమలు సదస్సు దృష్టికి తెచ్చాయి. పురపాలక సంఘంలో దోమల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవడం లేదని, డ్రెయిన్లలో గంబూ షియా చేపలను వదలడం లేదని, క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడం లేదని, పట్టణంలో ఫాగింగ్ అనే పదం పూర్తిగా మరచిపో యారని..దీంతో మానవులపై దాడిచేసి ఎడాపెడా రక్తాన్ని పీల్చేస్తున్నా యని..ఈ కారణంగానే ఆడదోమల్లో స్థూలకాయం పెరుగుతుందని సదస్సు దృష్టికి తెచ్చాయి. జిల్లాలోని ఏలూరు, భీమవరం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం, నరసాపురం పట్టనాల్లో దోమలు సంఖ్య చాలా అధికంగా ఉందని పేర్కొన్నాయి. స్థానిక సంస్థల్లో దోమల నివారణకు కేటాయిస్తున్న నిధుల్లో కనీసం 25 శాతం ఖర్చుచేసినా దోమల్లో కుటుంబ నియంత్రణ సాధ్యమవుతుందని అయితే కొందరు ఉద్యోగుల కక్కుర్తితో మొత్తం నిధులు స్వాహా అవుతున్నాయని దోమలు నిరసన వ్యక్తం చేశాయి. ఆ మేరకు లంచాలను నిరసిస్తూ దోమల సదస్సులో ఒక తీర్మాణం చేశాయి.

నిధులేమవుతున్నాయి

పాలకొల్లు పట్టణంలో ఇప్పటి వరకు దోమల నియంత్రణకు సుమారు రూ. 4 లక్షలు ఖర్చు చేసినట్టు చూపిస్తు న్నారు.మలాథియాన్ 100 లీటర్లు, బ్లీచింగ్ 200 కిలోలు, ఫినాయిల్ 350 లీటర్లు, నువాన్ 50 లీటర్లు,రాతి ముగ్గు లక్ష కిలోలు కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. అయితే ఇవన్నీ ఏమయ్యాయో దేవుడికే తెలియాలి. కనీసం డ్రెయిన్లలో క్రిమిసంహారక మందులు వాసనగాని, బ్లీచింగ్ ఘాటు గాని, మలా థియాన్ పవర్‌గాని ఎక్కడా కనిపించలేదని పట్టణంలోని డ్రెయిన్లలో సంచరించే పలు దోమలు సదస్సు దృష్టికి తెచ్చాయి.



నన్నొదిలేస్తే కుట్టనా!

దండయాత్ర కాదు దగా యాత్ర..

వచ్చే రోజుల్లో మరో సదస్సు నిర్వహించడానికి జిల్లాలోని వేరే ప్రాంతమేదైనా సూచించాలని కొన్ని దోమలు కోరగా మరలా సదస్సు పాలకొల్లులోనే నిర్వహించుకోవచ్చునని పట్టణంలోని దోమలు పట్టు బట్టాయి. ఎందుకంటే పట్టణానికి కంపోస్టుయార్డు లేక రిజర్వు స్థలాలు అన్నీ కంపోస్టులుగా మారాయని చెప్పుకొచ్చాయి. యడ్ల బజారు శ్మశాన వాటిక ప్రాంతంలో కంపోస్టుయార్డు అయితే పర్వతాలు మాదిరి పేరుకుపోయిందని ఈ పరిస్థితుల్లో పాలకొల్లు పట్టణమే మరో సదస్సుకి అనుకూలమని పట్టణ దోమలు సూచించాయి. అనంతరం సీఎం చంద్రబాబు దోమలపై దండయాత్ర పేరుతో జిల్లాలో నిర్వహించిన కార్యక్రమం దగాయాత్రగానే మిగిలిందని దోమలు మురిసిపోయాయి. ఎందుకంటే సీఎం చంద్రబాబు వచ్చినప్పుడు అధికారులు నాయకులు హడావుడి చేశారు.. ఆ తరువాత చర్యలు శూన్యం.

- రాత్రయిందంటే భయమే
- పెరిగిపోయిన దోమలు
- నివారణ చర్యల్లేవ్
- అన్ని పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి
- స్పందించని అధికార యంత్రాంగం
- తేలని నిధుల లెక్క
- పట్టణాల్లో ప్రజల ఇబ్బందులు

దోమలను వదిలేశారు..

పారిశుధ్య చర్యలు చేపడుతున్నాం.. దోమల నివారణకు చర్యలు చేపడుతున్నాం.. అంటూ ప్రతీ పట్టణంలో అధికారులు నాయకులు ఊకదంపుడు ప్రసంగాలు చేసేస్తున్నారు. అయితే ఎక్కడా దోమల నివారణకు చేపట్టిన చర్యలు శూన్యమే. గతంలో వర్షాకాలం వచ్చిందంటే ఊరంతా ఫాగింగ్ చేసేవారు.. డ్రెయిన్లలో గంబూషియా చేపలు వదిలేవారు.. నేడు ఆ హడావుడే లేదు.. దీంతో దోమలు కూడా విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. ఖాళీ స్థలాలను ఆవాసాలుగా మార్చుకుని రెచ్చిపోతున్నాయి. దీనిపై ప్రజలు ప్రశ్నిస్తే మీ సమస్య మీరే తెచ్చుకున్నారు.. మీరే పరిష్కరించుకోండి అనేలా ఉంది పరిస్థితి. ఎందుకంటే జిల్లాలో ఏ మునిసిపాలిటీలోనూ దోమల నివారణకు ఇంకా చర్యలు చేపట్టలేదు. దీంతో రాత్రయిందంటే ప్రజలు ఎక్కడ ఏ దోమ కుడుతుందోనని భయం భయంగా బతుకుతున్నారు.. అయినా ఎక్కడా కదలిక లేదు. దోమల నివారణ చర్యలు లేవు.. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సి ఉంది.

పులిని పట్టేస్తాం...



ద్వారకాతిరుమల : అదిగో పులి అంటే ఇదిగో బోను అంటున్నారు.. మన అటవీ శాఖాధికారులు.. ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి శేషాచల కొండపై పులి సంచారం భక్తులను కలవరం పెడుతుంది. గత మూడు రోజులుగా పులి అడుగుజాడలు కొండపై ఎక్కువగా కనపడ్డాయనే సమాచారంతో మరింత భయభ్రాంతులకు గురవుతున్నారు. రెండు నెలల కిందట తిరుమలపాలెం శివారులో తెల్లమచ్చల చిరుతపులి గుళికలు తిని మృతిచెందింది. నాటి నుంచి పులి సంచారం ఉన్నదనే మాటలు నిజమయ్యాయి. దీంతో పులి మృతిచెందిన సంఘటన మరువ కముందే మరో పులి అడుగుజాడలు కనిపిస్తు న్నాయని చెప్పడంతో భక్తులు కొండెక్కాలంటేనే భయపడిపోతున్నారు. శేషాచలకొండపై ఉన్న ఎస్ఎస్ఎన్ గోల్డెన్ సిటీ ప్రైవేటు పాఠశాల పరిసర ప్రాంతాల్లో అటవీ శాఖాధికారులు పులి అడుగుజాడలను పరిశీలించి అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే మరలా శేషాచలకొండపై ధ్యానమందిరం పరిసర ప్రాంతాల్లో పులి అడుగుజాడలు కనపడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో ముందస్తు జాగ్రత్తగా అటవీ శాఖాధికారులు రాజమండ్రి నుంచి ఇనుపబోను తెచ్చి ధాన్యమందిరం, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి సిహెచ్ శ్రీనివాస్, స్పెషల్ డ్యూటీ అధికారి నాగేంద్రకుమార్, అటవీ సిబ్బంది, వీరితోపాటు కూనపాము రామారావు, మద్దాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉంటే..పట్టుకుంటాం..

పరిసర ప్రాంతాల్లో పులి ఉంటే తప్పనిసరిగా పట్టుకుంటాం. ఈ మేరకు ప్రయత్నాలు ముమ్మరం చేశాం. ప్రజలు భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదు. ఇనుప బోను ముందుభాగాన మేకను కట్టి వెనుకభాగాన ద్వారం తెరిచి ఉంచుతాం. దీని వల్ల పులి ఉంటే మేకను తినడానికి బోనులోకి ప్రవేశించి చిక్కుతుంది. అలాగే పులికి తెలియకుండా ఇనుపబోనుపై పచ్చని రొట్టను కప్పివేస్తాం. అటవీ సిబ్బందితో నిఘా పెట్టాం. ఏ మాత్రం సమాచారం అందినా పట్టుకుంటాం.

- సూర్యప్రకాశరావు, రేంజ్ అధికారి

విరిసింది బ్రహ్మకమలం...



బ్రహ్మకమలం.. చాలా అరుదైనది.. ఈ పువ్వును చూడాలంటే రాత్రి వేళలోనే చూడాలి.. ఎందుకంటే రాత్రికి రాత్రే విరబూస్తాయి.. తెల్లారేసరికి వాడిపోతాయి.. అయినా పూయడం కూడా చాలా అరుదు.. ఒక మొక్కకు ఒకేసారి రెండు పువ్వులు కాయడం అంటే జాక్‌పాటు కొట్టినట్టే.. అటువంటిది ఏకంగా ఒకేసారి పది పువ్వులు పూస్తే ఎలా ఉంటుంది.. ఆ మొక్కను పెంచేవారి ఆనందానికి హద్దు ఉంటుందా.. అదే జరిగింది. కొవ్వూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన జుజ్జవరపు బలరామకృష్ణ ఏడాదిన్నర కిందట స్నేహితుల వద్ద నుంచి బ్రహ్మకమలం మొక్క తెచ్చి పెరట్లో నాటారు. నాటా నుంచి చాలా జాగ్రత్తగా పెంచుతున్నారు. ఈ ఏడాది తొలకరి వర్షాలు ఆరంభమైనప్పటి నుంచి ఎప్పుడు విరుస్తుందోనని చూస్తూనే ఉన్నారు. ఎందుకంటే సాధారణంగా వేసవి తొలకరి వర్షాలు కురిసే నాటి నుంచి దసరా వరకు 4 నుంచి 5 సార్లు 1,2 పువ్వులు మాత్రమే విరబూస్తాయి. అయితే ఒక్కటీ లేదు..ఇదేంటి అనుకుంటుండగా.. గురువారం ఒక్కసారిగా పది పువ్వులు పూశాయి. ఈ సంఘటన ఊరూవాడా తెలియడంతో ఆ పువ్వులను తిలకించేందుకు క్యూకట్టారు.. **- కొవ్వూరు**

గుడ్ కాదు.. వెరీ వెరీ బ్యాడ్!



కుళ్లిపోయిన గుడ్డు

- పాడైపోయిన గుడ్డు పౌష్టికాహారమేనట
- కుక్కునూరు అంగన్‌వాడీలో నిర్వాకం
- తల్లిదండ్రుల ఆందోళన

వెరీ గుడ్ కాదు.. వెరీ వెరీ బ్యాడ్.. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలికలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తోంది. అయితే ఈ ఆహారం సక్రమంగా అందుతుందా లేదా అనే పర్యవేక్షణ మాత్రం కరువైంది. దీనికి గురువారం కుక్కునూరులో జరిగిన సంఘటనే ఉదాహరణ.. గుడ్డు బాగుంటే పౌష్టికాహారం.. అదే పాడైపోతే ఎందుకూ పనికిరాదు.. అయినా అదే గుడ్డు పెడితే.. ఏమనాలి.. కుక్కునూరులో ఇదే జరిగింది.. ఆ సంగతేంటో చూద్దాం...

కుక్కునూరు : ఆరోగ్యాన్ని ఇవ్వాల్సిన పౌష్టికాహారం అనారోగ్యాన్ని తెచ్చేలా ఉంది. అయినా అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకులు ఏ మాత్రం పట్టించుకోకుండా చిన్నారులకు అదే అందిస్తున్నారు. కుక్కునూరు మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పాడైపోయిన కోడిగుడ్లను ఉడకబెట్టి అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్నారు. ఇదేంటని అడిగితే ఘర్షణకు దిగుతున్నారు. ఇలాగే వారం వారం తమకు ఇళ్లకు తీసుకెళ్లాల్సిన గుడ్లను తీసుకోకుండానే ఇళ్లకు తిరిగి మండలంలో చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందని పరిస్థితి ఏర్పడింది.కుక్కునూరు మండలంలో ఎక్కువ శాతం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇదే పరిస్థితి ఉన్నట్టు సమాచారం.

కుళ్లిన గుడ్లే వస్తున్నాయి..

కుక్కునూరు రామాలయం సెంటర్‌లో గురువారం అంగన్‌వాడీ టీచర్ ఉడకబెట్టిన కుళ్లిన గుడ్లను ఇస్తున్నారు..గుడ్డు ఒలిచి చూస్తే పాడైపో యిన గుడ్డు కనిపించింది. వెంటనే టీచర్‌ని ప్రశ్నించారు. మాకు ఇలాంటి గుడ్లనే సరఫరా చేస్తున్నారు... తీసుకోకుంటే వెళ్లిపోండి అంటూ టీచర్ సమాధానం ఇచ్చారు.దీంతో వారు తీసుకోకుండా వెళ్లిపోయారు.10 రోజుల కిందట కూడా కుక్కునూరులోని ఓ సెంటరులో ఇచ్చిన గుడ్లు కూడా కుళ్లిపోవడం జరిగింది. ఇలా ప్రతీ వారం ఏదో ఒక రోజు వస్తూనే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

అమలులో అలక్ష్యం

నెలలో మూడు రకాల గుడ్లను ప్రభుత్వం సెంటర్లకు సరఫరా చేస్తున్నది.అయినా గుడ్లు కుళ్లిపోతున్నాయంటే టీచర్ల నిర్వాహకమే ప్రధాన కారణమనే ఆరోపణలు వస్తున్నాయి. అంగన్‌వాడీ సెంటర్ల నుంచి బియ్యం, పప్పు, నూనె, కోడిగుడ్లు ,పాలు ఇవ్వడంతో పాటు, అక్కడే వండిపెట్టడం ద్వారా వారిలో పౌష్టికాహారం లోపం నివారించడంతో,మెరుగైన ఆరోగ్యం కలిగి ఉంటారని ప్రభుత్వ ఆలోచన.అయితే అంగన్‌వాడీల్లో ఇటువంటి పథకాలు సక్రమంగా అమలు కావడం లేదు.



కుళ్లిపోయిన గుడ్లనే ఉడక బెట్టిన వైనం



ఐసీడీఎస్ స్టాంపుతో ఉన్న గుడ్లు

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),

BANK PO/ CLERKS EXAM SPECIAL

c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Panagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31.08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Financial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Financial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have been geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are already on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been seeded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) b	5) b	9) a	15) e	21) d	27) b
2) a	6) a	10) e	16) e	22) b	28) e
3) a	7) a	11) d	17) e	23) b	29) d
4) b	8) e	12) a	18) d	24) b	30) a
		13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫిలోన్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యూమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హిక్సెన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

1) ఎ	8) డి	15) డి	24) ఎ	33) ఎ	42) సి
2) బి	9) సి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
3) సి	10) బి	17) సి	26) డి	35) సి	44) డి
4) బి	11) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
5) ఎ	12) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
6) డి	13) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
7) సి	14) బి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
		22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 79

విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19

అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.

వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.

వేతనం: నెలకు రూ.67,700

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న

దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21

చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083

వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్

క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా

అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.

వయసు: 35 ఏళ్లు మించరాదు

ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.

వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 12

పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1

అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22

వెబ్‌సైట్: www.nhdcindia.com

ఇంటింటా టీడీపీ కార్యక్రమాలను జయప్రదం చేయాలి

ప్రగడవరం టీడీపీ గ్రామ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి

చింతలపూడి : ఇంటింటా టీడీపీ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు జయప్రదంగా నిర్వహించాలని ప్రగడవరం టీడీపీ గ్రామ అధ్యక్షుడు టి.చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. గురువారం గ్రామ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. సెప్టెంబరు 1 నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలన్నారు. ప్రస్తుతం టీడీపీ జన్మభూమి కమిటీలు రద్దు చేసిన స్థానంలో మళ్లీ కొత్త కమిటీలు వేయాలని తీర్మానించారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలపై చర్చించారు. సమావేశంలో నాయకులు వీర్రాజు, సుధీర్‌రెడ్డి, రామారావు, ఎం.సూరయ్య, పాల్గొన్నారు.

గురుబోధ



సవరణాత్మక బోధన
ఉపయోగకరం

జె.శ్రీనివాసరెడ్డి
ఉపాధ్యాయుడు, శెట్టివారిగూడెం

వెనుకబడిన విద్యార్థుల కోసం సవరణాత్మక బోధన పేరుతో ప్రభుత్వం వందరోజుల ప్రణాళికతో నాణ్యమైన విద్యను అందిస్తోంది. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం సృజన అనే పుస్తకాలను ఈ బోధనోపకరణాలను తయారు చేయడం కోసం ప్రచురించింది. ఈ విధానంలో టీచర్లు బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు వివరిస్తారు. తల్లిదండ్రుల తమ పిల్లలను బడికి నూరుశాతం హాజరయ్యే విధంగా ప్రోత్సహించాలి. బడి మానకుండా వచ్చే విద్యార్థులకు మాత్రమే బోధనోపరికరాలతో అవగాహన పెరుగుతుంది. ఈ విధానం వల్ల పరీక్షల్లో విద్యార్థులు టెన్షన్‌గా చదవాల్సిన అవసరం ఉండదు.

● చింతలపూడి

కుంగిన గుండేరు వంతెన

- కొత్త వంతెన నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితం
- నాశిరకం పనులతో శిథిలావస్థలో తాత్కాలిక వంతెన
- లింగపాలెం - కామవరపుకోట మండలాల ప్రజలకు తప్పని ఇబ్బందులు



ఆశన్నగూడెం వద్ద కుంగి శిథిలావస్థకు చేరుకున్న గుండేరు వంతెన

లింగపాలెం : రెండు మండలాలను కలుపుతూ ఉన్న వంతెన కోతకు గురికావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే లింగపాలెం మండలం ఆశన్నగూడెం నుంచి కామవరపుకోట మండలం కళ్లచెరువు వెళ్లే రహదారిపై ఉన్న గుండేరు వంతెన. మూడేళ్ల కిందట శిథిలావస్థకు చేరుకుంది. 2013 ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు వరద ముంపునకు వంతెన కుంగిపోయింది. దీంతో అప్పట్లో రహదార్లు భవనాల శాఖాధికారులు మూడుకోట్లతో కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించారు. అనంతరం ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు తాత్కాలిక వంతెనకు రూ. 10 లక్షల వెచ్చించి తూములతో నిర్మించి రహదారిని ఏర్పాటు చేశారు. అయితే ఈ వంతెన నాసిరకంగా పనులు చేపట్టడంతో కొద్దిపాటి వర్షానికి ఆయుష్ తీరిందని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. 31 తూరలు మట్టితో సహా కొద్దిపాటి నీటి ప్రవాహానికే కొట్టుకుపోయి ప్రజాధనం నీటిపాలైంది. దీంతో కుంగిన వంతెనపై రాకపోకలు సాగించలేక కొట్టుకుపోయిన వంతెనపై ప్రయాణానికి వీలుకాక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వంతెనపై వెళ్లాలంటే భయమేస్తోంది..



లింగపాలెం-కామవరపు కోట మండలాలను కలుపుతూ ఉన్న ఈ రహదారి వంతెన కోతకు గురై ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడు లేరు. వంతెనపై ప్రయాణించే ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

- చిలుకుబత్తుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

అధికారులు శాశ్వతమైన చర్యలు చేపట్టాలి



ఈ వంతెన కుంగిన తర్వాత శాత్వతమైన చర్యలు తీసుకోకుండా నాసిరకంతో పనులు చేయడంతో వరద ముంపునకు వేసిన తూరలు అప్పట్లోనే కొట్టుకుపోయాయి. ఇప్పటికైనా అధికారులు శాశ్వతమైన చర్యలు తీసుకోవాలి.

- ముసునూరి రాము, టీడీపీ మండల అధ్యక్షుడు



కామవరపుకోటలో ఎస్ఎఫ్ఐ నాయకుల ర్యాలీ



చింతలపూడి హైస్కూలు వద్ద విద్యార్థి సంఘాల ప్రదర్శన

విద్యాసంస్థల బంద్ విజయవంతం

చింతలపూడి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపులో భాగంగా చింతలపూడి పట్టణం, మండలంలోని పాఠశాలలను మూయించి వేశారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూలు వద్ద సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలముందు ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక విద్యార్థుల సమస్యలు పరిష్కరించలేకపోతుందని ఆరోపించారు. రేషనలైజేషన్ పేరుతో ఉన్న పాఠశాలలను మూసివేసిందని, ఇప్పుడు కొత్తగా మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. బంద్‌లో విద్యార్థి సంఘ నాయకులు పీడీఎస్‌యూ నాయకులు ఎస్.నవీన్, రాకేష్, రామకృష్ణ, శ్రీనివాసరాజు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

- మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యర్రగుంటపల్లి, రేచర్ల, ప్రగడవరం గ్రామాల్లో కూడా పాఠశాలలను సంఘ నాయకులు మూయించి వేశారు. బంద్‌లో రామారావు, ఎ.చందు, తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట మండలంలో...

కామవరపుకోట : విద్యా సంస్థల సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు ఎస్.సుకుమార్, సుధాకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. విద్యాభివృద్ధికి రాష్ట్రబడ్జెట్‌లో 80 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యాభివృద్ధికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేపట్టే చర్యలు మానుకోకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో త్రినాథ్, భాను, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే ఉపాధి పనులు జరగాలి

కామవరపుకోట : జాతీయ ఉపాధి హామీ పథకం పనులు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు జరిగేలా సిబ్బంది కృషి చేయాలని ఉపాధి హామీ పథకం రూరల్ డిప్యూటీ కమిషనర్ శివశంకర్ ప్రసాద్ తెలిపారు. గురువారం కామవరపుకోట మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పథకం అధికారులు ఎంపీడీవోతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకం ద్వారా గ్రామాలలో జరిగిన పనుల వివరాలు, రికార్డులను అధికారులకు ఇటు ప్రజలకు అందుబాటుగా ఉంచాలన్నారు. పనులు సరాసరి ఒక్కొక్క కూలి రూ. 160 తగ్గకుండా పనులు జరిగేలా చూడాలన్నారు. మండలంలో సరాసరిన రూ. 119 కూలి మాత్రమే పడుతుందని రికార్డుల ద్వారా తెలుస్తోంది. దీని కారణంగా ప్రభుత్వం కేటాయించిన సొమ్ము ఆశించిన లక్ష్యం మేరకు మండలానికి దక్కని పరిస్థితి ఏర్పడుతుందని అందరూ గ్రహించాలని చెప్పారు. అనంతరం రావికంపాడులో ఉపాధిపథకం ద్వారా జరుగుతున్న డంపింగ్ యార్డు పనులను ఎంపీడీవో మనోజ్‌తో కలిసి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉపాధి పథకం ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉపాధి పథకం సమావేశంలో పాల్గొన్న అధికారులు

తమ్మిలేరు దిగువకు నీరు విడుదల

ప్రాజెక్టు ఏఈ పరమానందం

చింతలపూడి : తమ్మిలేరు రిజర్వాయర్ నుంచి దిగువ రైతులకు సాగునీరు విడుదల చేసినట్టు ప్రాజెక్టు ఏఈ పరమానందం తెలిపారు. తమ్మిలేరు రిజర్వాయరు దిగువున కృష్ణా జిల్లాలోని పోలవరం, మన జిల్లాలోని యర్రంపల్లి, యడవల్లి గ్రామాలకు చెందిన రైతులు వరి నారుమళ్లు ఎండిపోతున్నాయని సాగునీటి సంఘం సమావేశం జరిపి అధికారులకు నీరువిడుదల చేయాలని ఇటీవల అభ్యర్థించారు. దీంతో ఈనెల 7వ తేదీ నుంచి 120 క్యూసెక్కుల సాగునీరు కాలువల ద్వారా విడుదల చేసినట్టు ఆయన తెలిపారు. వారం రోజులపాటు నీరు విడుదల చేసి కాలువలను మూసివేస్తామని ఆయన తెలిపారు.



కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న ముడుసులగుంట వాసులు

శ్మశానవాటికలో సౌకర్యాలు కల్పించాలి

చింతలపూడి : చింతలపూడిలోని ముడుసులకుంట శ్మశానవాటికకు సౌకర్యాలు కల్పించి మెరుగుపరచాలని పంచాయతీ కార్యదర్శి సత్యజ్యోతికి శ్మశానవాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అల్లంశెట్టి పెరుమాళ్ళు, పలువురు వినతిపత్రాన్ని సమర్పించారు. గురువారం పెరుమాళ్ళు మాట్లాడుతూ శ్మశానవాటిక 200 ఏళ్ల నుంచి ఉపయోగిస్తున్నారని, అయితే సౌకర్యాలు లేక ఆక్రమణలకు గురయ్యాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కన్వీనర్ ఆర్‌వీ సత్యనారాయణ, ఎస్.సూర్యకుమార్, లోక్‌సత్తా నాయకులు ఎ.అప్పారావు, మోహనరావు, బాబు, సర్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

బయోమెట్రిక్‌తో ఉపాధ్యాయుల్లో ఆందోళన

చింతలపూడి : బయోమెట్రిక్ విధానం వల్ల ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని ఓ ప్రకటనలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జె.సూరారెడ్డి పేర్కొన్నారు. బయోమెట్రిక్‌లో నమోదుకాకపోతే జీతాలు తగ్గుతాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సిగ్నల్స్ అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈవోకి యూటీఎఫ్ ఆధ్వర్యంలో విజ్ఞాపన అందజేసినట్టు ఆయన తెలిపారు.



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ శుక్రవారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

లింగపాలెం, మఠంగూడెం, ధర్మాజీగూడెం, కొణిజర్ల, టిసిఆర్‌పాలెం, కలరాయినగూడెం, అయ్యప్పరాజుగూడెం, బాపిరాజుగూడెం, రామచంద్రపురం, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

ఆంధ్రజ్యోతి

13

దెందులూరు

శుక్రవారం 11 ఆగస్టు 2017

దెందులూరు । పెదపాడు । పెదవేగి

13న బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

పెదవేగి : పెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఆదివారం బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక జరుగుతుందని బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.అచ్యుతరావు, కె.రంగారావు తెలిపారు. 16ఏళ్ళలోపు బాల, బాలికల జట్లను ఎంపిక చేస్తామని వారు చెప్పారు. 2002 జనవరి ఒకటవ తేదీ తరువాత పుట్టినవారు మాత్రమే జట్టు ఎంపికకు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు వచ్చే ఆదివారం ఉదయం 10గంటలకల్లా పెదవేగిలోని గురుకుల విద్యాలయంలో జరిగే ఎంపికకు హాజరుకావాలని వారు చెప్పారు. ఇతర వివరాలకు కె.జయరాజు, ఫిజికల్ డైరెక్టర్, 99493 66162 సెల్‌నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

గురు బోధ



క్రమశిక్షణతోనే విద్యార్థులకు ఉన్నత భవిత

జి.జె. ప్రభాకర్,
హెచ్‌ఎం, జడ్పీ హై స్కూల్, పెదవేగి

క్రమశిక్షణ విద్యార్థిని ఉన్నతస్థితికి తీసుకెళ్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారు. నాణ్యమైన విద్యాబోధన లభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల పనితీరును మరింత మెరుగుపర్చడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లబాషా బోధన జరుగుతోంది. తల్లిదండ్రులు తమపిల్లల ఇష్టాయిష్టాలు, ప్రతిభ ఆధారంగా మాధ్యమాన్ని ఎంచుకోవచ్చు. పిల్లల ఆలనా పాలన విషయంలో వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి నడవడికను అలవాటు చేయాలి. పిల్లలు సెల్‌ఫోన్, ఇంటర్నెట్‌తో అధికసమయం వెచ్చించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పుస్తకపఠనంపై ఆసక్తిని పెంచితే పిల్లలకు మేలు చేస్తుంది.

● పెదవేగి

పెదవేగి మండలంలో అధికారుల ఫోన్ నంబర్లు

ఎండీ నజీముల్లాషా తహసీల్దారు 94910 41445
పి.శ్రీనివాస్ ఎంపీడీవో 94937 42448
ఎం.బలరామరాజు ఈవోపీఆర్డీ 99666 97475
బుధవాసు ఎంఈవో 95151 59409
కె.నళినీమోహన్ పీఆర్‌ఏఈ 9441249999
కేవీ.సత్యప్రసాద్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ 91001 21259
రూపేష్‌వర్మ ఇరిగేషన్ ఏఈ 96423 54466
నాగరాజు ట్రాన్స్‌కో ఏఈ పెదవేగి 94408 12737
సురేష్‌కుమార్ వెలుగు ఏపీఎం 99497 78258
శ్రీనివాసరాజు వ్యవసాయాధికారి 88866 12954
సంతోష్ ఉద్యానశాఖాధికారి 83744 49128
ఎస్‌వీవీఎం బాషా గృహనిర్మాణశాఖ ఏఈ 70939 30615
డాక్టర్ మనోజ్‌కుమార్ వైద్యాధికారి 96422 29444
ఐ.కోటిలింగేశ్వరరావు సెరీకల్చర్ అధికారి 99497 33739
సందీప్ ఆర్‌అండ్‌బి ఏఈ 94408 18712
వి.రామకోటేశ్వరరావు ఎస్‌ఐ 94407 96638
డాక్టర్ వాత్సవి మండల పశువైద్యాధికారి 9493392105

రక్షిత తాగునీటిని అందించాలి



ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్

దెందులూరు : కలుషితమైన నీరు తాగి ప్రజలు అనారోగ్యం బారిన పడకూడదన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం అందరికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. అయితే దెందులూరు మండలంలోని 17 పంచాయతీల్లో దాదాపు సగం గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. మండలంలోని రామారావుగూడెం, చల్లచింతలపూడి, మేదినరావుపాలెం, ముప్పవరం, కొండ్రిక నరసింహాపురం గ్రామంతో పాటు పలు గ్రామాల్లో నేటికీ సురక్షితమైన తాగునీరందక ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. దీనికితోడు ఇప్పటివరకు ఒక్క తాగునీటి వాటర్‌ప్లాంట్ కూడా ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, నేతలు స్పందించి ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా రెండు రూపాయలకే 20 లీటర్ల తాగునీటి పథకాన్ని అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలి

రామారావుగూడెం, చల్లచింతలపూడి, మేదినరావుపాలెం గ్రామాలతోపాటు శివారుగ్రామాల్లోని ప్రజలు తాగునీటి కోసం మూడు కిలోమీటర్లు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. దీని వలన సమయం, డబ్బు వృథా అవుతున్నాయి. కొంతమంది అంతదూరం వెళ్లలేక బోరునీటినే తాగుతున్నారు. వెంటనే ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని అందుబాటులోకి తేవాలి.



బొలిన నాగు, చల్లచింతలపూడి

దోమల నివారణతోనే వ్యాధులు దూరం

● **పెదవేగి సర్పంచ్ కోటేశ్వరరావు**

పెదవేగి : దోమలవ్యాప్తితో ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని పెదవేగి గ్రామ సర్పంచి మాతంగి కోటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రం పెదవేగిలో గురువారం దోమల నివారణ మందు పిచికారీ చేశారు. రహదారుల పక్కన, మురుగుకాల్వల్లోనూ, నీటిగుంతల దగ్గర మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ అపరిశుభ్ర వాతావరణంలో వ్యాధికారక క్రిములు వేగంగా పెరుగుతాయన్నారు. ఎవరికివారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురుగుకాల్వల్లో ప్లాస్టిక్ గ్లాసులు, క్యారీబ్యాగులు వేయడంతో నీటిపారుదల తగ్గి, దోమలు పెరుగుతాయని, దీన్ని దృష్టిలో పెట్టుకుని నీరునిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఇందులో భాగంగానే దోమల లార్వాను నాశనం చేయడానికి మందును పిచికారీ చేస్తున్నామని తెలిపారు. దీంతో మలేరియాతోపాటు జికా వైరస్‌ను కూడా అరికట్టే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెదవేగి పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్.ఫణికుమార్, హెల్త్ సూపర్‌వైజర్ జి.రవికుమార్, గ్రామ కార్యదర్శి జగదీష్ విశ్వనాథ్, ఏఎన్‌ఎం నాగమణి, ఎంపీహెచ్‌ఏ వేణుగోపాలరావు పాల్గొన్నారు.



పెదవేగిలో దోమల మందు పిచికారీ చేస్తున్న చిత్రం



బీసీ కార్పొరేషన్ రుణాలను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

అర్హులందరికీ ఉపాధి రుణాలు

దెందులూరు : ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా తెలుగుదేశం ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సహకార సంఘం బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి ఆదుకుంటోందని జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంకు అధ్యక్షుడు డాక్టర్ పసుమర్తి మధు అన్నారు. గురువారం రామారావుగూడెం గ్రామంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి రామారావు, కార్యదర్శి సత్యనారాయణమూర్తి, పలువురు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ ద్వారా వచ్చిన రుణాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రామారావుగూడెం మాజీ సర్పంచ్, జిల్లా తెలుగుదేశంపార్టీ సమన్వయకమిటీ సభ్యుడు పుల్ల శ్రీనివాసరావు, గ్రామపార్టీ అధ్యక్షుడు బొలిన నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన రుణాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి రాధాకృష్ణ, రావి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

చౌక ధరలకే నాణ్యమైన మందులు

దెందులూరు : ప్రజలందరికీ నాణ్యమైన మందులను చౌకధరలకే అన్నసంజీవని పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తోందని దెందులూరు ఎంపీపీ సుశీల, జడ్పీటీసీ సక్కుకుమారి అన్నారు. గురువారం దెందులూరు వెలుగుశాఖ కార్యాలయంలో వెలుగుశాఖ ఏపీఎం దాసరి సుమలత ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ కొంతమంది ప్రైవేటు వ్యాపారస్తులు స్వార్థ ప్రయోజనాల కోసం జనరిక్ మందులపై దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వం నిర్వహించే అన్నసంజీవని జనరిక్ మందులు నాణ్యమైనవని, 80 శాతం వరకు తక్కువ ధరకే లభిస్తాయని తెలిపారు. నొప్పులు, గ్యాస్, షుగర్, ఐరన్, కాల్షియం, బీపీ, ప్రొటీన్ పౌండర్, యాంటిబయోటిక్, జలుబు, తలనొప్పి, దగ్గు, జ్వరంతోపాటు అన్నిరకాల మందులపై 50 నుంచి 80 శాతం వరకు తగ్గింపు ధరకే అందిస్తున్నామని, ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.



గ్రామసభలో వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

పల్స్ సర్వేపై గ్రామ సభలు...

పెదపాడు : గతంలో నిర్వహించిన పల్స్ సర్వేపై వాస్తవాలను తెలుసుకోవడానికి అనువుగా పెదపాడు, సత్యవోలు గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. పెదపాడులో ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్పంచి ఏసుకుమారి, గృహనిర్మాణశాఖ ఏఈ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఈ రామకృష్ణ మాట్లాడుతూ పల్స్ సర్వే ప్రకారం ఎంతమందికి ఇళ్ళు ఉన్నాయి, ఎంతమందికి ఇళ్ళులేవో సరిచూశారు. పల్స్ సర్వేలో ఏమైనా తేడాలు ఉన్నాయా అని పరిశీలించారు. అలాగే సత్యవోలులో జరిగిన గ్రామసభలో సర్పంచ్ బేతా అర్జునరావు, గృహనిర్మాణశాఖ వర్కు ఇనస్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పెదపాడులో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్న అధికారులు

సరైన యాజమాన్య పద్ధతులతో మేలైన దిగుబడులు సాధ్యం

పెదపాడు : సాగులో తీసుకునే సరైన యాజమాన్య విధానాలే మేలైన దిగుబడులకు దోహదపడతాయని పెదవేగి మండల వ్యవసాయాధికారి గద్దె రమేష్ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం పెదపాడు, సత్యవోలు గ్రామాల్లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా పంటపొలాలను పరిశీలించి, సాగులో తీసుకోవాల్సిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. దిగుబడుల్లో పెరుగుదల మనం తీసుకునే సాగు విధానంపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఆశించిన విధంగా వర్షాలు పడుతున్నాయని, దీన్ని అనువుగా వరినాట్లు సకాలంలో పూర్తిచేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. సరైన సమయంలో వేసేనాట్లుతో ఆశించిన దిగుబడులను రాబట్టవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

మీకోసం ఫిర్యాదుపై స్థలం పరిశీలన

దెందులూరు : సోమవరప్పాడు గ్రామానికి చెందిన షైకా సన్ అనే వ్యక్తి మీకోసంలో తనకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూమిని నీరు-చెట్టు కార్యక్రమంలో తవ్వేశారని, ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గురువారం దెందులూరు తహసీల్దార్ సత్యనారాయణ, అధికారులు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చెరువు భూమిలో ఈ పట్టా ఉన్నందున ప్రభుత్వానికి అవసరమైన చెరువు నీరు-చెట్టు కార్యక్రమంలో తీసుకున్నామని, ఈ పట్టా చెల్లదని తెలిపారు.

కొత్త ఏటీఎం కార్డు ఇచ్చినా పాత కార్డు నుంచి నగదు తస్కరణ

బ్యాంకు నిర్లక్ష్యమే కారణమని బాధితుడి ఆరోపణ

పెదవేగి : ఏటీఎం కార్డు పోగొట్టుకున్న వ్యక్తి ఖాతా నుంచి పలుసార్లు గుర్తు తెలియని వ్యక్తులు సొమ్ము విత్‌డ్రా చేయడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. పెదవేగి మండలం విజయరాయికి చెందిన అన్నవరపు శ్రీనివాసరావు అదేగ్రామంలోని స్టేట్‌బ్యాంకులో ఖాతాదారుడు. అతని ఖాతానుంచి గతనెల కొంత సొమ్ము తీసుకున్నట్లు సెల్‌ఫోన్‌కు సమాచారం వచ్చింది. దీంతో ఆందోళన చెందిన శ్రీనివాసరావు తన ఏటీఎం కార్డు పోయినట్టు గ్రహించి బ్యాంకు అధికారులను సంప్రదించగా.. పోయిన కార్డును బ్లాక్ చేస్తామని చెప్పి కొత్త ఏటీఎం కార్డు ఇచ్చారు. ఆ తరువాతకూడా పాతకార్డునుంచి సొమ్ము పోతూనే ఉండటంతో శ్రీనివాసరావు మరోసారి బ్యాంకు సిబ్బందిని ఆశ్రయించారు. సొమ్ము పోయిన తేదీలను, ఆన్‌లైన్‌లో లావా దేవీల పరిశీలించిన బ్యాంకు అధికారులు ఆ నగదు పోయిన పాత ఏటీఎం కార్డు నుంచే తీసుకున్నట్లుగా కూడా గుర్తించారు. అయినా పాతకార్డును బ్లాక్ చేశామని, సొమ్ము ఏవిధంగా పోయిందో తెలియదని చెప్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం రూ.78వేలు నగదు ఆన్‌లైన్‌లో అపహరణకు గురైందని, తనకు న్యాయం చేయాలని పేర్కొంటూ బాధితుడు శ్రీనివాసరావు పెదవేగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి.రామకోటేశ్వరరావు తెలిపారు.



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చోపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్పిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	P	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	P	V	X	R	H	L	T	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ :
1. BLOW 2. HERO 3. WEST

స్కెచ్ రెడీ..!

తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ క్రమబద్ధీకరణకు చర్యలు మొదలు

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌కు రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు ఉంది. ఉల్లి, పండ్ల మార్కెట్‌కు అది ప్రసిద్ధి. ఆదివారం సంత ఇక్కడే జరుగుతుంది. అదే రోజు నిర్వహించే ఎండు చేపల మార్కెట్‌కు ప్రత్యేకస్థానం ఉంది. బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో ఉండే వ్యాపారులకు వారి ఆధీనంలో ఉన్న స్థలాలపై యాజమాన్య హక్కులు కల్పిస్తామని మంత్రి మాణిక్యాలరావు ఇటీవల ప్రకటన చేశారు. వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న వ్యాపారులకు ప్రభుత్వం తరపున ఇప్పటి వరకు ఏమీ చేయలేదని, వారికి యాజమాన్య హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఆ దిశగా ఆగమేఘాలపై రెవెన్యూ శాఖ రంగంలోకి దిగింది. మార్కెట్‌లో ఉండే షాపుల యజమానులపై సర్వే చేపట్టింది. మునిసిపాలిటీలకు చెల్లించే పన్ను రశీదులతో పేర్లు నమోదు చేస్తోంది. వాస్తవంగా వ్యాపారం చేసే వర్తకులతోపాటు, షాపుల్లో అద్దెకు ఉండే వారు సర్వేలో తారసపడుతున్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ తరహాలోనే బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లోనూ యాజమాన్య హక్కు లు కల్పిస్తామంటూ మంత్రి స్పష్టం చేశారు. కోట్లాది రూపాయల విలువైన ఆస్తిని నామమాత్రపు ధరలకు క్రమబద్ధీకరించే విషయంపైనే ఇప్పుడు భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి నివాసయోగ్యమైన స్థలాలు, అందులోనూ నిర్మాణాలు ఉంటేనే క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ పూర్తిగా వ్యాపార సముదాయమే.

మునిసిపాలిటీ ఆధీనంలో మార్కెట్

కేంద్రం.. ప్రభుత్వ స్థలాలనే క్రమబద్ధీకరిస్తోంది. తాడేపల్లిగూడెంలో బ్రహ్మానందరెడ్డి మార్కెట్ మునిసిపాలిటీ ఆధీనంలో ఉంది. గతంలో పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలో ఉన్నప్పుడు జిల్లా పరిషత్ ఆ భూములను మునిసిపాలిటీకి దఖలు పరిచింది. అందుకు ప్రతిగా ఏటా రూ.10 వేలు చెల్లించాలని ఉత్తర్వులు జారీచేసింది. దశాబ్దాల క్రితమే బ్రహ్మానందరెడ్డి మార్కెట్ భూములు మునిసిపాలిటీకి దఖలయ్యాయి. అందులో కొంత విస్తీర్ణంలో మునిసిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించింది. మొత్తం 64 షాపులను అద్దెకు ఇచ్చింది.

ఏటా రూ.32 లక్షలు ఆదాయం

బ్రహ్మానందరెడ్డి మార్కెట్ ద్వారా అద్దెలు, పన్నుల రూపంలో మునిసిపాలిటీకి ఏటా సుమారు రూ.30 లక్షల ఆదాయం లభిస్తోంది. మునిసిపాలిటీ అద్దెకు ఇచ్చిన షాపుల ద్వారా రూ.15 లక్షలపైగా అద్దె లభిస్తోంది. ఆక్రమిత స్థలాల్లో వ్యాపారులు నిర్మించుకున్న షెడ్డుల నుంచి మరో రూ.9 లక్షలు ఆదాయం సమకూరుతోంది. ఆక్రమణలో ఉన్న ఆస్తుల ద్వారా పట్టణ ప్రణాళిక విభాగం ఏటా రూ.8 లక్షల వరకు రుసుం వసూలుచేస్తోంది. ఇలా మునిసిపాలిటీ ఆధీనంలో ఉన్న బ్రహ్మానందరెడ్డి మార్కెట్ ద్వారా రూ.32 లక్షల ఆదాయం సమకూరుతోంది.

మార్కెట్ విలువ రూ.100 కోట్లు

బ్రహ్మానందరెడ్డి మార్కెట్ 9.48 ఎకరాల్లో విస్తరించి ఉంది. దాని విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్ల వరకు ఉంటుంది. వ్యాపారులకు క్రమబద్ధీకరించి యాజమాన్య హక్కులు కల్పిస్తే ప్రభుత్వానికి రూ.10 కోట్లు కూడా వచ్చే అవకాశం లేదు. నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి క్రమబద్ధీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వంద గజాల వరకు ఉచితమని ప్రకటించింది. అయితే గతంలో విడుదల చేసిన మార్గదర్శకాల్లో విలువైన స్థలాలను క్రమబద్ధీకరించబోమం టూ ప్రకటించింది. తాడేపల్లిగూడెం విమానాశ్రయ భూముల విషయానికి వచ్చేసరికి ప్రత్యేకంగా తీసుకుంది. దశాబ్దాల కాలంగా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉండడంతో పట్టాలు ఇవ్వాలని నిర్ణయించింది. అదే పద్ధతిలో బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌ను క్రమబద్ధీకరించే ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చింది. ప్రభుత్వం వ్యాపార సముదాయాలపై ఎటువంటి నిర్ణయం తీసుకోనుందనే విషయం ఇప్పుడు ఆసక్తిగా మారింది. మంత్రి స్వయానా బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో వ్యాపారులకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం రెవెన్యూ శాఖ సర్వేలో నిమగ్నమైంది. ప్రాథమిక సమాచారం మేరకు ఆక్రమిత స్థలాల్లో అద్దెకు ఉండే వారు ఉన్నారు.

రెవెన్యూ రికార్డుల్లో చెరువు

వాస్తవానికి బ్రహ్మానందరెడ్డి మార్కెట్ రెవెన్యూ రికార్డులో చెరువుగా నమోదై ఉంది. సిద్దుల చెరువుగా రికార్డుల్లో ఉంది. వాస్తవానికి చెరువు స్థలాలను క్రమబద్ధీకరించేందుకు వీలులేదు. మరోవైపు స్థానిక సంస్థల భూములపైనా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మునిసిపాలిటీ ఆధీనంలో ఉండడంతో క్రమబద్ధీకరించే విషయమై ప్రభుత్వానికి ఎంత వరకు అవకాశం ఉంటుందనేది ప్రశ్నార్థకం. ప్రస్తుతం ప్రభుత్వ స్థలాలకు మాత్రమే క్రమబద్ధీకరణ వర్తింపజేస్తున్నారు. వాస్తవానికి బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో అంతర్జాతీయస్థాయిలో వ్యాపారాలు చేసే వర్తకులు ఉన్నారు. అత్యధిక శాతం ఆదాయపు పన్ను చెల్లించే వారు అందులో వ్యాపారాలు చేస్తున్నారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో వ్యాపారాలుచేస్తున్న వర్తకులపై ఐటీ దాడులు జరుగుతున్న సందర్భాలు ఉంటున్నాయి.

అటువంటి వారికి నామమాత్రపు ధరలకే భూములను అప్పగించే ప్రతిపాదనలపై భిన్నాభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి. గతంలో మునిసిపాలిటీకి చెందిన భూములు కారుచౌకగా కట్టబెట్టారన్న విషయమై అప్పటి ప్రజా ప్రతినిధులు, అధికారులు విమర్శలపాలయ్యారు. వంద కోట్ల విలువైన బ్రహ్మానందరెడ్డి మార్కెట్ భూములను నామమాత్రపు ధరలకే క్రమబద్దీకరించే అంతకుమించి విమర్శలు వెల్లువెత్తే అవకాశం ఉంది.

ప్రభుత్వ నిబంధనలివే..!

- ఆక్రమణలో ఉన్న ప్రభుత్వస్థలాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం రెండేళ్లుగా కసరత్తు చేస్తోంది. ఆ మేరకు ప్రత్యేక జీవో విడుదల చేసింది. అందులో వంద గజాల ఉచితమనే మాట లేకపోవడంతో వాయిదా వేసింది. తాజాగా కొత్త విధానాలతో ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- పట్టణాలు, పల్లెల్లో తెల్లరేషన్ కార్డుదారులకు వంద గజాల స్థలాన్ని ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. ఆ పైన ఉంటే మార్కెట్ విలువలో నిర్ణీత మొత్తాన్ని రుసుమురూపంలో వసూలుచేస్తారు.
- దారిద్ర్యరేఖకు ఎగువన ఉండే వారికైతే వంద గజాలలోపు ఉచితం కాదు. నామమాత్రపు రుసుంతో క్రమబద్ధీకరించనున్నారు. గరిష్టంగా 500 గజాల వరకు క్రమబద్ధీకరిస్తారు. విధి విధానాలపై పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు వెలువడాల్సి ఉంది.

జేబులో ప్లాస్టిక్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు మన పర్సులో ఉండాల్సింది 12 రకాల కార్డులు. జాగ్రత్తగా వీటిని కాపాడుకోవాలి. నయాపైసా లేకపోయినా ఈ కార్డులను మాత్రం వెంట తీసుకువెళ్ళాల్సిందే. అంతలా మారిపోయింది నేటి జీవనం. ఇప్పుడు ప్రతీ ఒక్కరి జేబు ప్లాస్టిక్‌మయమైంది. ఈ కార్డులంటూ లేకపోతే మనుగడే లేనంతగా పరిస్థితి మారింది. వీటిని మోయలేక జనం గగ్గోలు. కాని తప్పనిసరి. ఏకీకృత కార్డు సృష్టించేంత వరకు ఈ జేబు భారం మోయాల్సిందే. ఇంతకు ముందైతే ఒకటి, రెండు కార్డులు మాత్రమే దగ్గర పెట్టుకునే వారు. అంతటితో సరిపెట్టేవారు. రానురాను అనేక ఆంక్షలు. తగ్గట్టుగానే కార్డుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఒరిజినల్ కార్డులు ఇంట్లో ఉన్నా డూప్లికేట్ కార్డులైనా జేబులో ఉండాల్సిందే మరి. ఆధార్‌కు ముందు మహా అయితే కొందరి జేబులో అయినా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ తప్పని సరిగా కనిపించేవి. పాత రకం పర్సులు వీటికి అనుగుణంగానే రూపొందించారు. ఇప్పుడు ఆ పరిస్థితి పోయింది. ఇప్పుడు నేరుగా ప్రభుత్వపరంగా దాచిన కార్డులన్నీ వెంట తెచ్చుకోవాల్సి వచ్చింది. కేవలం ఒకటి, రెండు కార్డులు ఉంటే ఏ మూలకూ సరిపోవు. అందుకనే చాయ్ తాగాలని బండి మీద బయటకు వెళ్తే రెండు కార్డులు తీసుకువెళ్ళాల్సిందే. దీనికి అదనంగా ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్‌లు. అంతటా ట్రాఫిక్ రూల్స్ మార్చారు. అదీ పట్టణ ప్రాంతాల్లో ఉండే ప్రతీ ఒక్కరూ బండి బయటకు తీయాలంటే ముందు వీటి సంగతి చూడాలి. ఆ తరువాతే చాయ్ అయినా, మార్కెట్ ఖరీదైనా. ఇప్పుడు సాధారణ జీవితంలో గుర్తింపు కార్డులు అందరికీ భారంగా మారిపోయాయి. ఎంతెలా అంటే దేనికైనా ఆధార్ గుర్తింపు తప్పనిసరి చేశారు. ఏ క్షణంలో ఏ అవసరం వస్తుందో తెలియదు కాబట్టి ఆధార్‌ను దగ్గర ఉంచుకోవాల్సిందే. డ్రైవింగ్ గుర్తింపుకార్డులకు ఆధార్ తోడైంది. అంతటితో ఊరుకున్నారా.. కనీసం ఏదైనా అత్యవసర పరిస్థితో వస్తే ఎన్ని ఏటీఎం కార్డులుంటే అన్నింటినీ తీసుకువెళ్ళాల్సిందే. ఎందుకనంటే ఒక్కో బ్యాంకు ఏటీఎం ఒక్కోసారి పనిచేస్తుంది కాబట్టి. 'బ్యాంకులో ఐదో, పదివేలో ఉంటాయి. ఖాతాలేమో పెంచుకుంటూ వెళ్ళాం. ఎందుకనంటే లోను కావాలంటే ఒక బ్యాంకు, రోజువారి అవసరానికి ఇంకో బ్యాంకు, పిల్లల కోసం మరో ఖాతా తప్పలేదు. అందుకే ఏదో పెద్ద కోటీశ్వరులం అన్నట్టుగా ఉన్న ఏటీఎం కార్డులన్నింటినీ పర్సులో పెట్టుకుని తిరుగుతున్నాం' ఇదీ ఏలూరుకు చెందిన ఉద్యోగి వెంకటేశ్వరరావు అనుభవం.

ఇవికాక ఓటరు ఐడెంటీ కార్డు, సంస్థలు ఇచ్చే వ్యక్తిగత గుర్తింపు కార్డులు, యూనియన్లు జారీ చేసే కార్డులు, వీటికి అదనంగా పాన్ కార్డు. ఇలాంటి ప్లాస్టిక్ ప్రపంచాన్ని ఇప్పటి తరం ఎన్నడూ చూడలేదు. విసుగెత్తిపోయిన కొందరు కార్డులు ఉన్నా సరే ఇంటి దగ్గరే వదిలేసి వెళ్తున్నారు. తీరా ట్రాఫిక్ పోలీసులు ఆపితే చూపించడానికి గుర్తింపు కార్డులు ఉండవు. ఫలితం 500 రూపాయల ఫైన్. ఒక్కో రోజు మరిచిపోతే ఇంత భారీ పరిహారం చెల్లించాల్సిందే. ఒక కుటుంబంలో పిల్లలతోపాటు ఇద్దరు, ముగ్గురు పెద్దలుంటే మొత్తం మీద అందరి దగ్గర 40కు పైగా కార్డులు ఉంటున్నాయి. అంతలా మారిపోయింది వ్యవస్థ. ఉన్నది ఉన్నట్టుగా లెక్క కడితే ఈ మధ్యన ప్రతీ దానికి ఏదొక గుర్తింపు ఉండి తీరాలన్న ప్రభుత్వ నిబంధన ఇంత వరకు తెచ్చింది. ప్రతీ దానికి ఐటీ అంటూ భూతం చూపించి మరీ జేబులో ప్లాస్టిక్ కుక్కేయాల్సి వస్తోంది. ఈ కార్డులతోనే అయిపోలేదు. రైతులు రుణం కోసం బ్యాంకుకు వెళ్ళాలంటే వెంట పాస్‌బుక్ తీసుకువెళ్ళాలి.. ఏదైనా సూపర్‌బజార్‌కు వెళ్ళాలంటే డిస్కౌంట్ కార్డు తప్పదు. ఆఖరుకి బస్సులో రోజువారీ ప్రయాణించే వారంతా క్యాట్ కార్డు మోయాల్సిందే. విద్యార్థులు ఈ తిప్పలకి దూరంగా ఏమీ లేరు. వారికి ఉండాల్సిన కార్డులు వారివి. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. ఇదొక ప్లాస్టిక్ ప్రపంచం.

ఆక్వా జోన్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఆక్వాకు అదునుగా ఉండే ప్రాంతాల్లోనే చేపలు, రొయ్యల చెరువులు. తదనుగుణంగానే ప్రత్యేక సౌకర్యాలు. రాష్ట్రంలోనే ఆక్వా జోన్‌లు ఏర్పాటుకు ముందుకు వచ్చి ప్రత్యేక ఆక్వా జోన్‌లపై నివేదికలు ఇచ్చిన పశ్చిమ యంత్రాంగానికి ప్రశంసలు. ఇప్పటిదాకా ఆక్వాను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చింది. ఏటా ఎనిమిది వేల నుంచి పది వేల కోట్ల వరకు విదేశీ మారకాన్ని అందించే ఆక్వా అన్ని విధాలా రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా ఉండాలని ఆకాంక్షించారు. సమాంతంగా వచ్చే ఒడిదుడుకులను పరిగణనలోకి తీసుకున్నారు. రైస్ బౌల్‌గా పేరొందిన ఈ జిల్లాలో వ్యవసాయ భూములు సైతం చేపలు, రొయ్యల చెరువులుగా మారుతున్న అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూ వచ్చాయి. భవిష్యత్తులో ఉప్పునీటి శాతం పెరిగి భూములు చౌడుబారే విషయాన్ని తాజాగా గమనించారు. వీటిని పరిగణనలోకి తీసుకుని అసలు ఆక్వా రంగంలో ఎలాంటి మార్పులు, చేర్పులు చేయాలనే విషయంపై గురువారం విజయవాడలో జరిగిన మత్స్యశాఖ రాష్ట్ర స్థాయి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జె.ఎస్.వి.ప్రసాద్ సైతం జిల్లా నుంచి అందిన తాజా నివేదికపై సంతృప్తి, హర్షం ప్రకటించారు. భవిష్యత్తులో పశ్చిమగోదావరిని ఆదర్శంగా తీసుకుని మిగతా జిల్లాల్లో కూడా ఇలాంటి జోన్‌ల ఏర్పాటుకు వీలుగా పచ్చ జెండాలు ఊపారు. ఇదే తరుణంలో తాజా పరిస్థితులపై పూర్తి స్థాయి నివేదిక సమర్పించాల్సిందిగా కోరారు. వాస్తవానికి రెండేళ్ళ క్రితమే ఆక్వా జోన్‌లు ప్రతిపాదన ముందుకొచ్చింది. జిల్లా కలెక్టర్ భాస్కర్ ఈ విషయంలో ఒక స్పష్టతతో ఉన్నారు. ఆక్వాను ప్రోత్సహించడం ఆర్థికంగా అవసరమే అయినా రానురాను పెరుగుతున్న చేపలు, రొయ్యల చెరువుల కారణంగా ఏర్పడే దుష్ప్రరిణామాలను ప్రభుత్వానికి విన్నవించారు. అప్పటికిగాని ప్రభుత్వానికి ఈ అంశంలో ఉన్న అసలుసిసలైన స్థితిగతులు తెలియలేదు. ఇప్పుడు ఆక్వా జోన్‌లు ఏర్పాటు చేస్తే ఎక్కడ చేపలు, రొయ్యల చెరువులకు అనుకూలమో ఆయా భూములు ఉండే ప్రాంతాలను జోన్‌లుగా విభజిస్తారు. పాత నివేదిక ప్రకారం జిల్లాను నాలుగు ఆక్వా జోన్‌లుగా విభజించాలని తలపెట్టారు. ఇప్పుడు ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎందుకనంటే ఈ మధ్యకాలంలో చేపల చెరువులకు అనుమతి తీసుకుని రొయ్యలు పండిస్తున్నారని, ఈ కారణంగా ప్రకృతి సమతుల్యం దెబ్బతింటుందని అనేక ఫిర్యాదులు వెల్లువలా వచ్చిపడ్డాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా దృష్టి పెట్టింది. గత దశబ్దకాలం క్రితం జిల్లా వ్యాప్తంగా ఆక్వా చెరువుల విస్తరణ 23 వేల ఎకరాలకు లోబడి ఉండేది. ఇప్పుడు అది 2 లక్షల 30 వేలకు పెరిగింది. మండల స్థాయి కమిటీలు కొన్ని కొత్తగా చేపల చెరువులకు అనుమతులు ఇచ్చాయి. ఇంకోవైపు వ్యవసాయ ఆధారితంగా ఉన్న భూములు కాస్తా ముంపుకు గురయ్యాయి. ఇలాంటి తరుణంలో పాత పద్ధతులను సవరించుకుని కొత్త కోణంలో ఆక్వాను ఆవిష్కరించేందుకు సిద్ధపడ్డారు. ఎలాగంటే.. ఆక్వా జోన్‌లు ఏర్పాటు చేయడం, వ్యవసాయ భూములను కాపాడడం, ఎక్కడైతే అనుమతుల మేరకే చెరువుల తవ్వకం జరుగుతుందో అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడం, మార్కెటింగ్ పెంచడం, ఎక్కువ దిగుబడి సాధించడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. అంటే ఒకవైపు చెరువులు, మరోవైపు వ్యవసాయ భూములు ఉంటే నష్టపోయేది వ్యవసాయ భూములు ఉన్న రైతులే. ఒకనాటి ప్రతిపాదన ప్రకారం భీమవరం, నరసాపురం, ఉండి నియోజకవర్గాలను ప్రాధాన్యంగా గుర్తించారు. ఇంకోవైపు జిల్లా వ్యాప్తంగా 20-25 మండలాల్లో భూములు చేపల సాగుకు వీలుగా గుర్తించారు. కాని ఇప్పుడు ఆక్వా జోన్‌లు ఏర్పడితే ఈ నియోజకవర్గాలతోపాటు ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలు కూడా చేరతాయి. మొత్తం నాలుగు జోన్‌లుగా విభజిస్తే ఆయా ప్రాంతాల్లో మాత్రమే ఆక్వా విస్తరణకు అనుమతులు ఇస్తారు. కాదూకూడదనుకుంటే ఎక్కడా ఇలాంటి అనుమతులు ఇవ్వనే ఇవ్వరు. ఈ పరిణామం సహజంగానే రైతులకు ఊరట కలిగించేది. గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి మత్స్యశాఖ సమావేశంలోను ఈ అంశాన్ని చర్చించారు. పశ్చిమగోదావరిలో ఆక్వా జోన్‌లు నిర్ధారణ అయిన తరువాత ఇదే పద్ధతిని మిగతా జిల్లాలు అమలుపరిచే విధంగా నిర్ణయించారు. రాష్ట్ర చరిత్రలో ఆక్వా జోన్‌లు ఏర్పడడం ఇదే తొలిసారి. ఎందుకనంటే ఒకవైపు ఆక్వాను ప్రోత్సహిస్తూనే, మరోవైపు వ్యవసాయం దెబ్బతినకుండా చూడాలన్న నిర్ణయం దీనిలో దాగి ఉంది. తక్షణం దీనికి సంబంధించి తాజా నివేదికలు సమర్పించాల్సిందిగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జె.ఎస్.వి.ప్రసాద్ కోరారు. 'మన జిల్లాలో ఆక్వా జోన్‌లు ఏర్పాటుకు వీలుగా ప్రభుత్వం ముందుకువచ్చింది. ఇలాంటి పద్ధతినే మిగతా జిల్లాలు పాటించేలా తగు సూచనలు చేసింది' జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఈ జోన్‌లకు లోబడే భవిష్యత్తులో అనుమతులు ఉంటాయని స్పష్టం చేశారు. మత్స్యశాఖ జెడి అంజలి సైతం సమావేశంలో అనేక కీలక అంశాలను చర్చించామని, పశ్చిమగోదావరి ఇప్పటికే అనుసరిస్తున్న జోన్‌లకు లోబడే వ్యవస్థనే ఇక రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు వీలుందని అన్నారు. అలాగే ప్రైవేటు ఆక్వా ల్యాబ్‌లను కూడా ప్రభుత్వం గుర్తించబోతున్నట్టు చెప్పారు.

అభివృద్ధికి నిధులివ్వండి

భీమవరం : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యుల బృందం గురువారం ఢిల్లీలో కేంద్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌ను కలిశారు. వివిధ గ్రామీణ అభివృద్ధి పథకాలకు సంబంధించి నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్‌తో పాటు ఎంపీలు తోట సీతారామలక్ష్మి, మాగంటి మురళీమోహన్, మాగంటి బాబు, కొనకళ్ళ నారాయణరావు, కేసినేని నాని, కింజరపు రామ్మోహన్‌నాయుడు, సీఎం రమేష్ తదితర ఎంపీలు ఇందులో ఉన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.



పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నారా లోకేష్‌తో పాటు మన ఎంపీలు తోట సీతారామలక్ష్మి, మురళీమోహన్, మాగంటి బాబు, కొనకళ్ళ, కేశినేని నాని, కింజరపు రామ్మోహన్‌నాయుడు తదితరులు

పల్లె బాగుపడేలా చూడండి

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రాష్ట్రంలో పంచాయతీరాజ్ విభాగం పునరుత్తేజం పొందిందని, ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామాలకు చేరువవుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఏలూరు ఎంపీ మాగంటి బాబు తీసుకువెళ్ళారు. ఢిల్లీలో గురువారం కేంద్ర మంత్రులను కలిసేందుకు వచ్చిన మంత్రి లోకేష్‌ను ఎంపీ మాగంటి బాబు, విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు అభినందించారు. రాష్ట్రంలో పల్లెలు అభివృద్ధి సాధించేలా ఇటీవల తీసుకుంటున్న చర్యలు ప్రజామోదం పొందుతున్నాయని చెప్పారు. పల్లెలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న మంత్రి లోకేష్‌ను అభినందిస్తూనే ఇది మరింత పుంజుకోవాలని ఆకాంక్షించారు.



లోకేష్‌ను అభినందిస్తున్న ఎంపీ మాగంటి బాబు, కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు



ఏలూరులో ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మూతపడిన విద్యాసంస్థలు

ఏలూరుఅర్బన్ : విద్యార్థిసంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా జిల్లాలో అన్ని విద్యాసంస్థలు మూతపడ్డాయి.పాఠశాలల యాజమాన్యాలకు విద్యార్థిసంఘాలు ముందుగానే బంద్ సమాచారాన్ని చేరవేసి సహకరించాల్సిందిగా అభ్యర్థించడంతో విద్యాసంస్థలను స్వచ్ఛందంగానే మూసివేశారు. విద్యార్థి సంఘాలు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించాయి. పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, తదితర విద్యార్థిసంఘాల జిల్లా నాయకులు కె.నాని, ఇ.భూషణం, పి.సాయికృష్ణ, కె.అనీల్, తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఐదేళ్ళ క్రితం పెంచిన మెస్ చార్జీలనే ఇప్పటికీ అమలు చేస్తున్నారని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల ముసాయిదా బిల్లులను, జీవో 14,35లను రద్దు చేయాలని కోరారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల్లో పెంచిన ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ కళాశాలలను నిర్వీర్యం చేస్తున్న జీవో 35 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు, ప్రభుత్వపాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, డిగ్రీ, పీజీ కళాశాలలు ముందుగానే విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాయి.

2018కి పోలవరం ఎలా పూర్తిచేస్తారు..?

ప్రాజెక్టు పనులు పరిశీలించిన మాజీ ఎంపీలు ఉండవల్లి, దగ్గుపాటి

పోలవరం : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం 2018కి పూర్తవుతుందన్న నమ్మకం ప్రస్తుతం పనులను చూస్తుంటే లేదని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. గురువారం ఉదయం మరో మాజీ ఎంపీ దగ్గుపాటి వెంకటేశ్వరరావుతో కలపి పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ముందుగా ప్రాజెక్ట్ క్యాంపు కార్యాలయం వద్ద నమూనా ద్వారా ప్రాజెక్ట్ ఈఈ కుమార్ వివరాలు తెలియజేశారు. అక్కడ నుంచి హిల్‌వ్యూ ప్రాంతం వద్దకు వెళ్ళి స్పిల్‌వే నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ పనులు అనుకున్న వేగం ప్రకారం సాగడం లేదని ఇదే పరిస్థితిలో కొనసాగితే 2018కి పోలవరానికి పూర్తికాదన్నారు. ముఖ్యంగా పనుల పురోగతి చాలా తక్కువగా ఉందని కాంక్రీట్ పనులు 14 లక్షల క్యూబిక్ మీటర్లు వేయాల్సి ఉండగా ఇప్పటివరకు కనీసం 2 లక్షలు మాత్రమే వేశారన్నారు. ఎర్త్‌కం రాక్ ఫిల్‌కు సంబంధించి కేవలం 600 మీటర్లు మాత్రమే పూర్తయిందన్నారు. 2018కి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇంకోపక్కన పట్టి సీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతలు ఎందుకు నిర్మిస్తున్నారన్నారు. 2018 కల్లా పోలవరం పూర్తయితే ఎత్తిపోతల మీద వెచ్చించిన సొమ్ము వృథా అవుతుందన్నారు. 2018 మార్చి నాటికి కాంట్రాక్ట్ ఏజెన్సీ గడువు పూర్తవుతుందన్నారు. అప్పటికి పోలవరం ఏ రకంగా పూర్తవుతుందని చెబుతున్నారని వారు అన్నారు.



మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్‌కుమార్, దగ్గుపాటి వెంకటేశ్వర రావులకు ప్రాజెక్టు పనుల వివరాలను తెలుపుతున్న అధికారులు





ఏలూరులో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేస్తున్న దళిత క్రైస్తవులు.. ప్లకార్డుతో నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

ఏలూరులో బ్లాక్‌డే కలెక్టరేట్ వద్ద ధర్నా

ఏలూరురూరల్ : భారతదేశంలో ఉన్న దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్ చైర్మన్, ఏలూరు కథోలిక పీఠం పీఠాధిపతి పొలిమేర జయరావు ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులు బ్లాక్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవులు నల్ల బ్యాడ్జీలు ధరించి నగరంలో పెద్దఎత్తున ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలుగు రీజియన్ కేథలిక్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ జయరావు మాట్లాడుతూ దేశ జనాభాలో 2.3 శాతం దళిత క్రైస్తవులు ఉన్నారని, వీరందరికీ ప్రభుత్వం హిందువులకు ఇస్తున్న గౌరవాన్ని ఇవ్వడం లేదన్నారు. గత 67 సంవత్సరాలుగా మతాన్ని ఆధారంగా చేసుకుని దళిత క్రైస్తవులకు, ముస్లింలకు రాజ్యాంగపరమైన హక్కులు కల్పించబడ లేదన్నారు. రాజ్యాంగం పరంగా షెడ్యూలు కులాలకు 1950లో ఇచ్చిన జీవో 3కు వ్యతిరేకంగా బ్లాక్‌డే నిర్వహిస్తున్నామని చెప్పారు. 1950లో అప్పటి రాష్ట్రపతి దళితులు ఎవరైనా హిందూమతం కాకుండా ఏ మతం స్వీకరించినా వారు ఎస్సీ కులానికి చెందినవారని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. తరువాత సిక్కులకు, బౌద్ధులకు కూడా షెడ్యూలు కులాల హోదా కల్పించారన్నారు. గత 13 ఏళ్ళుగా దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో కలపాలని కోరుతూ సుప్రీంకోర్టులో సివిల్ రిట్ పిటీషన్ దాఖలు చేశామన్నారు. నేటికి కూడా దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చలేదన్నారు. నేటికీ సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య రంగాల్లో ప్రభుత్వ రిజర్వేషన్ సౌకర్యాలు లభించక అన్ని రకాలుగా వెనుకబడ్డారని, ప్రభుత్వం దళిత క్రైస్తవులపై వివక్ష కొనసాగిస్తుందన్నారు. తక్షణం దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐసీఎం పీఠాధిపతి జాన్ ఎస్.డి. రాజు, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, బిషప్ శాంతి సాగర్, ఫాదర్ మోజెస్, బాల, పెరికె వరప్రసాద్, పొలిమేర హరికృష్ణ, ఎబినేజర్ శాస్త్రి, పాల్ ఆశీర్వాదం, పి.సుందరనాధన్, నరేష్, జక్కుల బెనర్జీ, జిల్లాలోని వివిధ ప్రాంతాల పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

పెనుగొండ : మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ జన్మదినం సందర్భంగా జిల్లా సమన్వయకర్త నన్నేటి పుష్పరాజ్ ఆధ్వర్యంలో పెనుగొండ పీహెచ్‌సీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రాజేష్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి యాదాల రవిచంద్ర, పెనుగొండ మండల అధ్యక్షుడు బళ్ల బద్రి, కొనుకు శ్రీనివాస్, సరెళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గురుబోధ



ప్రతిభావంతులైన విద్యార్థులను దాతలు ప్రోత్సహించాలి

ఎస్ఎస్‌వీఎస్. అవధాని.
ప్రధానోపాధ్యాయుడు, ఓడూరు

ప్రతిభావంతులైన విద్యార్థులకు దాతలు ప్రోత్సాహమందించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో పేద, మధ్య తరగతికి చెందినవారెక్కువ. చదువులో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తగిన ప్రోత్సాహమందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి. దాతలు అందించే ప్రోత్సాహం వలన విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి పెరగటమే కాకుండా పోటీతత్వం అలవడుతుంది.

మద్యం షాపు ఉందా...? లేదా...?

విద్యార్థులు, గ్రామస్థుల ఆందోళనతో షాపుకు అడ్డంగా రేకు ఏర్పాటు

ఆచంట : సాధారణంగా ఒక వ్యాపారం చేస్తే దానిని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి రకరకాల పబ్లిసిటీ తోపాటు షాపును అందంగా అలంకరిస్తారు. పక్క ఫొటోలో షాపు కనిపించకుండా రేకు వేశారు అను కుంటున్నారా..? అయితే దాని గురించి తెలుసుకో వాల్సిందే. ఆచంట పోలీస్‌స్టేషన్ పక్కన, హైస్కూల్, కళాశాల, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారిలో సుమారు 30 సంవత్సరాలు నుంచి మద్యం షాపు ఉంది. లాటరీ వచ్చిన వారు ఇక్కడే వ్యాపారాన్ని నిర్వహిస్తారు. మండలంలోని పేరుగాంచిన బ్రాందీ షాపుగా దీన్ని పిలుస్తారు. అయితే ఈసారి బ్రాందీ షాపు ఏర్పాటులో మొదట కోర్టు నిబంధనల ప్రకా రం షాపును ఊరు బయట ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ప్రభుత్వం మండల కేం ద్రాల్లోని బ్రాందీ షాపుల విషయంలో కొంత వెసు లుబాటు కల్పించడంతో సంబంధిత యజమాని మరలా ఇదే షాపులో మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేశాడు. షాపు రోజుకు సుమారు రూ.2లక్షలు పైగానే మద్యం అమ్మకాలు జరుగుతాయి. విద్యా ర్థులు, గ్రామస్థుల ఆందోళనల నేపధ్యంలో నిర్వాహ కులు షాపు బయటకు కనిపించకుండా ఇటీవల షాపు ముందు ఒక పెద్ద రేకు అడ్డుగా ఏర్పాటు చేశారు. గతంలో ఈ షాపు విషయంలో ఎప్పుడు ఎటువంటి ఆందోళనలు లేనప్పటికీ ఈసారి మాత్రం విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, పలువురు గ్రామస్థులు రెండుసార్లు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి షాపును తొలగించమని ధర్నాలు చేశారు. చివరకు విద్యార్థులు స్వయంగా మంత్రి పితాని సత్యనారాయణకు షాపును తొలగించాలని వినతి పత్రం కూడా అందజే శారు.



ఆచంటలో బ్రాందీ షాపు ముందు రేకు ఏర్పాటు చేసిన దృశ్యం

'అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు కృషి'

పోడూరు : గ్రామంలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ కోసం రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పెనుమదం సర్పంచ్ పొన్న పల్లి రాధాకృష్ణమూర్తి అన్నారు. పెనుమదంలో గురువారం గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారుల ఎంపికపై నిర్వ హించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎం పీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్ళు నిర్మించాలన్నదే తెలుగుదేశం ప్రభు త్వం ధ్యేయమని పెనుమదంలో పెద్ద సంఖ్యలో ఇళ్ల నిర్మా ణం చేపట్టేందుకు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామా నాయుడు కృషి చేస్తున్నారన్నారు. గ్రామసభలో ఇళ్ల స్థలాల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. 2016 సంవత్సరంలో చేపట్టిన సర్వేలో గ్రామంలో ఇళ్ళులేని వారిని 770 మందిని గుర్తించగా, టీమ్‌లీడర్ సత్యానందం లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను చేపట్టారు. లబ్ధిదారుల జాబితాను, ఇళ్ల స్థలాలు కోసం వచ్చిన దరఖాస్తుల జాబి తాను ఉన్నతాధికారులకు నివేదించినట్లు టీమ్ ఆఫీసర్ సత్యానందం తెలిపారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎన్.నారాయణమూర్తి, హౌసింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.



గ్రామసభలో అర్జీలను పరిశీలిస్తున్న టీమ్ ఆఫీసర్, మండల వ్యవసాయశాఖాధికారి టి.సత్యానందం



ధర్నా చేస్తున్న పసలపేట కాలనీవాసులు

పసలపేటను అభివృద్ధి చేయాలి

ఆచంట : వేమవరం శివారు పసలపేటను అభివృద్ధి చేయాలని కోరుతూ కాలనీవాసులు గురువారం ధర్నా చేపట్టారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని, గ్రామంలో రోడ్డు పూర్తిగా అధ్వాన్నస్థితిలో ఉన్నాయని, అదే విధంగా గతంలో మంజూరు చేసిన ఎన్టీఆర్ గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, కొత్తగా ఇళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పసలపేట కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఆందోళనలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ కనపాల స్వర్ణకుమారి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని కాలనీల్లో రహదారులను అభి వృద్ధి పరుస్తున్నామని, పసలపేట రోడ్డు నిర్మాణానికి ఇటీవల రూ. 25లక్షలు నిధులు మంజూరయ్యాయని, త్వరలో రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. గతంలో నిర్మించిన ఇల్లు శిథి లావస్థకు చేరడంతో విషయాన్ని మంత్రి పితాని దృష్టికి తీసుకొని వెళ్లి కొత్త ఇళ్ళ మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు.

● పెనుమంట్ర



కవిటంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

పోడూరు : రాష్ట్రం ఆర్థిక లోటు బడ్జెట్ ఉన్నా పేదల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని పోడూరు మం డల టీడీపీ ప్రచార కార్యదర్శి ఎంపీటీ వెంక టరెడ్డి అన్నారు. మండలంలోని కవిటం గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై టీడీపీ నాయ కులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎంపీటీ వెంకట రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ, చంద్రన్న బీమా, కిలో రూపాయికే బియ్యం, చంద్రన్న కానుకలు వంటి వాటిపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమా నికి గ్రామ టీడీపీ అధ్యక్షుడు గుబ్బల అప్పన్నస్వామి అధ్యక్షత వహించగా కార్య క్రమంలో మండల టీడీపీ వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షుడు బివికె.శివన్నారాయణ, మండల టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మేడపాటి నర్సిరెడ్డి, మండల టీడీపీ సీని యర్ నాయకులు మేడపాటి గంగాధర సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి,కర్రి వెంకటరెడ్డి, ఊడిగ శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలల మూసివేతను ఉపసంహరించుకోవాలి

పెనుమంట్ర : ప్రభుత్వ హాస్టల్స్‌ను పాఠశాలల మూసి వేయడాన్ని విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ డివి జన్ నాయకుడు బత్తుల విజయ్ డిమాండ్ చేశారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై భారత విద్యార్థి ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు మం డల ఎస్ఎఫ్ఐ నాయకులు గురు వారం పాఠశాలల బం ద్‌ను నిర్వహించారు. మాముడూరు జిల్లా పరిషత్ హైస్కూలు వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహిం చారు. పెనుమంట్ర హైస్కూలు వద్ద విద్యార్థులతో నిర్వ హించిన ర్యాలీలో పాల్గొన్న బత్తుల విజయ్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంటును వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ నాయ కులు పండు చిన్నా సత్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు.



మాముడూరులో మానవహారం చేస్తున్న విద్యార్థులు

కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు కె. శ్రీనివాస్, జొన్నాడ మదుబాబు, చదలవాడ శ్రీకాంత్, చింతపల్లి దుర్గాప్రసాద్, కె.వంశీ, ఆకుమర్తి వరుణ్, ఇంజేటి అనిత, డి.గౌతమ్, పవన్‌తేజ, శివరాజు, చోటేశ్వరరావు ఇంకా పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఆచంట : విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్ఎఫ్ ఆచంట మండల కమిటీ ఆధ్వ ర్యంలో విద్యాసంస్థల బంద్ విజ యవంతమయిందని ఎస్ఎఫ్ఐ ఆచంట డివిజన్ కార్యదర్శి ఉన్నమట్ల దుర్గా ప్రసాద్ తెలిపారు. ఆచంట మండలవ్యాప్తంగా ఉన్న దాదాపు 20 విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటిం చాయి. ఈ సం దర్భంగా మండలంలోని కోడేరు ఉన్నత పాఠశాల విద్యార్థులు హైస్కూల్ నుంచి కోడేరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోడేరు సెం టర్‌లో ధర్నా, రాస్తారోకో, మానవహారం నిర్వహించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

పెనుగొండ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ పిలుపు మేరకు మం డలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛం దంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఆచంట డివి జన్ కార్యదర్శి ఉన్నమట్ల ప్రసాద్ మాట్లాడుతూ విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్ని స్తోందని, దీని వలన మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడుతుందన్నారు. వాళ్ల చదువులు మధ్యలో ఆగిపోతాయన్నారు. కార్యక్రమంలో బత్తుల విజ య్‌కుమార్, జి.కిరణ్, బి.వినయ్, డి.సూర్యప్రకాష్, విద్యా ర్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

మూడోవిడత రుణమాఫీ విడుదల చేయాలి

పెనుగొండ : రైతు రుణమాఫీ మూడో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘ ప్రధానకార్య దర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండో విడత రుణమాఫీ బాండ్లు పూర్తిగా రైతులకు చేరలేదని, సార్వా సాగుకు చేతిలో చిల్లి గవ్వకూడా లేక రైతులు ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. తక్షణమే బాండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని, పంట రుణాలపై అధికారులు కాకిలెక్కలు చెబుతున్నారన్నారు.





ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు : రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు. ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా 'వెల్ల'కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.



పార్వతీదేవికి బంగారం అందిస్తున్న దృశ్యం

అమ్మవారికి బంగారు మంగళసూత్రాల అందజేత

భీమవరంటౌన్ : గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో పార్వతీ అమ్మవారికి గురువారం పుట్టి రామచంద్రరావు, మీనాక్షి శ్రీదుర్గ దంపతులు ఆరు గ్రాముల మంగళసూత్రాలను అందజేశారు. ఆలయానికి వచ్చిన దంపతులు ముందుగా స్వామివారికి, అమ్మవారికి పూజలు చేయించుకున్నారు. తదుపరి విరాళాన్ని దేవస్థానం పాలకవర్గ ఛైర్మన్ వేగేశ్న రంగరాజుకు అందజేశారు. దేవస్థానం తరుపున శేషవస్త్రాన్ని, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	దర్శకుడు
పద్మాలయ కాంప్లెక్స్ :	గౌతమ్‌నంద, గ్రీన్‌కార్డులు
నటరాజ్	దువ్వాడ జగన్నాథమ్
కిషోర్ హబ్	ఫిదా, జబ్ హ్యారీ మెట్ సెజల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	నిన్నుకోరి , నక్షత్రం
గీతా మల్టీప్లెక్స్ :	గౌతమ్‌నంద, ఫిదా, నిన్నుకోరి, జబ్ హ్యారీ మెట్ సెజల్



బస్సుకోసం వేచి ఉన్న విద్యార్థులు



పోలీసులు దగ్గర ఉండి ఎక్కిస్తున్న దృశ్యం

బస్సుకోసం పాట్లు

భీమవరంటౌన్ : ఒక బస్సు కోసం ఎంతో మంది ఎదురు చూడాల్సిన పరిస్థితి...పెద్దసంఖ్యలో విద్యార్థులు బస్సు ఎక్కేం దుకు తోసుకోవడం బస్ కాంప్లెక్స్‌లో కనిపించింది. గురువారం 'ఆంధ్రజ్యోతి' ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పరిస్థితి పరిశీలించేందుకు వెళితే ఈ దృశ్యాలు కంటపడ్డాయి. ఉదయం తాడేపల్లిగూడెం బస్ కోసం విద్యార్థులు పాట్లు పడుతూ కనిపించారు. ప్రతీరోజు ఇదే పరిస్థితి అని విద్యార్థులు తెలిపారు సాయంత్రం కూడా ఇదే పరిస్థితి ఉంటుందని తెలిపారు. పాలకొల్లు, కలిదిండి, ఇలా చాలారూట్‌లలో విద్యార్థుల ఇబ్బం దులు ఎక్కువ గానే ఉంటున్నాయి. అధికారులు మాత్రం బస్ సౌకర్యం పెంచడం లేదు. కళాశాల దాటిన తరువాత ఆ బస్సుకు ప్రయాణికుల సంఖ్య కూడా అంతంత మాత్రంగానే ఉంటోందని వారు అంటున్నారు. బస్ కాంప్లెక్స్‌లో ప్రయాణికులు కుర్చున్నప్పుడు ఫ్యాన్‌లు వెయ్యడం లేదని పలువురు ప్రయాణికులు తెలిపారు.మరుగుదొడ్ల పరిశుభ్రంగా కనిపించాయి. అక్కడక్కడా చెత్త కనిపించింది.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ చినబాబు

మెప్మా కార్యక్రమాలను వివరించాలి

భీమవరంటౌన్ : పేద మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వీలుగా మెప్మా ద్వారా చేపట్టే కార్యక్రమాలను మహిళలకు వివరించి వారు సద్వినియోగంచేసుకునే విధంగా రిసోర్స్ పర్సన్స్ చూడాలని మునిసిపల్ ఛైర్మన్ కోటికలపూడి గోవిందరావు (చినబాబు) సూచించారు. మెప్మా ఆధ్వర్యంలో గురువారం పాత కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి వారు ఏదైనా వ్యాపారం చేసుకుని సభ్యులంతా మరింత అభివృద్ధి చెందేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మునిసిపల్ కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ మెప్మా ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు ఉచి తంగా శిక్షణ, ఉద్యోగం కల్పించే విధంగా ఇస్తున్న శిక్షణపై వివరించి వారు ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు. సిటీ మిషన్ మేనేజర్ ఫణి కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గ్రూపులకు 16 కోట్లు రుణాలుగా ఇప్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు 5 కోట్లు మాత్రమే రుణంగా బ్యాంకుల ద్వారా ఇప్పించామని, మిగిలిన రుణాలు ఇప్పించి లక్ష్యాలను చేరే విధంగా చూడాలని సూచించారు. నానిబాబు, పార్వతీ, సంతోషమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



టీబీ కేంద్రాల్లో తనిఖీ చేస్తున్న జిల్లా టీబీ నివారణ అధికారి ప్రసన్నకుమార్

టీబీ కేంద్రం తనిఖీ చేసిన జిల్లా అధికారి

భీమవరంక్రైం : భీమవరంలో ఉన్న టీబీ కేంద్రాన్ని జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ గురువారం తనిఖీ చేశారు. ఇటీవలే ఆయన విధుల్లో చేరారు. గురువారం భీమవరం కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు అందించారు. అలాగే రోజూ ఎంతమంది రోగులు వైద్యం నిమిత్తం వస్తున్నారు. వారికి ఇచ్చే చికిత్స ఎలా ఉంది, మందులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు జిల్లా ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ విద్యానంద్, రవిశేఖర్, హర్ష తదితరులు ఉన్నారు.

మెప్మా ద్వారా మహిళలకు కూరగాయ విత్తనాలు

భీమవరంటౌన్ : ఇళ్ళలోని ఖాళీస్థలాల్లో కూరగాయ విత్తనాలను వేసుకుని ఇంటికి అవసరమైన కూరగాయలను పండించుకోవచ్చనని ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవచ్చునని మునిసిపల్ ఛైర్మన్ కోటికలపూడి గోవిందరావు అన్నారు. మునిసిపాల్టీకి వచ్చిన విత్తనాల ప్యాకెట్లను గురువారం మెప్మా రిసోర్స్ పర్సన్స్‌కు అందజేశారు. ప్రతీ మహిళకు విత్తనాలు అందించాలన్నారు. కమిషనర్ నరసింహారావు మాట్లాడుతూ త్వరలో మహిళలకు ఇంట్లో వేసుకునే మొక్కలను మెప్మాద్వారా మహిళలకు అందజేస్తామన్నారు. జామ, పనస, దానిమ్మతోపాటు పలు రకాల మొక్కలను ఇప్పటికే రప్పించామని తెలిపారు.

డీఎన్ఆర్‌లో క్విట్ఇండియా వజ్రోత్సవాలు

భీమవరం ఎడ్యుకేషన్ : డీఎన్ఆర్ కళాశాలలో 75 సంవత్సరాల క్విట్ఇండియా ఉద్యమ వజ్రోత్సవాల సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, డీఎన్ఆర్ కళాశాల వ్యవస్థాపకులు దంతులూరి నారాయణరాజుకు నివాళులర్పిస్తూ క్విట్ఇండియా ఉద్యమ స్ఫూర్తి పై సదస్సు గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో క్విట్ ఇండియా ఒకట మహోద్యమమని భీమవరంలో నారాయణరాజు, భూపతిరాజు సుబ్బతాతరాజుల నాయకత్వంలో విరోచితమైన పోరాటం జరిగిందన్నారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ మండలి నాయకుడు చెరుకువాడ రంగసాయి, ప్రిన్సిపాల్ రామకృష్ణంరాజు, వైస్ ప్రిన్సిపాల్ రఘుపతిరాజు,పీడీ నరసింహారావు,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చిట్టిబాబు, వీరయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాపు జేఏసీ సమావేశానికి జిల్లా నాయకులు

భీమవరం : కాపు రిజర్వేషన్ ఉద్యమంలో రాబోయే కాలంలో మరింత రెట్టించిన ఉత్సాహంతో పాల్గొనాలని కాపు రిజర్వేషన్ పోరాట నాయకుడు ముద్రగడ పద్మనాభం పిలుపునిచ్చినట్లు కాపునాడు జిల్లా అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు చెప్పారు. కిర్లంపూడిలో ముద్రగడ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశానికి జిల్లా నుంచి తమతో పాటు కాపు యువసేన జిల్లా అధ్యక్షుడు ఉండపల్లి రమేష్‌నాయుడు, ఆరేటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నామన్నారు. ప్రతీరోజూ రెండు కార్యక్రమాలు కాపుజనం ఆధ్వర్యంలో నిర్వహించాలని సూచించారన్నారు. కొవ్వొత్తుల ప్రదర్శన, కంచాలు శబ్దం చేయడం వంటి కార్యక్రమాలతో ప్రతీ రోజూ నిరసన వ్యక్తం చేయాలన్నారు.

దళితులకు న్యాయం జరిగే పోరాటం

భీమవరంఅర్బన్ : గరగపర్రు దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని గరగపర్రు దళిత ఉద్యమ సంఘీభావ కమిటీ పేర్కొంది. గురువారం సీఐటీయు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగిలిపోయిన 84 కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, వెలికి గురి కాని గ్రామ సర్పంచ్ చెక్‌ను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



శ్రావణ మాస సారె తీసుకువస్తున్న దృశ్యం

అమ్మవార్లకు శ్రావణ మాస సారె

భీమవరంటౌన్ : శ్రావణమాసం పురస్కరించుకుని గురువారం గునుపూడిలోని సోమేశ్వర జనార్ధనస్వామి కార్తీక అన్నసమారాధన కమిటీ, భక్తులు అమ్మవార్లకు శ్రావణ మాస సారె అందజేశారు. ఉదయం సారెతో అయ్యప్పస్వామి ఆలయం వద్ద నుంచి ఊరేగింపుగా చంద్రపుష్కరిణి నుంచి ప్రదక్షణం చేసి ముందుగా గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ అమ్మవార్లకు సారె అందజేశారు. అనంతరం పార్వతీ అమ్మవారికి, తదుపరి అన్నపూర్ణదేవికి అర్చకులు కందుకూరి సోంబాబు, చెరుకూరి రామకృష్ణలు పూజలు చేసి అమ్మవార్లకు సారె అందజేశారు.

చంద్రన్న బీమా బాండ్లు అందజేత

భీమవరం : సామాన్యుల జీవనానికి భద్రత కల్పిస్తూ ముఖ్యమంత్రి అమలు చేసిన చంద్రన్న బీమా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. గురువారంతన క్యాంపు కార్యాలయంలో చంద్రన్న బీమాకు సంబంధించి బాండ్లను అందజేశారు. ఈ పథకంలో 8 మందికి రూ.30 వేలు వంతున రూ.2.40 లక్షల బాండ్లను ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావుతో పాటు బీమా మిత్రులు ఏవైఎం అమీరున్నీసా,సీసీ మాధవి, శ్రీలక్ష్మి, శ్రావణితో పాటు చింతలకోటిగరువు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం: వీరవాసరంలో మండల తెలుగుదేశం కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు.పంచాయతీ షాపింగ్‌కాం ప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎమ్మెల్యే పులప ర్తిరామాంజనేయులు గురువారం ప్రారంభించారు.పార్టీ నాయకులు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉం డాలన్నారు. అలాగే ప్రతి శనివారం తాను కూడా నాయ కులకు, కార్యకర్తలకు సాయంత్రం నాలుగు గంటల నుం చి వీరవాసరం కార్యాలయంలో ప్రజాసమస్య నిమిత్తం

మండల టీడీపీ కార్యాలయం ప్రారంభం

అందు బాటులో ఉంటానని తెలియచేశారు.మండల టీడీ పీ అధ్యక్ష కార్యదర్శులు పోలిశెట్టి సత్యనారాయణ, పాలా వెంకటేశ్వరరావు, వీరవల్లి చంద్రశేఖర్, ప్రతినిధులు, యర కరాజు వెంకట సుబ్రహ్మణ్యంరాజు, గొలగాని సత్యనారా యణ, వేగి మాధవరావు, నర్సింహరాజు నూకల అప్పాజీ, చింతా కనకయ్య, జడ్డు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎప్పటికి పూర్తవుతాయో..!


డీఎన్ఆర్ ఎదురుగా యనమదుర్రు డ్రెయిన్‌పై నిర్మాణంలో ఉన్న వంతెన

యనమదుర్రు డ్రెయిన్‌పై నాలుగు వంతెనలు
ఆరేళ్ళుగా నిర్మాణ పనులు
ఒకటి పూర్తి.. మరొకటి మొదలే కాలేదు..
మరో రెండు అసంపూర్ణంగా...

(భీమవరం రూరల్)

ఆ వంతెనలు పూర్తయితే గ్రామాల ప్రజలకు ఊరటకలు గుతుంది..ఇటు పట్టణ ట్రాఫిక్ సమస్యా తీరుతుంది. అవి ఎప్పు డు పూర్తవుతాయా అని గ్రామస్తులు, పట్టణవాసులు ఎదురుచూస్తుంటే వాటి నిర్మాణం మాత్రం ముందుకు కద లడం లేదు. యనమదుర్రు వంతెనపై కోట్ల రూపాయలతో నాలుగు వంతెనల నిర్మాణం చేపట్టారు. 2008 సంవత్స రంలో టెండర్ల ప్రక్రియ పూర్తయ్యాయి. ఒక్కొక్క వంతె నకు రూ.4కోట్ల 50 లక్షలు నిర్మాణ నిధులుగా కేటా యించారు. 2012 ఆగస్టు కల్లా వంతెనలు పూర్తి కావాలన్నది అధికారుల లెక్క. కానీ అనుకున్నట్లు జరగకపోవడంతో 2015 ఆగస్టుకి గడువు పొడిగించారు. అప్పటికీ ఏ వంతెనా పూర్తికాలేదు. 2016 సంవత్సరానికి గొల్లవానితిప్ప వద్ద ఉన్న వంతెన పూర్తయింది. మిగిలిన మూడు వంతెనల నిర్మాణం మందకొడిగా ఉండటంతో వంతెనల నిర్మాణ జాప్యంపై ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు వరకు విషయం వెళ్ళింది. టెండర్లు రద్దు చేస్తామని, కొత్తవారికి ఇస్తామని చర్యకు తీసుకురావడంతో కాంట్రాక్టర్లతో మాట్లాడారు. దీనిపై కాంట్రాక్టర్లు త్వరిత గతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు. పట్ట ణానికి దగ్గరలో డీఎన్ఆర్ కళాశాల ఎదురుగా యనమ దుర్రు డ్రెయిన్‌పై నిర్మాణం జరుగుతున్న రెండోవంతెన నిర్మాణపనులు చాలా వరకు పూర్తి చేయగలిగారు. అయితే డేగాపురం, యనమదుర్రు గ్రామాలకు మధ్యలో డ్రెయిన్‌పై నిర్మాణం జరగవలసిన మూడో వంతెన పనుల్లో ఆదినుంచి నిర్లక్ష్యం వహించడంతో కొద్దిశాతం కూడా పనులు మొదలుకాలేదు. దీన్ని బట్టి చూస్తే ఆ వంతెన ఇంక ఆగినట్లే అన్నట్టుగా అక్కడి వాతావరణం చూస్తే అనిపిస్తుంది. నాగేంద్రపురం గ్రామం వద్ద నిర్మాణం జరుగు తున్న నాలుగో వంతెన పనులు కూడా మందకొడిగానే సాగుతున్నాయి.

వంతెనల నిర్మాణం పూర్తయితే గ్రామస్థులకు ఎంతో లాభం

నాగేంద్రపురం, గొల్లవానితిప్ప గ్రామాల వద్ద నిర్మాణం జరుగుతున్న వంతెనల వల్ల వంతెనకు ఇరువైపులా ఉన్న గ్రామస్థులకు ఇటు, అటు రాకపోకలకు సులభమవుతుంది. గొల్లవానితిప్ప గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉంది. ఆ ఆరోగ్యకేంద్రానికి దిరుసుమర్రు, నాగేంద్రపురం, నాగిడిపాలెం గ్రామ స్తులు, గొల్లవానితిప్ప గ్రామం ఎదురుగా నిర్మాణం జరుగుతున్న వంతెనపై నుంచి గాని నాగేంద్రపురం గ్రామం ఎదురుగుండా నిర్మాణం జరు గుతున్న వంతెన మీద నుంచి గాని వెళ్ళే అవకాశం ఉంటుంది. అలా వెళితే చాలాదూరం కలిసివస్తుంది. గొల్లవా నితిప్ప, తోకతిప్ప, ఎల్‌విఎన్ పురం,అనాకోడేరు గ్రామస్థులు మొగల్తూరు వెళ్ళడానికి ఈ వంతెనల ద్వారా దగ్గర మార్గమవుతుంది. అదే పట్టణ పరిధిలో డీఎన్ఆర్ కళాశాల ఎదురుగా నిర్మాణం జరుగుతున్న వంతెన పూర్తయితే ట్రాఫి క్ అంతరాయం సగం వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ వంతెన మీదుగా వన్‌టౌన్ నుంచి టూటౌన్‌కు ట్రాఫిక్‌ను మళ్ళించడం వల్ల ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి బాగీగా తగ్గే అవకాశం ఉంది. దీంతో ఈ వంతెన పట్టణవా సులకు బాగా అవసరంగా మారనుంది.

గురు బోధ



కంప్యూటర్ విద్య అవసరం

గుబ్బల సత్యనారాయణ, ఉపాధ్యాయుడు

విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యా యుడు మూలస్థంభం లాంటివాడు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని వారికి బోధన చేస్తాడు వారి మాటలను పాటించి మంచి విద్యను అభ్యసించాలి. ముఖ్యంగా ఈ రోజుల్లో కంప్యూటర్ విద్యఎంతో అ వసరం.ప్రతీ విద్యార్థి కంప్యూటర్‌పై అవగాహన పెంచుకోవలసిన అవ సరం ఉంది. 10 తరగతి నుంచే ఈ విద్యపై దృష్టి పెట్టాలి.సెల్ ఫోన్‌ల వల్ల మంచి ఉంది. చెడు ఉంది. మంచి ఉపయోగిస్తే ఎంతో బాగుం టుంది. ఎటువంటి సమస్యకైనా అందులో సమాచారాన్ని తెలుసుకునే వీలు కలుగుతోంది. పరీక్షలకు అవ సరమైన సమాచారాన్ని తెలుసుకుని మరింత అభివృద్ధి చెందాలి.

● భీమవరం టౌన్

నేడు బయో ఫ్యూయల్‌పై అవగాహన

భీమవరంఎడ్యుకేషన్ :నేషనల్ యువ కోఆపరేటివ్ సొసైటీ (ఎన్‌వైసిఎస్) ఆధ్వ ర్యంలో 11వ తేదీ కేజీఆర్ఎల్ డిగ్రీ కళాశా లలో బయోఫ్యూయల్ డే సందర్భంగా అవ గాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎన్‌వై సిఎస్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ నాగరాజు తెలి పారు. గురువారం బయోఫ్యూయల్ డే గోడ పత్రికను మునిసిపల్ కమిషనర్ నాగరర సింహరావు విడుదల చేశారు. నాగరాజు మాట్లాడుతూ ఆదేరోజు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ అవగాహన సదస్సు కూడా నిర్వహిస్తామన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

భీమవరం ఎడ్యుకేషన్ : ఏఐఎస్ఎఫ్, వామపక్షాలు, విద్యార్థి సంఘాల పిలుపు మేరకు గురువారం పట్టణంలో హైస్కూల్స్ బంద్ పాటించాయి. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ వైస్ ప్రెసిడెంట్ చెల్లబోయిన రంగారావు, పట్టణ ఏఐఎస్ఎఫ్ కార్య దర్శి కముజు స్వర్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఈ బంద్ చేపట్టినట్లు తెలిపారు.పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల్లో బిల్డింగ్‌లు మర మ్మతులకు గురయ్యాయని, సరైన బెంచీలు లేక, తరగతుల గదులు పూర్తి దెబ్బతిని విద్యార్థులు అవస్థలు ఎదు ర్కొంటు న్నారన్నారు. ప్రభుత్వం ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని, కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలని, హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జీలు పెం చాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బొక్కా వంశీ, వి.సరిత, సీహెచ్ రాజు, బి.నవీన్, సీహెచ్ హర్ష కుమార్, కె.దుర్గాభవాని, కె.నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

పట్టణంలో అన్ని విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా జరి గిందని ఎస్ఎఫ్ఐ భీమవరం డివిజన్ ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఎయిడెడ్ విద్యావ్యవస్థను నాశనం చేసే జీవో నెం-35ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబ ర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ తక్షణమే ప్రభుత్వం విడుదల చేయా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు టి హేమంత్‌రాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు డేవిడ్, శ్రీను, నాని, అఖిల్, జగదీష్ తదితరులు ఉన్నారు.

వీరవాసరంలో : సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నిర్వహించిన విద్యాసం స్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు గురువారం ముందస్తుగానే సెలవు ప్రకటించారు



బంద్ నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు


తాడేరు గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తున్న దృశ్యం

గృహనిర్మాణ జాబితాలపై గ్రామసభలు

భీమవరం రూరల్ : గతేడాది జరిగిన ప్రజా సాధికారిత సర్వేలో గృహాలు లేనివారి జాబితాలో భాగంగా వారిలో అర్హులు, అనర్హుల నిర్ణయంపై తాడేరు, తుందుర్రు తదితర గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. సర్వేలో వెల్లడైన గృహాలు లేని వారు ఎంత వరకు నిజమన్నది గ్రామ సభలో తెలుసుకోవడంతో పాటు జాబితా ప్రకారం గృహాలు లేని వారు ఉన్నది, లేనిదీ గ్రామసభలో చర్చించారు. గృహాలు లేని వారి జాబితాను ఎంపిక చేసి గ్రామాల్లో తీర్మానం చేశా రు. తాడేరులో 421 మంది గృహాలు లేని వారిగా ఉండటంతో వారిలో ఎంతమందికి గృహాలు లేవన్నది గ్రామసభలో చర్చ జరిగినట్లు గ్రామసర్పంచ్ పెంటపాటి నానాజీ తెలిపారు. హౌసింగ్ ఏఈ డి.రామకృష్ణంరాజు తహసీల్దార్ చవ్వాకుల ప్రసాద్, ఎంపీడీవో పరదేశీకుమార్‌లు కూడా గృహనిర్మాణా లకు సంబంధించి వివరించారు. మండల వ్యవసాయాధికారి నారాయణరావు, గ్రామసర్పంచ్‌లు పాల్గొన్నారు.


వీరవాసరంలో పంచాయతీ కార్యాలయం ప్రారంభసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

తాగునీటి సమస్య పరిష్కారానికి రూ 20 కోట్లతో ప్రతిపాదనలు : ఎమ్మెల్యే

వీరవాసరం: వీరవాసరంలో తాగునీటి సమస్యపరిష్కా రానికి రూ 20 కోట్లతో ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అదేవిధంగా డ్రెయినేజీ సమస్యను పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గురువారం వీరవాసరం పంచాయతీ నూతన భవ నాన్ని ఎంఎల్‌ఏ ప్రారంభించారు. సర్పంచ్ పీతల విక్టోరియా మహారాణి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ప్రసంగిం చారు. మండల కేంద్రమైన వీరవాసరం నియోజక వర్గ కేంద్రం అయ్యే అవకాశాలు ఉన్నందున పంచాయతీ భవా నాన్ని జిప్లస్ టూగా నిర్మించేలా ప్రతిపాదనలు చేసామని ఆమేరకు రూ.57 లక్షలతో పంచాయతీకి నూతన భవనం సమకూరిందన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాలి

వీరవాసరం: ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలల బలో పేతానికి కష్టించి పనిచేయాలని, ఉపాధ్యాయుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకునేలా పనిచేయాలని యూటీ ఎఫ్ సీనియర్ నాయకుడు జివివి రామానుజరావు అన్నారు. గురువారం ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) అవత రణ దినోత్సవాన్ని వీరవాసరంకార్యాలయంలో నిర్వహించారు. యుటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు నాయకులు దేవిరెడ్డి పుల్లారావు, మరడాని దుర్గారావు,నాగముసేశ్వరావు, వీరవల్లి భాస్కరావు, కె శ్రీదేవి, సూర్యచంద్రరావు, నర్సింహరాజు, అప్పారావు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు

వీరవాసరం : 2017-18 స్వయం ఉపాధిసోపానంలో రుణం కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు, లబ్ధిదారుల ఎంపిక నిర్వహిస్తున్నారని ఎంపీడీవో జగదాంబ గురువారం తెలియచేశారు. ఆగస్టు 16 నుంచి 29 వరకూ దరఖాస్తుదారులకు బ్యాంకులవారీగా ఇంటర్వ్యూలు నిర్వహి స్తారన్నారు.దరఖాస్తుదారుల హాజరును బయోమెట్రిక్ ద్వా రా తీసుకుంటారని విధిగా దరఖాస్తుదారులు బయోమెట్రిక్ హాజరు కావాలన్నారు.

చేపనారు రిజర్వాయర్లకు తరలింపు

వీరవాసరం: మండలంలోని తలతాడితిప్ప గ్రామంలోని చెరువుల్లో మత్స్యశాఖ వేసిన ఫింగర్‌లింగ్స్ (చేపనారు) ను రిజర్వాయర్లలో పెంచేందుకు ఇక్కడ నుంచి తరలించారు. ఈ చెరువుల్లో 25 మిల్లీ మీటర్ నుంచి 70 మిల్లీ మీటర్ వరకు సైజ్ పెరిగిలే మత్స్యశాఖ కేంద్రాన్ని నిర్వహించింది. 1.40 కోట్ల ఫింగర్‌లింగ్స్‌ను ఈ చెరువుల్లో నిలవచేశారు. గురువారం వీటిని పట్టి మరింత సైజు పెరిగే వరకూ రిజర్వా యర్లలో వేయటానికి పట్టుబడి చేశారు. వీటిని ఎర్రకాలువ రిజర్వాయర్లలోను,మేజర్ ఇరిగేషన్ చెరువుల్లోను వేసేందుకు తీసుకువెలుతున్నామని మత్స్యశాఖ ఉపసంచాలకుడు షణీప్ర కాష్ తెలిపారు. సహకారసంఘాలు, ఎస్సీబీసీ ఏరియాలోని మేజర్ ఇరిగేషన్ చెరువుల్లోను ఈ చేపనారును 70 మిల్లీమీ టర్ పెరిగేలా చర్యలు తీసుకుంటానని ప్రస్తుతం ఆరులక్షల చేపనారును 25ఎంఎం సైజు తీసుకువెళుతున్నారని చెప్పారు. ద్వారకతిరుమల ఎఫ్‌డీవోలు అప్పలరాజు, వెంకటేశ్వర్రావు, ఎంపీఈఏ నాగేశ్వర్రావు, మంగతాయారు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు నిత్యాన్నదాన పథకం ప్రారంభం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న దేవస్థానం సమీపంలో ఒక కోటి 30 లక్షల రూపాయలతో శ్రీ వేంకటేశ్వర బ్రాహ్మణ కల్యాణ మండప నిర్మాణం పూర్తయింది. ఈ కల్యాణ మండపంలో ప్రతి రోజూ అన్నదానం చేయడానికి గురువారం నుంచి అన్నదాన పథకాన్ని ట్రస్టు చైర్మన్ వెంపరాల నారాయణ మూర్తి ప్రారంభించారు. ప్రతి రోజూ కల్యాణమండపంలో బ్రాహ్మణులకు నిత్యాన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఒరివేటి సుబ్రహ్మణ్యం, పెండ్యాల ఆత్మారామ, లక్ష్మీనారాయణ శాస్త్రి, భమిడిపాటి రవిభాస్కర శర్మ తదితరులు పాల్గొన్నారు.

గురు బోధ



విద్యార్థులకు యోగా, క్రీడలు తప్పనిసరి చేయాలి

మాధవరపు నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు, దేవరపల్లి

"విద్యార్థులు చదువుతో పాటు ప్రాథమిక స్థాయి నుంచి యోగ, క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి. దీని వల్ల ఒక లక్ష్యం వైపు పయనించగల్గే శక్తి విద్యార్థులకు అలవడుతుంది. తద్వారా చదువులపై కూడా పట్టు సాధించి ప్రతిభావంతులైన విద్యార్థులుగా రూపొందుతారు. ప్రభుత్వం క్రీడలు, యోగాను ప్రాథమిక స్థాయి నుంచి తప్పనిసరిగా నేర్పించే విధంగా ఏర్పాట్లు చేయాలి."

● దేవరపల్లి



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	6.00	14.00
50 కేజీల బస్తా..		
	300	700

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

వెంకటేశ్వర	గౌతమనంద
త్రినాథ్	ఫిదా
రామనాథ్	గౌతమనంద

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	గౌతమనంద

అనంతపల్లి :

అన్నపూర్ణ	గౌతమనంద

ఏ నిమిషానికి.. ఏమి జరుగునో?

- శిథిలావస్థకు చేరిన నల్లజర్ల ప్రభుత్వ ఆస్పత్రి
- మందులిచ్చే గది మరీ అధ్వానం
- ఆందోళనలో రోగులు



ఫార్మశీ గదిలో ఇలా...

నల్లజర్ల: నిత్యం రోగులతో రద్దీగా ఉండే నల్లజర్ల ప్రభుత్వ ఆస్పత్రి ప్రస్తుతం ప్రమాదపు అంచుల్లో ఉంది. మండలంలో వరుసగా కురుస్తున్న వర్షలకు ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ఆసుపత్రి గోడలు మరింత పగుళ్ళు ఇచ్చాయి. ప్రధానంగా మందులు ఇచ్చే గది పడమర గోడ కూలి పోయే ప్రమాదం ఉంది. అదే గదిలో నిత్యం ప్రజలు మందులు తీసుకోవడానికి క్యూలో ఉంటారు. సంవత్సర కాలంగా ఆసుపత్రి గోడలు పగుళ్ళు ఇచ్చాయని పదే పదే చెబుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. ప్రజలకు ఇచ్చే మందులకు మరింత భద్రత కల్పించవలసిన అధికారులు వర్షం పడే గదిలోనే వదిలి వెళ్ళుతున్నారు. గోడ పగుళ్ళు నుంచి క్రిమి కీటకాలు గదిలోకి చేరే ప్రమాదం ఉంది. మందులు దాచుకోవడానికి సరియైన ప్రదేశం లేక ఫార్మశిస్టులు ఆ గదినే ఉపయోగిస్తున్నారు. రోగాలను నయం చేసుకునేందుకు వచ్చిన ప్రజలకు ఏ ప్రమాదం జరగకముందే ప్రభుత్వం మేల్కొనాలని ప్రజలు కోరుతున్నారు.



ఆస్పత్రిలో గోడలు ఇలా...

మరమ్మతులు చేయిస్తాం : కె. కోటేశ్వరి డీఎం అండ్ హెచ్‌వో

జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రి మరమ్మతుల కోసం రూ. 20 లక్షలు నిధులు కేటాయించడం జరిగింది. నల్లజర్ల ఆసుప్రతికి సంబంధించిన ప్రతిపాదనలు డాక్టర్ నుండి తీసుకుంటాం. జిల్లాల వారిగా అత్యవసరం ప్రాతిపదికన మరమ్మత్తులు చేయిస్తాం.

ప్రతిపాదనలు పంపాం : డాక్టర్ జి. సుధీర్‌కుమార్

ఫార్మశీ గది శిథిలావస్థలో ఉందని, మరమ్మతుల కోసం గత ఏడాది నుంచి ప్రతిపాదనలు పెడుతూనే ఉన్నాం. ఫార్మశీ గది మరమ్మతుల కోసం రూ. 25 వేల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నాం.



ద్వారకాతిరుమల పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం



నల్లజర్లలో యూటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ద్వారకాతిరుమల: పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని విశ్రాంత ఎంఇవో పి.వెంకట్రావు అన్నారు. యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో గురువారం పతాకావిష్కరణ గావించారు. యూటీఎఫ్ అధ్యక్షుడు దేవానందరావు మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు సమాంతరంగా ఉండాలని అన్నారు. జిల్లా కార్యదర్శి సిహెచ్ జగన్మోహనరావు మాట్లాడుతూ యూటీఎఫ్ లక్షకు పైబడి సభ్యత్వాలతో అభివృద్ధి చెందిందని అన్నారు. మహనీయుల త్యాగ ఫలితాలే యూటిఎఫ్ ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ముత్యాలరావు, నాగయ్య, జాక్సన్, మహాలక్ష్మి, రాంబాబు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్లలో...

నల్లజర్ల: గురువారం నల్లజర్ల సెంటర్‌లో యూటీఎఫ్ జెండాను మండల గౌరవ అధ్యక్షులు ప్రత్తిపాటి మురళీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ఐవీ సత్యం మాట్లాడుతూ యూటీఎఫ్ 44 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. అనేక ఉద్యమాలతో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తున్న ఏకైన ఉపాధ్యాయ సంస్థ యూటీఎఫ్ అన్నారు. అలుపెరగని ఉద్యమస్ఫూర్తితో నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలకే పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ మనోహర్‌కుమార్, బి కిషోర్, వై. సాయిబాబు, కే జెడివి ప్రసాద్, ఆనందరావు, పి. శ్రీను, రవి ప్రసాద్, నాగలక్ష్మి, రాంబాబు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఎంబీబీయస్ విద్యార్థికి ఆర్థిక సాయం

నల్లజర్ల: ఆవపాడు గ్రామానికి చెందిన ఎంబీబీయస్ విద్యారి పెరికిల లీలా ధనకొండకు నల్లజర్ల ఏకేఆర్‌జీ సంస్దల చైర్మన్ చావా రామకృష్ణ కళాశాల తరుపున రూ72వేలు, మండల మానవత సంస్థ నుంచి రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు. నల్లజర్ల ఏకేఆర్‌జీ కళాశాలలో చదివిన ధనకొండకు ఎంబీబీయస్ సీట్ వచ్చింది. విద్యార్ది తండ్రి సోమేశ్వరరావు తాపీమేస్త్రీ కావడంలో మండలంలో ఉన్న దాతలు ధన కొండ చదువుకు అర్దికంగా సహయం చేస్తున్నారు. ఎంబీబీయస్ ఫీజులు తానే భారిస్తానని చావా రామకృష్ణ పేర్కొన్నారు.హస్టల్ ఫీజులకు దాతల సహకారం అవసరం ఉందన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

నల్లజర్ల: నల్లజర్ల ఏకేఆర్‌జీ హైస్కూల్‌లో గురువారం చిన్నారులు స్వాతంత్ర్య సమర యోధులు వస్త్రధారణతో లఘు నాటికలు వేశారు. అనాడు దేశ కీర్తి ప్రతిష్టలు, నాయకులు చేసిన పోరాట ప్రతిభను నాటికల ద్వారా వివరించారు. స్కూల్ చైర్మన్ చావా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి చిన్నారి భారతీయ సంస్కృతి సాంప్రదాయలను, స్వాతంత్ర్య యోధులు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వివిధ వేషధారణల్లో చిన్నారులు

విద్యాసంస్థలను మూసివేయించిన ఎస్‌ఎఫ్ఐ

దేవరపల్లి: తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గురువారం దేవరపల్లిలో ఎస్ఎఫ్ఐ నాయకులు బంద్ నిర్వహించారు. డిగ్రీ కళాశాల, ఇతర విద్యాలయాలను మూయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకుడు ఎం. హేమంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఉపకార వేతనాలు సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ ఫీజులు ఎక్కువగా ఉండటం, బయోమెట్రిక్ వల్ల పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెనుకబడి వర్గాల వారికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందకపోవడం వల్ల చదువులో వెనుక బడుతున్నారన్నారు. అధికారులు స్పందించి డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. సిహెచ్.నాగరాజు, సుబ్రహ్మణ్యం, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ

ద్వారకాతిరుమల: కృషి విజ్ఞాన కేంద్రం (ఉండి) జాతీయ ఆహార భద్రతా మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో సామూహిక ప్రదర్శనా క్షేత్రాల సందర్శన కార్యక్రమం వ్యవసాయాధికారులు గురువారం నిర్వహించారు. పెసరపంటకు సంబంధించి పెసర విత్తనాలు, విత్తనశుద్ధి, కలుపు మందులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంవి కృష్ణాజీ, పి.సుధాజాకోబ్‌లు రైతులకు సాగుపై పలు మెళకువలను తెలియజేశారు. కార్యక్రమంలో భీమడోలు ఏడీఏ కె.జయదేవరాజన్, వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్, రైతులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిందితుడు

దేవరపల్లి: ఎర్నగూడెం గ్రామంలోని ఒక ఇంట్లో చోరీకి ప్రయత్నించిన యువకుడిని పట్టుకొని తమకు అప్పగించినట్లు దేవరపల్లి ఎస్ఐ పి.వాసు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

12, 13 తేదీల్లో ప్రత్యేక పూజలు

దేవరపల్లి: తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార మండలి ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ధర్మప్రచారక్ గుల్లం రాజు తెలిపారు. దేవరపల్లి రాధాకృష్ణ మందిరం వద్ద ఎర్నగూడెం, దళితవాడకు సమీపంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ద్వారకాతిరుమల: మండలంలోని ద్వారకాతిరుమల, దొరసానిపాడు, సిహెచ్ పోతేపల్లి దేవినేనివారిగూడెం గ్రామాల్లో సాయిబాబా దేవాలయాల్లో గురువారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. సాయి భక్తులు అధిక సంఖ్యలో సాయిబాబాను దర్శించుకుని తరించారు.



కన్నుల పండువగా ఆంజనేయుడి కల్యాణం

జంగారెడ్డిగూడెం : మద్ది ఆంజనేయస్వామి జన్మ నక్షత్రమైన పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా గురువారం సువర్చలా హనుమత్ కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో కల్యాణ మహోత్సవాల్లో పాల్గొని విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో పెన్మెత్స విశ్వనాథరాజు, ఆలయ చైర్మన్ యిందుకూరి రంగరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఆగని ప్లాస్టిక్ వినియోగం..!

బహిరంగంగా సాగుతోన్న అమ్మకాలు

నిషేధం అమలు పత్రాలకే పరిమితం

కన్నెత్తి చూడని అధికార గణం

ప్లాస్టిక్ కవర్ల నిషేధం కేవలం ప్రకటనలకే పరిమితం.. పట్టణంలో కనిపిస్తోన్న దృశ్యాలే ఇందుకు నిదర్శనమని పలువురు వాపోతున్నారు. పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం బహిరంగంగా జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు, ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి పెను ముప్పు అని, సుమారు 50 సంవత్సరాల తరువాత గుర్తించిన ప్రభుత్వం ప్లాస్టిక్‌పై నిషేధం విధించింది. కాని, నిషేధాన్ని అమలు చేయడానికి మాత్రం వెనకడుగు వేస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. మొదట్లో స్వచ్ఛంద సంస్థలు సైతం భారీగా ప్రచారం చేసి వదిలేశారని గుసగుసలు వినబడుతున్నాయి.

● పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్వ కాలంలో పెద్దలు బయటకు వెళ్తే గుడ్డ సంచులను ఉపయోగించే వారు. మారుతున్న కాలంతో పాటు ప్లాస్టిక్ వంటి పెనుభూతాలు వాడుకలోకి వచ్చాయి. మొదట్లో కేంద్ర ప్రభుత్వం 40 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్‌ను వినియోగించవద్దని చెప్పినప్పటికీ, తరువాత దానిని 50కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ వినియోగం ఆగలేదనే పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్రీ పాయింట్‌లు మొదలుకొని ఫ్యాన్సీ, కూరగాయల షాపులు ఇలా చిరు వ్యాపారాల దుకాణాల్లో ప్లాస్టిక్‌ను బహిరంగంగా వినియోగిస్తున్నారు. చివరికి టీ సెంటర్లో కూడా టీ పార్శిల్‌కు ప్లాస్టిక్ కవర్‌నే వినియోగిస్తున్నారు. వేడిగా ఉండే టీ కొంత ప్లాస్టిక్‌ను కరిగిస్తుంది. అది తాగడం వల్ల ఆరోగ్యానికి తూట్లు పడతాయని వైద్యులు సైతం హెచ్చరిస్తున్నారు. ప్రమాదకరం అని తెలిసినా అధికారుల చర్యలు లేకపోవడం గమనార్హం.

- జంగారెడ్డిగూడెం టౌన్





ప్లాస్టిక్ కనిపిస్తే చర్యలు తప్పవ్

- సీహెచ్.వెంకటేశ్వరరావు, నగర పంచాయతీ కమిషనర్

దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగం కనబడితే భారీ జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యా సంస్థల్లో సంబంధిత అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగించకుండా ప్రజలు సహకరించాలి.

● జరిమానా : మొదటి సారి రూ.5వేలు.. రెండో సారి రూ.10వేలు

ప్లాస్టిక్ కవర్లు, గ్లాసుల వినియోగాన్ని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం 2002వ సంవత్సరంలో ఉత్తర్వులు జారీ చేసింది. ప్లాస్టిక్ వాడుతూ పట్టుబడితే మొదటి సారి రూ.5 వేలు, రెండోసారి రూ.10 వేలు, మూడో సారి రూ.25 వేలు జరిమానాలు విధించాలి. కాని, పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో, డ్రెయిన్‌లలో, డంపింగ్ యార్డుల్లో అధిక శాతం వాడి పడేసిన ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు కనబడుతున్నాయని పలువురు వాపోతున్నారు. సెలైన్ బాటిల్స్, సిరంజిలు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు బాహాటంగా కనబడుతున్నా అధికారుల మౌనం పలు విమర్శలకు దారితీస్తోంది. ఇకనైనా ఉన్నతాధికారులు శ్రద్ధ చూపి ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని పలువురు కోరుతున్నారు.

గురు బోధ



లక్ష్యంతో చదవాలి

నరసింహారావు,
విశాంత్ర ఉపాధ్యాయుడు, జంగారెడ్డిగూడెం

విద్యార్థి లక్ష్యం ఎంచుకున్నాకే ప్రయాణం మొదలు పెట్టాలి. గమ్యం లేని ప్రయాణం శూన్యం. సిలబస్ మొత్తం చదవడం ఒక్కటే ముఖ్యం కాదు. గుర్తుంచుకునేలా పద్ధతి ప్రకారం షెడ్యూల్ ఏర్పాటు చేసుకుని చదవడం అలవాటు చేసుకోవాలి. విద్యార్థి శారీరికంగా, మానసికంగా దృఢంగా ఉండాలి. ఆధునిక పరికరాలకు బానిస అవ్వకుండా అవసరం మేరకు ఉపయోగించుకోవాలి. వేసవి సెలవుల్లో ప్రతీ విద్యార్థి ఒక మొక్కను నాటండి. అలాగే సెలవుల్లో కరెంట్ ఎఫైర్స్ పై దృష్టి పెట్టండి.

● **జంగారెడ్డిగూడెం టౌన్**

ప్రభుత్వ విద్యపై సర్కారు నిర్లక్ష్యం

విద్యార్థి సంఘాల నాయకుల ధ్వజం

జంగారెడ్డిగూడెం : రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ అభివృద్ధికి బీహార్ లాంటి రాష్ట్రం పోటీ పడుతుంటే మన రాష్ట్రం మాత్రం చదువును వ్యాపారంగా మార్చిందని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.భూషణం, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు ప్రసాద్, రాజు విమర్శించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ విద్యా సంఘాల పిలుపులో భాగంగా గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాలయాలు పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ప్రభుత్వ చదువును ప్రభుత్వమే నట్టేట ముంచుతుందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని ఇంటికో ఉద్యోగమిస్తామని చెప్పి మూడు సంవత్సరాల్లో ఎటువంటి చర్యలు లేకపోగా వ్యవస్థనే నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశంలో జాతీయ సగటు అక్షరాస్యత 74 శాతం ఉంటే మన రాష్ట్రంలో మాత్రం నేటికీ 64 శాతం మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేయవలసిన పాలకులు దానికి విరుద్ధంగా నిర్ణయాలు చేస్తున్నారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చట్టం చేయాలని విద్యార్థులు, తల్లితండ్రులు డిమాండ్ చేస్తున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా చదువును అంగడి సరుకుగా మార్చిందన్నారు. ఇకనైనా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస అవసరాలైన తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ, శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల మృతిపై విచారణ నిర్వహించాలన్నారు. యాజమాన్యాలు ర్యాంకుల కోసం పెట్టే వేధింపులు భరించలేక బలన్మరణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కళాశాలలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కళాశాలల్లో నీరజారెడ్డి కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న 14యూనివర్శిటీలకు ఒక్కొక్క యూనివర్శిటీకి రూ.100 కోట్లు ఇవ్వాలన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను ప్రభుత్వమే అందించి మెస్, కాస్మోటిక్ చార్జీలను, పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు కె.సాయి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు ధర్నా చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ.భూషణం

యూటీఎఫ్ పతాకావిష్కరణ

జంగారెడ్డిగూడెం టౌన్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయం వద్ద సంఘ పతాకాన్ని జిల్లా కార్యదర్శి ఎంవి. శ్యాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆర్.లక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ హక్కుల కోసం పోరాడుతూ మరింత బాధ్యతతో పని చేయాలన్నారు. అలాగే మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అధ్యయనం, సామాజిక స్పృహ కలిగి ఉండాన్నారు. కార్యక్రమంలో అల్లాడి రాజు, ఎం.మురళీ మోహన్ పాల్గొన్నారు.

'వారధి' ఆధ్వర్యంలో విద్యార్థులకు సాయం

జంగారెడ్డిగూడెం టౌన్ : వారధి ట్రస్టు ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు గురువారం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వలవల తాతాజీ మాట్లాడుతూ నోవా కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న తోరం విజయలక్ష్మికి సిరివెళ్ళ శివగుప్త, లక్ష్మి దంపతులు, రూ.3 వేలు, వసుధ పౌండేషన్ ద్వారా రూ.3 వేలు అందజేశారన్నారు. గర్నమెంట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న షేక్ పరహీమ్‌కు మాధవరెడ్డి, యమసాని శ్రీనివాసరెడ్డి, పి.ప్రసాద్‌లు రూ.6వేలు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. అలాగే ప్రతిభ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న నిహారిక దేవికి సిరివెళ్ళ గుప్త, లక్ష్మి దంపతులు రూ.3 వేలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో నంబూరి శిరీష, బసవరాజు వేణు, షేక్ జానీ, నాగసూరి బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల్లోకి 10 అడుగుల కొండ చిలువ

కుక్కునూరు : కుక్కునూరు ఆంధ్రాబ్యాంకు సెంటర్ సమీపంలో 10 అడుగుల పొడవున్న కొండ చిలువ జనావాసాల్లోకి రావడంతో స్థానికుల చేతిలో హతమైంది. గురువారం రాత్రి 9గంటల సమయంలో గురజాల నాగేశ్వరరావు అనే రైతు ఇంటి పెరట్లో కొండచిలువ కనిపించింది. పంది కొక్కును మింగుతున్న కొండ చిలువను చూసి భయాందోళనకు గురయ్యారు. దీంతో స్థానికులు కూడా అక్కడికి చేరుకోవడంతో కొండచిలువను కర్ర, గొడ్డలితో కొట్టి చంపారు. కాగా జనావాసాల్లోకి కొండచిలువ రావడం చర్చనీయాంశమైంది. సమీప అటవీ ప్రాంతం నుంచి కొండ చిలువ వచ్చి ఉండవచ్చునని స్థానికులు చెబుతున్నారు.



హతమైన కొండచిలువ



గురు బోధ



సామర్థ్యానికి అనుగుణంగా
విద్యాబోధన ఉండాలి

జీ.జయబాబు, ఉపాధ్యాయుడు, తాళ్ళపూడి

విద్యార్థి సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బోధించినపుడే గరుబోధ సఫలీకృతమవుతుంది. ఉపాధ్యాయుల బోధనను సమయానుకూలంగా మార్చుకుని విద్య నేర్పించగలగాలి. పాఠ్యాంశాలతో పాటుగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తుల జీవితాశయాలను విద్యార్థులకు వివరిస్తుండాలి. విద్యను విద్యార్థి అనుసరిస్తున్నాడో లేదో గమనిస్తుండాలి. పాఠశాలలో చెప్పే పాఠాలను, వారి దైనందిన అలవాట్లను తల్లిదండ్రులకు తెలియజేసే విధంగా డైరీ రాయడం విద్యార్థులకు అలవాటు చేయాలి. ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలి. సమావేశంలో ఉపాధ్యాయుల ప్రశ్నలకు తమ పిల్లలు ఎంత వరకు జవాబులిస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలి. చదువులపై పూర్తి అవగాహన కల్పించాలి. అప్పుడే ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది.

● తాళ్ళపూడి

ఆర్టీసీ సమాచారం..

- ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
- ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

సినిమా గైడ్

కొవ్వూరు :

గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి

చాగల్లు :

వెంకటకృష్ణ	నక్షత్రం
వెంకట్రామా	నేనే రాజు నేనే మంత్రి



ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాళ్లు పైకి లేచి ప్రమాదకరంగా మారిన రహదారి

ఈ రోడ్డును పట్టించుకోండి సార్..!

కొవ్వూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద రహదారి ప్రమాదకరంగా మారింది. మెయిన్ రోడ్డు నుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లే రహదారిలో రాళ్లుపైకి లేచి గుంతలు పడ్డాయి. బస్టాండ్ లోపలికి వెళ్లి బయటకు వచ్చే మార్గాలు వద్ద రాళ్లుపైకి లేచి ఉండడంతో బస్సులు రాకపోకలు సాగించే సమయాల్లో టైర్ల క్రింద రాళ్లు పడి పైకి లేచి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఒకపక్క మునిసిపల్ కార్యాలయం, మరొక పక్క ఆర్టీసీ డిపో.. కూత వేటు దూరంలో మంత్రి నివాసం ఉన్నప్పటికి రహదారి మరమ్మతుల విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సమస్య పరిష్కారానికి కృషి చేయలని కోరుతున్నారు.

- కొవ్వూరు టౌన్



'కార్పొరేట్'కు సర్కారు దాసోహం

పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పి.కన్నయ్య

ఇకనైనా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

కొవ్వూరు : కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యనందించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీకి దోసోహం పలుకుతున్నదని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పి.కన్నయ్య అన్నారు. విద్యా సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పి.కన్నయ్య మాట్లాడుతూ గడచిన మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రంలో 8 వేల పాఠశాలల్లో గురుకులాల పేరుతో 3 వేల 656 సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఎత్తివేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రా యూనివర్శిటీ, నాగార్జున, వెంకటేశ్వర, నన్నయ్య యూనివర్శిటీల అభివృద్ధికి ఏ మాత్రం సహకరించడం లేదన్నారు. జిల్లాలో అనేక గుర్తింపు లేని పాఠశాలలు నడుపుతున్నప్పటికి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. పాఠశాలలు వసతి గృహాల మూసివేతలను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో చినబాబు, రమేష్, వంశీ, సాయివర్ధన్, భాను, పార్దు, మనోహర్, మోహన్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ హైస్కూల్ వద్ద నిరసన తెలియజేస్తున్న నాయకులు

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో.. ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెన్స్ స్కూల్ యాక్ట్ 2017ను తీసుకువచ్చి ప్రభుత్వం పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి ఆర్.మోహన్ అన్నారు. కొవ్వూరు డివిజన్ కార్యదర్శి ఎస్‌ఎఫ్‌ఐ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొవ్వూరు పట్టణంతో పాటు చాగల్లు, తాళ్లపూడి మండలంలో మండల కార్యదర్శి మనోజ్ ఆధ్వర్యంలో తాళ్లపూడి మండలంలో మండల అధ్యక్షుడు సాయి తేజ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ జీవో నెంబర్ 14 ను రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 900 వసతి గృహాలు మూసి వేసిందని, వెంటనే తెరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ బాలు, యు.పార్ధసారథి, రామకృష్ణ, సాయితేజ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కొవ్వూరులో తక్షణం ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎన్ఎస్‌వీ మహర్షి డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ, బాలురున్నత పాఠశాల వద్ద విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యను నీరుకారుస్తున్నాయన్నారు. పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు. మధ్యాహ్న భోజన పథకం, కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.

ఘనంగా సుబ్బరాయ చౌదరి జన్మదిన వేడుకలు

కొవ్వూరు టౌన్ : రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గురువారం చౌదరి నివాసంలో నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.మంత్రి కెఎస్.జవహర్, మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి, గీతా ముళ్లపూడి దంత వైద్యశాల డాక్టర్ ముళ్లపూడి రాజేంద్రప్రసాద్, యనమదల సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం : మంత్రి

సుబ్బరాయచౌదరి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మొక్కలు పంపిణీ చేశారు. మంత్రి జవహర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలు, నాయకులకు మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ కుటుంబంలో జరిగే వివిధ పండుగలను ఎంతో ఆడంబరంగా జరుపుకోవడంతోపాటు కుటుంబ సభ్యులు పేరు మీద ప్రతీ ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించే బాధ్యత చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చౌదరి రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. రాధారాణి, తదితరులు పాల్గొన్నారు.



చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి జవహర్

శివలింగానికి కొవ్వూరులో పూజలు

కొవ్వూరు టౌన్ : నల్లజర్ల మండలం పోతవరం సమీపంలోని నామ శింగవరంలో నందీసమేత శివలింగాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ చేస్తున్నట్టు కొవ్వూరు పట్టణానికి చెందిన శివ భక్తుడు అనపర్తి శివ రామకృష్ణ తెలిపారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా నుంచి నల్లజర్లకు తీసుకెళుతున్న విగ్రహాలకు కొవ్వూరులో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబంలో పుట్టినప్పటికి చిన్నతనం నుంచి శివుడిపై న మ్మకంతో శివ చరిత్రపై నాలుగు సినిమాలు తీశానన్నారు. అవి కమర్షియల్‌గా హిట్ కాక పోయినప్పటికి ఆధ్యాత్మికంగా ప్రజలకు చేరువయ్యాయన్నారు. నేడు నల్లజర్ల మండలం పోతవరం గ్రామ సమీపంలో నామశింగవరంలో ఆలయం నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ముప్పరాజు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఆశీష్‌లాల్

నంద్యాలలో మంత్రి తనయుడి ప్రచారం

కొవ్వూరు : నంద్యాల నియోజకవర్గంలో ఉప ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వెళ్లిన టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, మంత్రి జవహర్ తనయుడు కొత్తపల్లి ఆశీష్‌లాల్ నంద్యాల టీడీపీ కార్యాలయంలో వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డితో సమావేశమయ్యారు. ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను వివరించారు. ఈ సందర్భంగా నంద్యాల 1,35 వార్డులలో యూత్ సభ్యులతో కలిపి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నంద్యాల నియోజకవర్గంలో భూమా కుటుంబం పై స్థానిక ప్రజలకు అపారమైన గౌరవం ఉందని ఆ కుటుంబం చూపిస్తున్న అభిమానమే నేడు విజయానికి దోహదపడుతుందన్నారు.

గౌడీయ మఠంలో రాధాకృష్ణుల డోలోత్సవం

కొవ్వూరు టౌన్ : కొవ్వూరు లాంచీలు రేవు వద్ద ఉన్న శ్రీరామానంద గౌడీయ మఠంలో రాధాకృష్ణుల డోలోత్సవం శ్రీకృష్ణ జయంతి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతీ రోజూ ఉదయం నుంచి రాధాకృష్ణులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నారు. గౌడీయ మఠంలోని ఆలయాలను విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు. గురువారం సాయంత్రం మల్లాది విరూపాక్ష శాస్త్రిచే భజన, గోవర్ధన శ్రీనివాస మూర్తిచే 6, 7 నంద వివరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 15న శ్రీ కృష్ణ జయంతి, 16న నంద మహారాజ్‌ల ఆనంద మహోత్సవం నిర్వహిస్తున్నట్టు మతాధిపతి శ్రీమద్భక్తి సుధీర దామోదర మహరాజ్ తెలిపారు.



అలంకరణలో రాధాకృష్ణులు



చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

చేసిన సేవలతోనే గుర్తింపు : ఎంపీపీ

చాగల్లు : విధి నిర్వహణలో మనం చేసిన సేవలే మనకు గుర్తింపు, గౌరవాన్నిస్తాయని ఎంపీపీ కోడూరి రమామణి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీ అయిన 17 మంది ఉపాధ్యాయులను ఘంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సుమారు వెయ్యి మంది విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వస్తున్నారంటే తల్లిదండ్రుల్లో ఉన్న నమ్మకాన్ని అర్థం చేసుకోవాలన్నారు. అదే విశ్వాసం కొనసాగేలా కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు పి.అనిల్‌కుమార్, టీడీపీ నాయకుడు కోడూరి ప్రసాద్, ఉపాధ్యాయులు పి.సత్యనారాయణ, చిక్కాల సతీష్‌కు మార్, డిధర్మరాజు, ఎస్‌కే. రషీదా, లయన్స్ క్లబ్ కార్యదర్శి కోడి సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.



వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బంద్ చేయించడంతో బయటకు వెళుతున్న విద్యార్థులు

ఫీజుల దోపిడీని అరికట్టాలి

తాళ్ళపూడి : కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ సంఘ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా సంఘాల పిలుపు మేరకు గురువారం ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలను సంఘ సభ్యులు మూయించారు. వ్యాపార దృక్పథంతో నిర్వహించే విశ్వ విద్యాలయాలను వ్యతిరేకించాలన్నారు. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వం ఇచ్చిన ఉచిత విద్యను అమలు చేయాలన్నారు. నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో ప్రైవేటు పాఠశాలలను మూయించారు. ప్రభుత్వ పాఠశాలలు పాక్షికంగా బంద్‌ను పాటించి యధావిధిగా తరగతులను నిర్వహించారు.



బాధితురాలికి ఆర్థికసాయం అందజేస్తున్న మానవత సంస్థ సభ్యులు

బాధితులకు ‘మానవత’ ఆర్థిక సాయం

వేగేశ్వరపురం(తాళ్ళపూడి) : మానవ సేవే మాధవ సేవే లక్ష్యంగా ఆవిర్భవించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆపదలో ఉన్నవారికి చేయూతనిస్తుందని అధ్యక్షుడు చెరకు ఆంజనేయులు అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇటీవల భర్త మృతి చెందడంతో ఇద్దరు పిల్లలతో భార్య పెట్టా సత్యవతికి ఆదరణ కరువైంది. సంస్థ బాధితురాలి సమస్యను గుర్తించి రూ.3,500 నగదును ఆర్థిక సాయంగా అందజేసింది. మరొక ముగ్గురు దాతలు రూ.1500 బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు వీరమల్లు సూర్యనారాయణ, డైరెక్టరు గోకవరపు బాబులు, ట్రెజరర్ వి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

తుప్పలతో ఇబ్బందులు

ఉండ్రాజవరం : ఉండ్రాజవరం నుంచి తణుకు వెళ్లే ఆర్ అండ్‌బీ రోడ్డు ఇరుపక్కలా తుప్పలు పెరిగి పోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఉండ్రాజవరం హైస్కూలు నుంచి మండల పరిధిలోని పాలంగి గ్రామం వరకు రోడ్డు ఇరుపక్కలా తుప్పలు పెరిగిపోవడంతో రోడ్డు మార్జిన్ కనిపించడం లేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో వాహనాలు నుంచి తప్పుకోవడానికి తుప్పల వలన ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కొన్నిసార్లు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. ఈ రహదారి గుండా నిత్యం పంగిడి, రాజమండ్రి నుంచి వచ్చే క్వారీ లారీలతోపాటు తీపర్రు, పందలపర్రు, కొవ్వూరు గ్రామాల నుంచి ఇసుక లారీలు ఎక్కువగా వెళుతుంటాయి. తుప్పల వలన రోడ్డు మార్జిన్ కనపడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుకు ఇరుపక్కలా ఉన్న తుప్పలు తొలగిస్తే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని వాహనదారులు కోరుతున్నారు.



ఉండ్రాజవరం నుంచి తణుకు వెళ్లే ఆర్‌అండ్‌బీరోడ్డు పక్కల పెరిగిన తుప్పలు

ఘనంగా ఉదయ భాస్కరరావు జయంతి

కొవ్వూరు : ఉలుసు ఉదయభాస్కరరావు సుదీర్ఘ కాలం పాత్రికేయుడిగా పని చేసి అందరి అభిమానం సంపాదించుకుని మంచి వ్యక్తిగా గుర్తింపు పొందారని యువరాజ్ సంస్థల అధినేత ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు దుద్దుపూడి రామచంద్రరావు అన్నారు. గురువారం లాయర్స్ కాలనీలో ఉదయభాస్కరరావు 65వ జయంతిని కుటుంబ సభ్యులు, ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గంధం బాబ్జి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రామచంద్రరావు మాట్లాడుతూ ఉదయ భాస్కరరావు సేవలను కొనియాడారు. ప్రముఖ న్యాయవాది వేపుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ భాస్కరరావు కళా రంగంలో కూడా తన ప్రతిభను కనబరిచారన్నారు. ఈ సందర్భంగా బాస్కరరావు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన గౌరవ పురస్కారాన్ని సీనియర్ పాత్రికేయుడు పొన్నాడ సుబ్రహ్మణ్యంకు దుద్దుపూడి రామచంద్రరావు అందజేశారు. కార్యక్రమంలో నాదెళ్లరాము, ఆకుల శ్రీనివాస్, కె.దేవదాసు, శ్రీరంగం సత్యప్రసాద్, కుప్పాల సురేష్, పి.రవికుమార్, సింగులూరి వీరభద్రరావు, ఉలుసు నాగేశ్వరరావు, ప్రసాద్, ఉలుసు సుధాకర్, వై.యర్రన్న పాల్గొన్నారు.



ఉదయభాస్కరరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

ఉపాధ్యాయులకు సత్కారం

ఉండ్రాజవరం : తాడిపర్రు హైస్కూలులో బదిలీ అయిన ఉపాధ్యాయులకు గురువారం అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ కరుటూరి కృష్ణవేణి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారని, ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేస్తే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆమె అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదే విధంగా సూర్యారావుపాలెం హైస్కూల్‌లో ఇటీవల బదిలీ అయిన నలుగురు ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో మండల ఉపా .ధ్యక్షురాలు ఆచంట వీర వెంకటలక్ష్మి, సర్పంచ్ నందిన సత్యనిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తాడిపర్రులో రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వైసీపీ నాయకులు రాజీవ్‌కృష్ణ

రామకృష్ణ మరణం పార్టీకి తీరనిలోటు

ఉండ్రాజవరం : తాడిపర్రు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నిడదవోలు రామకృష్ణ మరణించడం పార్టీకి తీరని లోటని వైసీపీ నిడదవోలు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.రాజీవ్‌కృష్ణ అన్నారు. గురువారం ఆయన రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు నందిగం భాస్కరరామయ్య, ఎంపీటీసీ సభ్యులు కరుటూరి వెంకటేశ్వరరావు, గారపాటి లక్ష్మయ్య, తాతారావు, శిరిగిన సూరిబాబు, పామర్తి పద్మారావు, మారిశెట్టి గోపాలం, అత్తిలి రాజు, కట్టా విజయ్, అంజి పాల్గొన్నారు.



ఎండలోబస్సులకోసం చూస్తున్న విద్యార్థులు

బస్సు సౌకర్యం కల్పించరూ...?

పెరవలి : మండలంలో పలు గ్రామాల్లోకి బస్సు సౌకర్యం లేకపోవడం వలన విద్యార్థులు నడుచుకుంటూ స్కూల్‌కు వెళ్లాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయి. నరసాపురం, నిడదవోలు ఆర్‌అండ్‌బీని ఆనుకుని ఉన్న అజ్జరం వెంకట్రాయపురం, కాకరపర్రు, ఉసులుమర్రు, కానూరు అగ్రహారం గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉసులుమర్రు నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు రెండు కిలోమీటర్లు దూరం ఉంటుంది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి ఇక్కడ వరకు సైకిళ్లపై వచ్చి అక్కడ నుంచి బస్సులపై ప్రయాణించాల్సి వస్తోంది. బస్‌షెల్టర్ లేకపోవడంతో బస్సు వచ్చేంత వరకు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఉండాల్సిందే. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఖండవల్లి పాఠశాలలో వ్యాక్సిన్‌వేస్తున్నదృశ్యం

ఎంఆర్ వ్యాక్సిన్‌తో రోగాలు దూరం

పెరవలి : రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఖండవల్లి పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పీటీసీ అతికాల నాగ కుసుమాంజలి రమ్యశ్రీ మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లందరికీ వ్యాక్సిన్ వేయించాలని, దీని వలన అనేక రోగాల నుంచి పిల్లలను కాపా డుకోవచ్చన్నారు. లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు శిరిగినీడి శేషగిరిరావు మాట్లాడుతూ క్లబ్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని అన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు పాలా వెంకటేశ్వరరావు, టి.రామచంద్రరాజు, ఏడిది సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, పెరవలి పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

అజొల్లాతో పంటకు మేలు

పెరవలి : వరి పంట పొలాల్లో అజొల్లా వేయడం ఎంతో మంచిదని వ్యవసాయా మండల వ్యవసాయాధికారి టి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ అజొల్లా అనేది ఒక నాచులా ఉంటుందని దీనిని వరినాట్లు వేసిన తరువాత పొలంలో అక్కడక్కడ ఒక్కొక్క గుప్పెడు వేసినట్లు అభివృద్ధి చెంది పొలం అంతా వ్యాపిస్తుందన్నారు. అజొల్ల గాలిలోని తేమను గ్రహించి పంటకు కావాల్సిన నత్రజనిని అందిస్తుందని అన్నారు. సాగునీరు అందని సమయంలో కూడా నీరు ఆవిరైపోకుండా ఇది కాపాడుతుంది. కలుపు రాకుండా నివారించడానికి కూడా అజొల్లా ఉపయోగపడుతుందన్నారు. మండలంలో వరిపంట పండించే రైతులు అనేక మంది అజొల్లాను వారి పంట పొలాల్లో ఉపయోగిస్తున్నారన్నారు.



గురుబోధ



తెలుగుభాషను గౌరవించాలి

పెంటపాటి వాయునందన్ ఘోష్, విశ్రాంత ఉపాధ్యాయుడు

తెలుగుభాషను ప్రతీ ఒక్కరూ ప్రేమించాలి. తెలుగు భాషలోనే సంస్కృతి సంప్రదాయాలు మిళితమై ఉన్నాయి. పరాయిభాష మోజులో తెలుగును చులకన చేయడం సరికాదు. తల్లితండ్రులు తమ పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తున్నప్పటికీ తెలుగు పద్యాలను నేర్పుతూ తెలుగుభాషలోని తీయదనాన్ని వారికి అందించాలి. తెలుగు గొప్పదనాన్ని విద్యార్థి దశ నుంచే తెలియజేయకపోతే భవిష్యత్తులో మాతృ భాష మమకారాన్ని పిల్లలకు దూరం చేసిన వాళ్ళం అవుతాం.

● నిడదవోలు

సత్యవతి సేవలు మరువలేనివి

తిమ్మరాజుపాలెం(నిడదవోలు రూరల్) : తిమ్మరాజుపాలెం సర్పంచ్ అయినీడి సత్యవతి ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దశదినకర్మ సందర్భంగా నిడదవోలు వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ రాజీవ్‌కృష్ణ గురువారం సత్యవతి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సత్యవతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 8465083765
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	నక్షత్రం
గణపతి	గౌతమ్‌నంద
రాధాకృష్ణ	ఫిదా

ప్రమాదకరంగా కల్వర్టు...


డి.ముప్పవరం - నిడదవోలు మార్గంలో కూలిన కల్వర్టు

● పట్టించుకోని అధికారులు ● ప్రమాదాల భారిన పడుతున్న వాహనదారులు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : డి.ముప్పవరం నుంచి నిడదవోలు వెళ్లే ఆర్‌అండ్‌బీ మార్గంలో సమిశ్రగూడెం శివారులో పంటబోదెపై ఉన్న కల్వర్టు క్రుంగిపోయింది. కల్వర్టు క్రుంగి నెల రోజులు గడిచినా నేటికీ నిర్మాణ పనులు చేపట్టలేదు. వాహనచోదకులు రాత్రి సమయాల్లో కల్వర్టు గోతులో పడి గాయాలపాలవుతున్నారు. కానూరు నుంచి నిడదవోలు మీదుగా వెళ్లే వాహనాలన్నీ ఈ రోడ్డుపై నుంచే వెళ్లాల్సిన పరిస్థితి. శిథిలావస్థకు చేరిన కల్వర్టు కూలిపోతుండడంతో వాహనచోదకులు భయాందోళనకు గురవుతున్నారు. పంగిడి నుంచి వచ్చే క్వారీలారీలతోపాటు పెండ్యాల తదితర గ్రామాల నుంచి వచ్చే ఇసుకలారీలు ఈ కల్వర్టుపై నుంచే వెళ్లాల్సి ఉంది. కల్వర్టుపై నుంచి భారీ వాహనాలు వెళ్లడంతో కల్వర్టుకు ఏర్పాటు చేసిన తూము రెండుగా విడిపోయింది. అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

'ప్రభుత్వ లక్ష్యాలను బ్యాంక్ అధికారులు పూర్తి చేయాలి'

నిడదవోలు : నిడదవోలు పట్టణ పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంకు అధికారులు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం బ్యాంక్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ తదితర కార్పొరేషన్లకు ద్వారా స్వయం ఉపాధి రుణాలు పొందే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి క్షేత్రస్థాయిలో గ్రౌండింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమీషనర్ జి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి 30వ తేది వరకు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో బ్యాంక్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ కృష్ణమూర్తి

పట్టాదారు పాస్ పుస్తకాలపై రైతులకు అవగాహన కల్పించాలి

నిడదవోలు : ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మీ సేవా కేంద్రాల ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలపై రైతాంగానికి అవగాహన కలిగించాలని తహసీల్దార్ ఎమ్.శ్రీనివాస రావు అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఎమ్మార్వో, మీసేవా క్రేంద్రం నిర్వాహకులతో పీడీ సీఎమ్‌ఆర్వో తేజ్‌భరత్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెబ్ ల్యాండ్‌లో నమోదై ఉన్న భూ వివరాలకు సంబంధించి పట్టాదారు పాస్‌పుస్తకాల పత్రాలను ఇరవై ఐదు రూపాయలు చెల్లించి తీసుకోవచ్చన్నారు. భూమికి సంబం ధించిన యజమాని ఏ మీసేవా కేంద్రంలో అయితే పట్టాదారు పాస్ పుస్తకాల పత్రాలను తీసుకుంటారో అక్కడ బయోమెట్రిక్ తప్పనిసరి అన్నారు. ఆధార్‌నెంబర్‌ను భూ వివరాలకు అనుసంధానం చేయాలని ఆయన అన్నారు. నూతన విధానంపై రైతాంగానికి భూయజమానులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మీసేవా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు, మీ సేవా కేంద్రం నిర్వాహకులు


జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు

ఉపాధ్యాయుల సంక్షేమమే యూటీఎఫ్ ధ్యేయం

పెరవలి : యూటీఎఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం మండల కేంద్రమైన పెరవలి నెంబర్-2 పాఠశాల ఆవరణలో గురువారం యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వి.సూర్యభాస్కరరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పిల్లి విష్ణుమూర్తి ముఖ్య అతిథిగా హాజరై పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఐకమత్యంగా ఉండి వారి హక్కులను సాధించుకోవాలన్నారు. యూటీఎఫ్ 1974 ఆగస్టు 10వ తేదీన ఆవిర్భవించిందని అప్పటి నుంచి యూటీఎఫ్ ద్వారా ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నో విజయాలు సాధించామన్నారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి బి.వెంకట రమణ మాట్లాడుతూ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయుల న్యాయ పోరాటాలకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కెఎం.కామేశ్వరరావు, ఎం.శేఖరరాజు, ఎన్‌వీవీఎస్ రామ లింగేశ్వరరావు, ఎ. దుర్గాప్రసాద్, రాఘవులు, సుబ్బారాయుడు పాల్గొన్నారు.


బంద్ పాటిస్తున్న విద్యార్థులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నిడదవోలు : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అన్ని విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమయింది. నిడదవోలు పట్టణంలోని ఎన్టీఆర్ మున్సిపల్ పాఠశాల, డొక్కా సీతమ్మ మున్సిపల్ పాఠశాల, లాలాలజపతిరామ్ మున్సిపల్ పాఠశాలలు బంద్‌తో కారణంగా మూతపడ్డాయి. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్, తెలుగు మాధ్యమం కొనసాగింపు, కనీస సౌకర్యాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సలాది ఫణికుమార్, వెంకటేష్, దాసరి మోహన్ పాల్గొన్నారు.


బహుమతులు అందుకొంటున్న నిడదవోలు ఎస్వీఆర్కే ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

క్విజ్ పోటీల్లో ఎస్వీఆర్కే విద్యార్థుల ప్రతిభ

నిడదవోలు : తణుకు పట్టణంలోని ఎస్.సి.ఐ.ఎమ్.కళాశాలలో జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించగా నిడదవోలు వెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వివిధ విభాగాలలో ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ ముళ్లపూడి శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. కళాశాల విద్యార్థులు బి.వరప్రసాద్, దుర్గాప్రసాద్, ఆర్‌వీవీ సత్యనారాయణ క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. 18 కళాశాలల విద్యార్థులు పాల్గొన్న పోటీలలో తమ విద్యార్థులు విజేతలుగా నిలవడంతో ప్రిన్సిపాల్, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.


రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విషపూరితమైన మందుల పిచికారీ వద్దు

పెరవలి : ముక్కామల గ్రామంలో చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ పంట పొలాల్లో మిత్ర పురుగులు నాశనం జరగకుండా ఉండేందుకు విషపూరితమైన మం దులను పంటలకు పిచికారీ చేయవద్దని, పొలంలో మిత్ర పురుగులు అధికంగా ఉన్నట్లయితే శత్రు పురుగులను నివారిస్తాయన్నారు. సబ్సిడీపై రైతులకు జీవ ఎరువులను ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. అనంతరం రైతులకు జీవ ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈవో వీరభద్రుడు, ఎంపీఈవో రవి, రైతులు పాల్గొన్నారు.



గురుబోధ



విద్యార్థులు అనుమానాలను నివృత్తి చేసుకోవాలి

కె. రెడ్డినాయుడు, ఉపాధ్యాయుడు

విద్యార్థులు పాఠ్యాంశాలు వినే సమయంలో వచ్చే అనుమానాలను వెంటనే నివృత్తి చేసుకోవడం అలవాటు చేసుకోవాలి. అనుమానాలు రావడం సహజమేనని, అయితే చాలా మంది సిగ్గు, ఎవరైనా ఏదైనా అనుకుంటారేమో అనే మీమాంసతో అనుమానాన్ని నివృత్తి చేసుకోరు. దీనివల్ల చదువులో వెనుకబడిపోతారు. అలాకాకుండా సంబంధిత గురువును వెంటనే అడిగి తెలుసుకోవాలి. పరీక్షల సమయంలో టీచర్లు ఇచ్చే సూచనలు పాటించడం వల్ల అధిక మార్కులు సాధించవచ్చు.

● నరసాపురం అర్బన్

శ్వాస మీద ద్యాసే ధ్యానం

నరసాపురం : సకల రోగాల నివారణకు, మనస్సు ప్రశాంతతకు ధ్యానం ఎంతగానో దోహదపడుతుందని పిరమిడ్ స్పిరచ్యువల్ ట్రస్టు వ్యవస్థాక అధ్యక్షుడు గారపాటి సత్యనారాయణ అన్నారు. గురువారం రాత్రి వైఎన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సంగీత నృత్యధ్యాన యజ్ఞం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శ్వాస మీద ద్యాసే ధ్యానమన్నారు. ప్రతిరోజు గంట పాటు ధ్యానం చేస్తే సకల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఆలోచన విధానం మారుతుందన్నారు. విద్యార్థుల నుంచి వృద్దుల వరకు ఉదయం, సాయంత్ర సమయాల్లో కొద్ది సమయాన్ని కేటాయించి ధ్యానం చేయాలన్నారు. దీని వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, ఎర్నేని ప్రసాద్, కృష్ణవేణి, స్వర్ణలత, లక్ష్మి, ప్రసాద్, నల్లం సూర్యచంద్రరావు, జగపతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
„ రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	ఫిదా
శ్రీదేవి జానకి మినీ	గౌతమ్‌నంద

ప్రభుత్వ కార్యాలయాలకు సొంత గూడు కరువు

- దశాబ్దాలుగా అద్దె భవనాల్లో నిర్వహణ
- ఏటా లక్షలాది రూపాయల వృథా

నరసాపురం : పట్టణం సబ్ డివిజన్ కేంద్రంగా ఉన్నప్పటికీ చాలా ప్రభుత్వ కార్యాలయాలు దశాబ్దాలుగా గడుస్తున్నప్పటికీ సొంత భవనాలను ఏర్పరచుకోలేకపోతున్నాయి. ఈ కారణంగా ఏటా లక్షలాది రూపాయలు అద్దెల రూపంలో చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్రిటీష్ హయాం నుంచి నరసాపురం డివిజన్ కేంద్రంగా ఉంటూ వస్తుంది. సబ్ కలెక్టర్ కార్యాలయంతో పాటు జిల్లాలోని ప్రధాన శాఖలకు సంబంధించిన అన్ని డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడ ఉన్నాయి. అయితే వీటిలో డివిజన్ పంచాయతీ అధికారి, ఎక్సైజ్, బీసీ సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా, డివిజన్ పౌర సరఫరా శాఖ, సహకార శాఖ, గ్రంథాలయం, ఉద్యావనం వంటి శాఖలకు సొంతగూడులు లేవు. ఇవన్నీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దీంతో ఏటా పెద్దమొత్తాల్లో అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. గతంలో ఈ ప్రభుత్వశాఖలన్నింటికీ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో సొంత భవనాలు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది కార్యరూపం దాల్చలేదు. దీంతో ఏళ్లు గడుస్తున్నా.. కార్యాలయాలు మాత్రం నోచుకోవడం లేదు. మరోవైపు ప్రభుత్వం నిధులు కూడా సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితులు తలెత్తున్నాయి. దీంతో తరచూ కార్యాలయాలు మార్చాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ప్రతిపాధించిన మాదిరిగా సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఖాళీ స్థలంలో ఒక భారీ అపార్టెమెంట్ నిర్మించి అందులో అన్ని కార్యాలయాలకు చోటు కల్పిస్తే ప్రజలకు ఇబ్బందులు తీరుతాయన్న వాదనలు



అద్దె భవనంలో కొనసాగుతున్న డీఎల్‌పీవో కార్యాలయం

రూ. 12 కోట్లతో ధర్బరేవు-తూర్పుతాళ్లు రహదారి అభివృద్ధి

ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురం రూరల్ : అధ్వానంగా మారిన ధర్భరేవు-వేములదీవి-తూర్పుతాళ్ళు ఆర్‌అండ్‌బీ రహదారిని రూ. 12 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మాధవనాయుడు చెప్పారు. గురువారం తీర ప్రాంత రహదార్లను ఆయన అర్‌అండ్‌బీ శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ రహదార్లకు సంబంధించిన రోడ్డు మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ఈపనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. త్వరలో పనులకు శ్రీకారం చుడతామన్నారు. దీనివల్ల తీర ప్రాంతంలో సుమారు 15 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధికి నోచుకుంటుందన్నారు. ఇప్పటికే సీతారాంపురం-పేరుపాలెం రహదారి రూ. 10 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాల రహదార్లను జాతీయ రహదార్లతో అనుసంధానం చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.



రహదారి పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు

ఈ ప్రక్రియ పూర్తయితే పట్టణానికి తీర ప్రాంత ప్రజలు సునాయాసంగా చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ విజయరత్నం, డీఈ కనకరాజు, జడ్పీటీసీ బాలం ప్రతాప్, టీడీపీ నాయకులు వాతాడి ఉమా, బొల్లంపల్లి రమేష్, కె.రామకృష్ణ, చాగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి ధర తగ్గించాలంటూ సీపీఎం ధర్నా



రైతు బజార్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

నరసాపురం టౌన్ : ఉల్లిపాయల ధరలు తగ్గించాలంటూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో రైతు బజార్ వద్ద ధర్నా నిర్వహించారు. గేట్ బయట కొద్దిసేపు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు కవురు పెద్దిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎగుమతికి అనుమతి ఇవ్వడం వల్లే ఉల్లి ధరలు పెరిగాయని ఆరోపించారు. దిగుబడులు అధికంగా ఉన్నా.. ముందస్తు ఆలోచన లేకుండా కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్లే సామాన్య ప్రజలు ఉల్లికోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి నేరుగా ఉల్లిని కొనుగోలు చేసి రైతు బజార్‌లకు సరఫరా చేయాలన్నారు. లేనిపక్షంలో ఉల్లి ధర మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఎం.రామాంజనేయలు, పి.అప్పలనాయుడు, పి.రాము, విమల, బ్రహ్మాజీరావు, లక్ష్మణ్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

20 లక్షల చేప పిల్లల పెంపకం

మత్స్యశాఖ ఏడీఈ రమణకుమార్

నరసాపురం టౌన్ : పట్టణంలోని చినమామిడిపల్లి మత్స్యశాఖ కార్యాలయంలోని కుండీల్లో 20 లక్షల చేప పిల్లలను పెంచుతున్నట్టు ఆ శాఖ ఏడీఈ రమణకుమార్ చెప్పారు. గురువారం చేప పిల్లలను తొట్టిలో వేయడాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ సుమారు 8 లక్షల లోపు పిల్ల చిన్న సైజు తయారయ్యే వరకు పెంచుతామన్నారు. 25 రోజులు గడిచిన తరువాత చేపపిల్లలు 75 మీల్లిమీటర్లు పెరుగుతుందన్నారు. వీటిని లీజుకు తీసుకున్న చెరువుల్లోకి తరలిస్తామన్నారు. ఇంకా కొంచెం పెరిగిన తరువాత రిజర్వాయర్లలో విడిచిపెడతమన్నారు. తద్వారా వేటాడే సమయంలో మత్స్యకారులకు జీవనోపాధిగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవో ఏడుకొండలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చేప పిల్లలను కుండీల్లో వేస్తున్న మత్స్యశాఖ అధికారులు

చివరి దశలో శేషావతారం ఆధునికీకరణ పనులు

ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురం టౌన్ : తీర ప్రాంతానికి సాగు, తాగునీరు అందించే పరకాల శేషావతారం ఆధునికీకరణ పనులు చివరి దశలో ఉన్నాయని ఎమ్మెల్యే మాధవనాయుడు చెప్పారు. గురువారం ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతంగా నెలాఖరుకు పూర్తిచేసి చానల్‌కు నీటిని విడుదల చేస్తామన్నారు. సుమారు రూ. 3.50 కోట్లతో చేపట్టిన ఈ పనుల వల్ల తీరంలోని మూడు వేల ఎకరాలకు పుష్కలంగా నీరందుతాయన్నారు. అంతేకాకుండా తూర్పుతాళ్ళు చెరువుకు నీరందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంత్రి దేవినేని ఉమా చేతుల మీదుగా ఈ కాల్వను ప్రారంభిస్తామన్నారు.

సంక్షిప్త సమాచారం..

14న ఎంబర్‌మన్నార్ ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

నరసాపురం : పట్టణంలో ఆదికేశవ ఎంబర్‌మన్నార్ ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం ఈనెల 14న నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో రామకృష్ణంరాజు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రమాణస్వీకారం జరుగుతుందన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నరసాపురం : విద్యాసంస్థల సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పట్టణ, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు మూతపడ్డాయి. ముందుగానే ఫెడరేషన్ నాయకులు విద్యాసంస్థలను బంద్‌కు సహకరించాలని కోరడంతో చాలా స్కూళ్లు స్వచ్ఛందంగా మూసివేశారు. మరోవైపు ఉదయం నుంచి ఎస్ఎఫ్ఐ నాయకులు పట్టణంలోని అన్ని స్కూళ్ల వద్ద మొహరించారు. దీంతో ప్రైవేట్ స్కూల్ బస్సులు ప్రాంగణం నుంచి కదలలేదు. పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలని, హాస్టల్ సౌకర్యాలు మెరుగుపర్చాలని, కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రదీప్, బి.ఆనంద్, సురేష్, సతీష్, మల్లికార్జున, తిరుపతిరావు, దుర్గాప్రసాద్, హరీష్‌కుమార్, ప్రదీప్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఉద్యానవన శాస్త్రవేత్త సుమన్‌బాబు

తెగుళ్లు లేని తోటల నుంచి కూరగాయల విత్తనాలు సేకరించాలి

వైఎస్‌పాలెం (నరసాపురం అర్బన్) : ఏ విధమైన తెగుళ్లు లేని తోటల నుంచి సేకరించిన విత్తనాలతో మాత్రమే కూరగాయల సాగు చేయాలని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పి.సుమన్‌బాబు అన్నారు. గురువారం యర్రంశెట్టివారిపాలెం గ్రామంలో సర్పంచ్ కూనపరెడ్డి రంగారావు అధ్యక్షతన నిర్వహించిన కూరగాయల రైతుల సదస్సులో ఆయన మాట్లాడుతూ బీర, దోస, కాకర, ఆనప పాదుల్లో ఎక్కువగా వైరస్ తెగుళ్లు ఎక్కువగా వ్యాపిస్తున్నట్టు ఇటీవల గుర్తించామన్నారు. సేకరించిన విత్తనాలు ఒక కేజీకి ఐదు గ్రాముల ఇమిడాక్లోప్రిడ్ అనే మందును కలిపి శుద్ధిచేసి నాటుకోవాలన్నారు. సదస్సులో ఉద్యానవన అధికారిణి జి. విజయలక్ష్మి, నరసాపురం, ఆచంట ఎంపీఈవోలు బి. జోయన్న, ఎం. నరేష్, కూరగాయల రైతులు పాల్గొన్నారు.



గురు బోధ



ప్రతిరోజూ కనీసం రెండు గంటలు చదవాలి

సిహెచ్ అరుణకుమారి,
ఎంఈవో, యలమంచిలి

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే ప్రతి రోజూ కనీసం 2 గంటలు చదవడంతోపాటు, సహచర విద్యార్థులతో బృంద చర్చలు జరపాలి. అంతే కాకుండా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలలో సందేహాలు ఉంటే ఆయా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలి. ముఖ్యంగా ఏకాగ్రత ఉండాలి. చదువుతోపాటుగా శారీరక శ్రమకు క్రీడలపై శ్రద్ధ తీసుకోవాలి. గురువులు, పెద్దల పట్ల గౌరవంతో మెలగాలి.

● యలమంచిలి

దత్తసాయికి ప్రత్యేక పూజలు

పాలకొల్లు అర్బన్: స్థానిక శంభన్న అగ్రహారంలోని దత్తసాయి బాబా ఆలయం లో గురువారం ప్రత్యేక పూజలు అభి షేకాలు చేశారు. అర్చకులు శ్రీకంఠం రామానందం పర్యవేక్షణలో భక్తులు చాలీసా పఠించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	అంధగాడు
శ్రీనివాస మినీ	నిన్ను కోరి
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	దర్శకుడు
దాసరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
మారుతి	నిన్ను కోరి

ప్రతిరోజూ అమావాస్యే...



వలవలవారి వీధిలో వెలగని వీధిలైటు

అంధకారంలో వలవలవారి వీధి
వేలాడుతున్న విద్యుత్ తీగలు

యలమంచిలి: అబ్బిరాజుపాలెం వలవల వారి వీధిలో గత కొద్దికాలంగా వీధి లైట్లు వెలగడం లేదని ఆ వీధి వాసులు గగ్గోలు పెడుతున్నారు. నిత్యావసర వస్తువులు తెచ్చుకోవడానికి మహిళలు ఆ అంధకారంలో భయంతో వెళ్ళాల్సి వస్తుందంటున్నారు. ఈ విషయంపై పంచాయతీ అధికారులకు తెలియజేసినా చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఎలక్ట్రీషియన్ అందుబాటులో ఉండటం లేదని వాపోతున్నారు. కొంబత్తుల వారిపేట లోనూ విద్యుత్ లైన్లు వేలాడి ప్రజల్ని భయాందోళనకు గురి చేస్తున్నాయని, విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించినా ఏ ఒక్కరూ చర్యలు తీసుకోవడం లేదని ఆపేట వాస్తవ్యుడు, టీడీపీ నాయకుడు కొంబత్తుల వెంకటేశ్వరరావు ఆవేదన వెలిబుచ్చారు. వలవలవారి వీధిలో వీధిలైట్లు పునరుద్ధరించాలని కొంబత్తులవారి పేటలో విద్యుత్ లైన్లు మెరుగు పరచి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

సత్వరమే పునరుద్ధరిస్తాం..

వలవలవారి వీధిలో వీధిలైట్లు సత్వరమే పునరుద్ధరించి, రాత్రి వేళల్లో అన్ని లైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

-వి. పూర్ణబాజ్జి, కార్యదర్శి, అబ్బిరాజుపాలెం

వైర్లు సరిచేయిస్తాం

వేలాడుతున్న విద్యుత్ వైర్లును సరిచేయిస్తాం. సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

-రామ్మోహన్‌రావు, ఎలక్ట్రికల్ ఎఇ, యలమంచిలి

సమష్టి నిర్ణయాలు తీసుకోకుంటే పార్టీకి నష్టం

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకా శేషుబాబు
మైఖేల్‌రాజును కొనసాగించాలని తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న మేకా శేషుబాబు

పాలకొల్లు రూరల్: సమష్టి నిర్ణయాలు తీసుకోకపోతే పార్టీకి నష్టం జరగడంతో పాటు అంకిత భావంతో పనిచేసే నాయకులను, కార్యకర్తలను కోల్పోతామని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబుతో పాటు పలువురు పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం భగ్గేశ్వరంలో జరిగిన మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో శేషుబాబు మాట్లాడుతూ పార్టీ ఏర్పడినప్పటి నుంచి మండల కన్వీనర్‌గా పనిచేస్తున్న మైలాబత్తుల మైఖేల్‌రాజు పార్టీ అభివృద్ధికి, పార్టీ అభ్యర్థుల విజయానికి అంకిత భావంతో కృషి చేశారని అన్నారు. మైఖేల్ రాజును పార్టీ నుంచి తొలగించాల్సి వస్తే కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలి తప్ప ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోరాదన్నారు. మున్సిపల్ కౌన్సిల్ ప్రతి పక్ష నాయకుడు యడ్ల తాతాజీ మాట్లాడుతూ ఆవేశ పూరిత నిర్ణయాల వల్ల పార్టీకి నష్టంతో పాటు, ఆ సామాజిక వర్గం పార్టీకి దూరం అయ్యే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఎంపీటీసీలు కర్ని జోగయ్య, చిట్టూరి ఏడుకొండలు, పొణుకుమట్ల వీరాస్వామి తదితరులు మాట్లాడుతూ మొట్టమొదటి నుంచి పార్టీలో వివాద రహితుడిగా పార్టీకి ఎంతో సేవలందించిన మైఖేల్‌రాజును పార్టీ నుంచి తొలగించడం దారుణమన్నారు. ఎంపీటీసీగా, సర్పంచ్‌గా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ నాయకులతో కలిసి పోయే మైఖేల్‌రాజును మండల కన్వీనర్‌గా కొనసాగించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గుమ్మాపు సూర్య వరప్రసాద్, పెచ్చెట్టి నరసింహస్వామి, త్రిమూర్తులు, చిన మిల్లి గణపతిరావు, ఆరేపల్లి సింహాద్రి, పెచ్చెట్టి కోటేశ్వర రావు, శీరం సూరిబాబు, కోరాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న కాపు నేతలు

కాపులను బీసీల్లో చేర్చాలని
అంబేద్కర్‌కు వినతి పత్రం

పాలకొల్లు: కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాపు నేతలు వినతి పత్రం అందించారు. గురువారం స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం కాపు నాయకులు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన తరగతుల్లో కాపులను చేరుస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేయాలని కోరుతూ కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో కాపు నాయకులు వంగా నరసింహారావు, జక్కంపూడి కుమార్, బోణం మునసబు, గాదె ఆంజనేయులు, బత్తుల భాస్కర్రావు, దాసరి కృష్ణ తదితరులు ఉన్నారు.

ఎన్ఎఫ్‌బిఎస్ పథకంలో నలుగురికి
మంజూరు పత్రాలు అందజేత

పాలకొల్లు అర్బన్: కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బిఎస్) వల్ల ఆ కుటుంబానికి ఇతోదిక సహాయం లభిస్తుందని 20వ వార్డు కౌన్సిలర్ కొరగింజల వరలక్ష్మీ అన్నారు. ఎన్ఎఫ్‌బిఎస్ పథకంలో వార్డులోని నలుగురికి మంజూరైన పత్రాలను గురువారం కౌన్సిలర్ అందించారు. వార్డులో ఇటీవల మృతి చెందిన పోతాబత్తుల వెంకటేశ్వరావు, పుప్పి శ్రీనివాసరావు, బిక్కిన రాంబాబు, మొండి శ్రీనివాస్‌ల కుటుంబాలకు రూ. 20వేలు చొప్పన బ్యాంక్‌ల్లో జమ చేయడం జరిగిందని, ఆ పత్రాలను మరణించిన వ్యక్తుల భార్యలకు కౌన్సిలర్ అందించారు.

ముగిసిన ఆరాధనోత్సవాలు

పాలకొల్లు అర్బన్: స్థానిక బ్రాడీపేటలోని రాఘవేంద్రస్వామి ఆలయంలో స్వామివారి 346వ ఆరాధనోత్సవాలు గురువారంతో ముగిసాయి. కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి విశేష తులాభార సేవ, హోమం, మహాపూజ, భక్తిగీతాలాపనలు, భజనలు నిర్వహించారు. సాయంత్రం పల్లకిలో ఊరేగింపు, రంగపూజ, సర్వసేవ, అష్టావధాన పూర్వక పవళింపుసే నిర్వహించి, భక్తులకు ప్రసాద వినియోగం గావించారు. ఈ కార్యక్రమాలను ఉడిపికి చెందిన పి విష్ణుమూర్తి, పురోహితులు వెంకటనాధ్ పర్యవేక్షణలో నిర్వహించారు.

నేడు పట్టణంలో స్వచ్ఛాంధ్ర ర్యాలీ

పాలకొల్లు: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛాంధ్ర ర్యాలీ, గాంధీబొమ్మల సెంటర్‌లో మానవహారం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమీషనర్ ఎ రామ్మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని మున్సిపల్ ఉన్నత పాఠశాలల నుండి 8వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ర్యాలీలో విధిగా పాల్గొనేటట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని కమిషనర్ ప్రకటనలో తెలిపారు. ఆయా పాఠశాలలు బహిరంగ మలవిసర్జన నిర్మూలన స్వచ్ఛ వారోత్సవాలను ఈనెల 15 వరకు నిర్వహించాలని తెలిపారు.

విద్యార్థులకు పోటీలు: శుక్రవారం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి, గాంధీబొమ్మల సెంటర్‌లో మానవహారం నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తామన్నారు. క్విజ్ పోటీలు ఎవిఎస్ఎన్ం హైస్కూల్‌లో, వక్తృత్వ పోటీలు సుభాష్‌చంద్రబోస్ హైస్కూల్‌లో, నాటక పోటీలు ఎంఎంకెఎన్ఎంలో, వ్యాస రచన, బివిఆర్ఎం హైస్కూల్‌లో, డ్రాయింగ్ ఎస్‌కెపి అండ్ టివిఆర్ హైస్కూల్‌లో, పద్యాల పోటీలు బిఆర్ఎంబి హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినీ, విద్యార్థులు ఆయా పాఠశాలలో జరిగే పోటీల్లో పాల్గొనాలని కమీషనర్ రామ్మోహన్‌రావు సూచించారు.

బంద్‌తో మూతపడిన విద్యాసంస్థలు

పాలకొల్లు అర్బన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు గురువారం పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జి యుగంధర్, కె నవీన్ మాట్లాడుతూ విద్యారంగంలో చేపట్టిన మార్పులు కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు అనుకూలంగా ఉన్నాయన్నారు. దీనివల్ల ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు. హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచకపోవడంతో నాణ్యమైన ఆహారం అందించలేకపోతున్నారని, మెస్ చార్జీలను తక్షణం పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్‌షిప్పులను, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయాలని కోరారు. బంద్‌లో కె రాథోడ్, వి. మోహన్, జి. పవన్, పృథ్విరాజ్, సిహెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినాల్లోనూ డీడీల స్వీకారం

కమిషనర్ రామమోహన్‌రావు

పాలకొల్లు అర్బన్: పట్టణంలో ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం (హౌస్‌ఫల్ ఆల్) లబ్ధిదారుల సౌకర్యం నిమిత్తం సెలవు దినాల్లో కూడా తమ కార్యాలయంలో డీడీలు స్వీకరించడానికి ప్రత్యేక ఏర్పాటు చేసినట్టు కమీషనర్ ఎ రామమోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12, 13, 14, 15 తేదీల్లో (శని, ఆది, సోమ, మంగళవారాలు) మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్లు యధావిధిగా పనిచేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, కాబట్టి డీడీలు తీసుకున్న లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.


చెత్తను డంపింగ్ చేస్తున్న పారిశుధ్య కార్మికులు

దొడ్డిపట్లలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్..

యలమంచిలి: దొడ్డిపట్లలో పంచాయితీ కార్యదర్శి వి. పూర్ణబాబ్జి నేతృత్వంలో బుధవారం పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. చెత్తని ట్రాక్టరుపై డంపింగ్ యార్డుకు తరలించి మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు లేకుండా బ్లీచింగ్ చల్లి మలాథీయన్ స్ప్రే చేస్తామన్నారు. మోదీ, చంద్రబాబు స్వచ్ఛభారత్ సాధించాలన్న కలలు సాకారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కార్యదర్శి వి పూర్ణబాబ్జి స్పష్టం చేశారు. టి. మధుసూదనరావు పాల్గొన్నారు.


పరిహారం కోరుతున్న కాళీపట్నం రైతులు

నష్ట పరిహారం అందించాలి

కాళీపట్నం రైతులు డిమాండ్

మొగల్తూరు : జాతీయ రహదారి విస్తరణలో భూమిని కోల్పోయిన తమకు నష్టపరిహారం ఇవ్వాలని కాళీపట్నం రైతులు డిమాండ్ చేశారు. గురువారం నిర్వాసితులు విలేకరులతో మాట్లాడారు. తాము తరతరాలుగా కాళీపట్నం భూములు అనుభవిస్తున్నామని ప్రభుత్వానికి పన్నులు సకాలంలో చెల్లిస్తున్నామన్నారు. భూమి శిస్తు చెల్లించని సమయంలో తమ ఇంటిలో వంటపాత్రలు సైతం అధికారులు బయటపడేశారన్నారు. ఈ భూములు ప్రభుత్వ భూములని, జమిందారుకు చెందినవనే వివాదాలు సృష్టించడంతో భూములను అనుభవిస్తున్న తమకు నష్టపరిహారం మంజూరు చేయలేదన్నారు. గతంలో మంచినీటి ప్రాజెక్టు నిర్మాణాలకు, మురుగుకాలువల అభివృద్ధికి, పలు ప్రభుత్వ అవసరాలకు భూమి సేకరించిన సమయంలో నష్టపరిహారం అందించిన ప్రభుత్వం రహదారి విసరణ సమయంలో ఎందుకు వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. భూమిని కోల్పోయిన తమకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు కవురు పెద్దిరాజు, నాగరాజు, తణుకుల వెంకన్న, స్వామి, రాజు, కవురు సత్యనారాయణలు ఉన్నారు.

ఘనంగా యూటీఎఫ్ దినోత్సవం

మొగల్తూరు: యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవంను గురువారం స్థానిక యూటీఎఫ్ భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు పొదిల కృష్ణమూర్తి యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమితి పలు సమస్యల పరిష్కారానికి పోరాడుతూనే ఉపాధ్యాయుల తరపున నిర్విరామ పోరాటాలు చేసిందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఎన్.సువర్ణరాజు, ధర్మారావు, మూర్తి, మాధవన్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ హుండీ ఆదాయం రూ.10 లక్షలు

మొగల్తూరు : తీర ప్రాంత ప్రజల ఆరాధ్యదేవత ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 65 రోజులకు రూ. 10.64 లక్షల ఆదాయం లభించినట్టు ఆలయ ఈవో ఎం.వీరభద్రరావు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ రామ్‌ప్రసాద్, పలు దేవాలయాల సిబ్బంది. ట్రస్ట్‌బోర్డు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ కృషి అభినందనీయం

మొగల్తూరు : బండి ముత్యాలమ్మ ఆలయ ఈవోగా పని చేసిన మాచిరాజు లక్ష్మీనారాయణ అమ్మవారి ఆలయంతో పాటు నియోజకవర్గంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారని ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అన్నారు. గురువారం ఈవో లక్ష్మీనారాయణకు జరిగిన సన్మాన సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పదోన్నతిపై అయినవల్లి, అంతర్వేది దేవాలయాలకు బదిలీపై వెళ్లడం అభినందనీయం అన్నారు. నాలుగేళ్ల కాలంలో బండి ముత్యాలమ్మ ఆలయాన్ని అభివృద్ధిపథంలో నడిపించడంతో పాటు ఆలయం వద్ద ఆధ్యాత్మిక చింతన కలిగేలా కార్యక్రమాలు చేపట్టారన్నారు. అమ్మవారికి చెందిన భవనాలు జాతీయ రహదారి విస్తరణలో కోల్పోతున్న సమయంలో ఈవో ప్రత్యేక కృషి చేసి ఒక కోటి 70 లక్షలు రూపాయలు అమ్మవారికి నిధులు వచ్చేలా చేశారన్నారు. అనంతరం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు, దేవాదాయశాఖ ఉద్యోగులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఈవో లక్ష్మీనారాయణ సుబ్బలక్ష్మి దంపతులను ఎమ్మెల్యే మాధవనాయుడు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, విలేకరులు ఘనంగా సత్కరించారు. సన్మాన సభకు చైర్మన్ దాసరి అమ్మాజీబాబి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుబ్బల నాగరాజు ఏఎంసీ చైర్మన్ రాయుడు శ్రీరాములు, సర్పంచ్ కొపనాతి పల్లయ్య, ఎంపీటీసీ బందన మహాలక్ష్మణరావు, టీడీపీ నాయకులు జేవీఆర్, గట్టెం శ్రీను, బళ్ళ శ్రీను, కొల్లాటి బాలకృష్ణ, కొపనాతి పెంటయ్య, ఆలయ ఈవో వీరభద్రం, మాజీ చైర్మన్ కొల్లాటి కనకసుబ్బారావు, పాలా రాంబాబు, వేండ్ర నాగరాజు, డీలర్ రాజు, తిరుమాని తాతయ్య, దేవాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


మాచిరాజు లక్ష్మీనారాయణ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాధవ నాయుడు

రాజీనామాలు ఆమోదించండి

కాళీపట్నం సహకార సంఘ పాలకవర్గ సభ్యులు

మొగల్తూరు : తమ రాజీనామాల ఆమోదానికి సంఘ పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని కాళీపట్నం సహకార సంఘ పాలకవర్గ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. గురువారం సంఘ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తొమ్మిది మంది పాలకవర్గ సభ్యులు మాట్లాడారు. సొసైటీ పాలకవర్గ సభ్యులుగా తాము ఒక్క రైతుకు కూడా రుణం మంజూరు చేయించలేకపోయామన్నారు. రైతుల అభిప్రాయానికి విరుద్ధంగా సంఘ భవన నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ కారణాలతోనే తొమ్మిది మంది పాలకవర్గ సభ్యులం రెండు నెలల కిందట రాజీనామా చేస్తే వాటిని అమోదించడం లేదన్నారు. తమ రాజీనామాలు ఆమోదానికి సంఘ బోర్డు మీటింగ్ ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని జిల్లా సహకార అధికారులను కలిసి విన్నవించామన్నారు. ఇందుకు అనుగుణంగా గురువారం సంఘ సమావేశం ఏర్పాటుకు ఎజెండా పంపారని బుధవారం రాత్రి అకస్మాత్తుగా సంఘ అధ్యక్షుడు మేడిద బాబ్జి తాము చేసిన రాజీనామా పత్రాల్లో సంతకాలు సక్రమమైనవా లేదా పరిశీలించాలని కోర్టులో పిటీషన్ వేశారని దీంతో గురువారం పాలకవర్గ సమావేశం నిర్వహించకూడదని సంఘ కార్యదర్శికి నోటీసులు పంపారన్నారు. తమ అభిప్రాయాలకు విరుద్ధంగా సంఘ సభ్యులుగా కొనసాగలేమని పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయకుండా సంఘ అధ్యక్షుడు, కార్యదర్శి, డిప్యూటీ రిజిస్ట్రార్లు కుమ్మక్కవుతున్నారని సంఘ ఉపాధ్యక్షుడు దొంగ నాగముని, పాలకవర్గ సభ్యులు ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి తమ రాజీనామాలు ఆమోదం పొందేందుకు పోరాడతామన్నారు. సమావేశంలో కాళీపట్నం సర్పంచ్‌లు కవురు ముత్యాలరావు, మారుబోయిన అప్పారావు, పాలకవర్గ సభ్యులు కొప్పినేని అంజిబాబు, నేతల కమలరాజు, విష్ణుమూర్తి, గూడపాటి ఆదిలక్ష్మి, మోకా రాములు, వేండ్ర ఏడుకొండలు, రామాని నాగేశ్వరరావు, చెన్నకేశవరావు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సహకార సంఘ పాలకవర్గ సభ్యులు

ప్రజలకు బాసటగా నిలిచేందుకే నవరత్నాలు

పాలకొల్లు రూరల్: సామాన్య, మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకే వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలు పేరుతో వివిధ సంక్షేమ పథకాలను ప్రకటించారని నియోజకవర్గ కన్వీనర్ గుణ్ణం నాగబాబు అన్నారు. గురువారం మండలంలోని చందపర్రులో నిర్వహించిన గడపగడపకు వైసీపీలో నవరత్నాల పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ అన్న వస్తున్నాడు పేరుతో జగన్ పాదయాత్ర చేయనున్నారని పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ప్రకటించి జయప్రదం చేయాలని కోరారు. వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చెల్లెం ఆనంద్‌ప్రకాశ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుణ్ణం సర్వారావు, కొయ్యే అచ్చియ్య, విప్పర్తి ప్రభాకర్, పొత్తూరి బుచ్చిరాజు, గుత్తుల శ్రీనివాస్, ఖండవల్లి వాసు, మద్దా చంద్రకళ, బెజ్జవరపు నాగరాజు, కోరాడ శ్రీను పాల్గొన్నారు.

హిందువుల ఔన్నత్యాన్ని నిలబెట్టేదే పరశురామ్ పరివార్

జాతీయ ప్రధాన కార్యదర్శి విష్ణుభోట్ల ఈశ్వర్

పాలకొల్లు అర్బన్: హిందువుల ఔన్నత్యాన్ని నిలబెట్టడమే జాతీయ స్థాయిలో పరశురామ్ పరివార్ పేరుతో ఏర్పడిన సంస్థ లక్ష్యం అని సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి జె ఈశ్వర్ అన్నారు. స్థానిక ఏఎంసీ గెస్ట్ హౌస్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈశ్వర్ మాట్లాడారు. ప్రతి హిందువూ తాను హిందువునని గర్వంగా చెప్పుకోవాలన్నారు. మత మార్పిడిలు ఇతర మతాల్లో ఉందని, అయితే హిందూ మతంలో మాత్రం మత మార్పిడిలు లేవని అన్నారు. హిందూ సంస్థలన్నింటికీ తల్లి వంటిది ఆర్ఎస్ఎస్ కాగా తమ సంస్థ పరశురామ్ పరివార్ కూడా ఆర్ఎస్ఎస్ నుంచే ఆవిర్భవించిందన్నారు. హిందూ మూలాలను పరిరక్షించుకోవాలని, సనాతన ధర్మాన్ని, సాంప్రదాయాన్ని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వేదాలను పరిరక్షించుకోవడం ద్వారా దేశాన్ని సంరక్షించుకోగలమన్నారు. సమావేశంలో గోసంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జి ఉమాశంకర్ మాట్లాడుతూ గోఆధారిత వ్యవసాయం ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. గోవులను రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. గోవులను వధించే వారిలో రెండు రకాల వారు ఉన్నారని, వారిలో జీవనోపాధికి కొందరు గోవులను వధిస్తున్నారని, వారిని మార్చడం సులభతరమేనన్నారు. పరివార్ జాతీయ అధ్యక్షుడు ఆత్మకూరి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ తమ సంస్థ సేవా మార్గంలో పయనిస్తుందని, దీనిలో భాగంగా జాతీయ స్థాయిలో కార్నియా అంధత్వ ముక్తి మార్గ భారత్ (క్యాంబ) పేరుతో దేశం మొత్తంమీద అంధత్వంపై సర్వే నిర్వహించి, కంటి దోషాలు ఉన్నవారికి మెరుగైన చికిత్సను అందచేయడం జరుగుతుందన్నారు. తెలుగురాష్ట్రాల ఇన్‌చార్జి, కర్నాటక రాష్ట్ర అధ్యక్షుడు కమలకూరి ఫణిశర్మ మాట్లాడారు. గోసంరక్షణ చేస్తామని స్థానిక కార్యకర్తలచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు రావూరి లక్ష్మణస్వామి (సుధ), నాళం బాబి, జక్కంపూడి కుమార్, కోరాడ సూరిబాబు, వేరుకొండ దుర్గా ప్రసాద్ కె జనార్ధనరావు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పరశురామ్ పరివార్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, గోసంరక్షణ మనందరి బాధ్యత అంటూ ప్రమాణం చేస్తున్న పరశురామ్ పరివార్ సభ్యులు

అభ్యర్థుల తుది జాబితా సిద్ధం

బుట్టాయగూడెం : కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ మండలాల్లో వైద్య, ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి అభ్యర్థుల తుది జాబితాను ఐటీడీఏ పీవో ఎస్‌.షణ్మోహన్‌ సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌ అనుమతి కోసం ఏలూరు పంపారు. కలెక్టర్‌ అనుమతి తర్వాత జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి కె.కోటేశ్వరి ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తారని ఇన్‌చార్జి డీఎంవో వంశీలాల్‌రాథోడ్‌ తెలిపారు. స్టాఫ్‌ నర్సులు-6, ఫార్మసిస్టులు-4, మొదటి ఏఎన్‌ఎంలు-6 పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించగా వందలాదిమంది దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్‌ లిస్టును తయారు చేశారు.

గురుబోధ



సీసీఈ విధానం ద్వారా విద్యాబోధన

షేక్‌రఫీ, ఉపాధ్యాయుడు, మంగపేట

విద్యార్థులకు సీసీఈ విధానంలో విద్యాబోధన ఎంతో దోహదపడుతుంది. ఈ విధానం వలన విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్యాబోధన జరుగుతుంది. కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలి. ప్రతీ విద్యార్థి పట్ల ఉపాధ్యాయుడు వ్యక్తిగత శ్రద్ధ తీసుకున్నప్పుడే ఆ విద్యార్థికి చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుంది. విద్య ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయవచ్చు. ఉపాధ్యాయుడు విద్యార్థితో స్నేహ భావంతో మెలగాలి.

● కొయ్యలగూడెం

నీటి వృథాను అరికట్టరూ...?



మంచినీటి ట్యాంక్‌ నుంచి వృథాగా పోతున్న నీరు

● లీక్‌ అవుతన్న ట్యాంకులు, పైప్‌లైన్లు ● తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

జీలుగుమిల్లి : గిరిజన గ్రామాల్లో పలు పంచాయతీల్లో రక్షిత మంచినీటి ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు వృథాగా పోతోంది. మంచి నీటిని సరఫరా చేస్తున్న ట్యాంకుల వద్ద లీకేజీలను అరికట్టడం, ట్యాంకు నిండిన అనంతరం నీటిని వృథాగా పోకుండా చూడటం వంటి చర్యలపై పంచాయతీరాజ్‌, ఆర్‌డబ్ల్యూఎస్‌ శాఖల అధికారులు విఫలమవుతున్నారు. తాగునీటి సరఫరాపై గ్రామాల్లో సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవటమే సమస్యలకు ప్రధాన కారణంగా పలువురు భావిస్తున్నారు. మండలంలో పూచికపాడు, ఉదయ్‌భాస్కర్‌ కాలనీ, జిల్లేళ్ళగూడెం, జీలుగుమిల్లిలో పలు చోట్ల మంచినీటి ట్యాంకులు లీకవటం, కొన్ని చోట్ల పైపులైన్ల లీకేజీ వలన తాగునీరు వృథాగా పోవడం వలన ప్రజలకు తాగడానికి నీరు లేకుండా పోతోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారిలో ఎక్కువ శాతం కలుషిత నీటిని సేవించి, డయేరియా, కీళ్ల నొప్పులు, టైఫాయిడ్‌ జ్వరాల భారిన పడిన వారు ఎక్కువ మంది ఉంటు న్నారని ఆస్పత్రి వైద్యాధికారులు చెబుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించి ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థులను తరలించవద్దు

పోలవరం : కుంకాల ఆశ్రమ ప్రాథమికోన్నత గిరిజన పాఠశాల వద్ద ఆరు గ్రామాల గిరిజనులు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న వసతి గృహంలో ప్రస్తుతం 7,8 తరగతుల విద్యార్థులను కె.వండపల్లి వసతి గృహానికి తరలిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా తమ పిల్లలంతా ఇక్కడే ఉంటున్నారని ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి పక్కా భవనాలు, మౌలిక సౌకర్యాలు కల్పించిన తర్వాత 7,8 తరగతులు విద్యార్థులకు ఇక్కడ తరగతులు రద్దు చేసి కె.వండపల్లి వసతి గృహానికి బలవంతంగా తరలిస్తున్నారన్నారని అన్నారు. ఆందోళన కార్యక్రమంలో అరగంట చిన్నబ్బాయి, మడతం దుర్గారావు, దూలయ్య, కేసం గంగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ విజయవంతం

బుట్టాయగూడెం : విద్యారంగ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపు మేరకు గురువారం పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌ విజయవంతమయింది. మండలంలోని ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్‌ పాఠశాలలు, కళాశాలలన్నీ మూతపడ్డాయి. విద్యార్థులు ధర్నా, ప్రదర్శన, ర్యాలీలు నిర్వహించి సమస్యలను పరిష్కారించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్‌ కార్యదర్శి ఎం.ప్రశాంత్‌, ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్‌ నాయకుడు ఎస్‌.కృష్ణ మాట్లాడుతూ విద్యారంగంతోపాటు వసతి గృహాల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్పులు పెంచాలని అన్నారు. డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని కోరారు.

ఉపాధి లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న రూరల్‌ డవలప్‌మెంట్‌ డిప్యూటీ కమిషనర్‌ వి. శివశంకరప్రసాద్‌

టి.నర్సాపురం : ఉపాధి హామీ పథకంలో లక్ష్యాలను సాధించడానికి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రూరల్‌ డవలప్‌మెంట్‌ డిప్యూటీ కమిషనర్‌ వి.శివశంకర ప్రసాద్‌ తెలిపారు. మండల పరిషత్‌ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ పథకం రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజులు ఉపాధితో పాటు రూ.197 రోజువారీ కూలీ ఇచ్చేటట్లు ప్రణాళిక రూపొందించాలని సిబ్బందికి సూచించారు. శ్రమశక్తి సంఘాలు, ఫీల్డ్‌ అసిస్టెంట్లు, ఉపాధి హామీలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. భూగర్భ జలాలు పెంచడానికి నీటి కుంటలు తవ్వాలన్నారు. సహజ వనరుల సంరక్షణ, ఉద్యానవన ప్లాంటేషన్‌లో ఫారమ్‌ పాండ్స్‌, వర్మి కంపోస్టు వలన కలిగే ప్రయో జనాలపై సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఐదు ఎకరాల లోపు రైతులకు ఎన్టీఆర్‌ జలసిరి పథకం ద్వారా బోర్లు వేస్తామన్నారు. భూగర్భ జలాలను నిల్వ చేయడానికి మండలంలో కేతవరంలో 4, టి.నర్సాపురంలో 2, మక్కినవారిగూడెం 1, మర్రిగూడెం 1 చొప్పున చెక్‌ డ్యాంలు నిర్మించినట్లు తెలిపారు.

ఉండవల్లికి వినతి పత్రం



ఉండవల్లికి వినతి పత్రం అందజేస్తున్న నిర్వాసితులు

పోలవరం : పోలవరం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న నిర్వాసితులకు అధికారులు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేదని పలు గ్రామాల నిర్వాసితులు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. గురువారం పోలవరం వచ్చిన ఉండవల్లికి ప్రోద్రుకోట పంచాయతీ పరిధిలోని పలువురు నిర్వాసితులు కలసి తమ సమస్యలను తెలిపారు. గ్రామంలో లేనివారికి, అర్హులు కాని వారికి ఆర్‌అండ్‌ఆర్‌ ప్యాకేజీ ఇస్తున్నారని, గ్రామంలో దశాబ్దాల కాలంగా ఉంటున్న నిర్వాసితుల పేర్లు తొలగిస్తున్నారని అన్నారు. వివాహం కాని ఆడపిల్లలకు వివాహమయినట్లు చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమికి భూమికి అందించినతమకు సాగు చేసుకోవడానికి ఇసుక భూములను ఇస్తున్నారని, గృహలకు నష్టపరిహారం ఇవ్వలేదని తెలిపారు.ఇప్పటికైనా సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని నూలు భవాని, నాగరాజు, శ్రీనివాస్‌, సుబ్బలక్ష్మి తదితరులు ఉండవల్లిని కోరారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

టి.నర్సాపురం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు అన్నారు. తిరుమలదేవిపేటలో గురువారం ఇళ్ళ స్థలాలకు కేటాయించిన సర్వే నెం. 606 లోని 3 ఎకరాల 83 సెంట్లు భూమిలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ పథకంలో రూ.9లక్షలు మంజూరు కాగా అందులో రూ.6.50 లక్షలు భూమిని బాగు చేయడానికి, రూ.2.50 లక్షలు భూమిని చదును చేయడానికి వినియోగిస్తున్నామన్నారు. తిరుమలదేవిపేట గ్రామంలో 22 మందికి ఎన్టీఆర్‌ గృహాల మంజూరు పత్రాలను అందజేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మహిళా ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ డైరక్టర్‌ మేఘలాదేవి

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కొయ్యలగూడెం : మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మహిళా ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ డైరక్టర్‌ గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. ఆమె నివాసం వద్ద గురువారం జిల్లా తెలుగు మహిళా నాయకురాళ్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం గడిచిన మూడు సంవత్సరాల్లో మహిళా అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. లోటు బడ్జెట్‌ ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా సంఘాలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించిందని చంద్రన్న పసుపు, కుంకుమ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.

ఐటీఐలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానం

బుట్టాయగూడెం : ఐటీడీఏ పరిధిలోని కేఆర్‌పురం, కె.బొత్తప్పగూడెంలోని ప్రభుత్వ ఐటీఐలో రెండో విడత కౌన్సిలింగ్‌లో వివిధ కోర్సుల్లో చేరేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్‌ రజిత తెలిపారు. ఎలక్ట్రీషియన్‌, ఫిట్టర్‌, డీజిల్‌ మెకానిక్‌, వెల్డర్‌ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని, పది రూపాయలు చెల్లించి దరఖాస్తు ఫారాన్ని పొందవచ్చని, పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు కార్యాలయంలో అందజేయాలన్నారు.

15 మందికి కు.ని శస్త్ర చికిత్సలు

జీలుగుమిల్లి : కామయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సీనియర్‌ వైద్యాధికారి ఎంపీ రాథోడ్‌ 15 మంది బాలింతలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేశారు. యేడాది కాలంగా మండలంలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయడం లేదు. ఇటీవల సమస్యను మండల వాసులు జిల్లా ఉన్నత వైద్యాధికారులకు విన్నవించారు. ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎంపీ రాథోడ్‌ కు.ని శస్త్రచికిత్సలు చేసేందుకు ముందుకు వచ్చారు. మండలంలో అంకన్నగూడెం, రాచన్నగూడెం, కామయ్యపాలెం, ములగలంపల్లి, దిబ్బగూడెం గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు కు.ని ఆపరేషన్లు చేయించుకున్నారు.

మలాథియాన్‌ స్ప్రేయింగ్‌పై ప్రజల్లో అవగాహన

జీలుగుమిల్లి : మలాథియాన్‌ స్ప్రేయింగ్‌పై గిరిజన గ్రామాల ప్రజలకు అవగాహన పెరిగిందని జిల్లా మలేరియాధికారి ఎం. వంశీలాల్‌రాథోడ్‌ అన్నారు. తాటియాకులగూడెంలో గురువారం రెండో విడత మలాథియాన్‌ స్ప్రేయింగ్‌ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గిరిజన గ్రామాల్లో మలేరియా వ్యాధికారక దోమల నివారణకు మలాథియాన్‌ మందు స్ప్రేయింగ్‌ చేస్తున్న క్రమంలో పలువురు అడ్డుకునేవారని ప్రస్తుతం గిరిజన వాసుల్లో అవగాహన మెరుగు పడిందన్నారు. మండలంలో జీలుగుమిల్లి, కామయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రస్తుతం రెండో విడత స్ప్రేయింగ్‌ పనులు నిర్వహిస్తున్నామన్నారు.

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

టి.నర్సాపురం : వివాహిత మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.నాగేంద్రప్రసాద్‌ గురువారం విలేకరులకు తెలిపారు. వలాల వెంకటేశ్వరమ్మ నిద్రిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన గద్దల శ్రీను ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో శ్రీను పారిపోయాడు. వెంకటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

టి.నర్సాపురం : మత్స్యకారుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు అన్నారు. బొర్రంపాలెం, సింగరాయపాలెం గ్రామాలకు చెందిన మత్స్యకార కుటుంబాలకు 5.30 లక్షల చేప పిల్లలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను మత్స్యకారులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంబోయిన శ్రీను, మత్స్యకారులు పాల్గొన్నారు.



గురుబోధ



విద్యార్థులపై దృష్టి పెట్టాలి

పోలారావు, నిట్టావారితోట, పేకేరు

విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిలో ఉన్న నైపుణ్యతను వెలికితీయాలి. దాని ఆధారంగా విద్యార్థులు ఏరంగానికి పనికివస్తారో ఆ రంగంలో పోత్సహిస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చు. ప్రస్తుత తరం విద్యార్థులు టెక్నాలజీ వైపు ఎక్కువగా ఆలోచిస్తే మంచి అవకాశాలు ఉంటాయి. సాఫ్ట్‌వేర్ కంటే కూడా మెకానికల్ వైపు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇక్కడ ఉపాధ్యాయులు వారికి సరైన ఇన్‌పుట్ ఇస్తే వారి భవిష్యత్తు బాగుండానికి అవకాశం ఉంటుంది.

● ఇరగవరం

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 3,4 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 11న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 5,6 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 11న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 5,6 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 11న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776.

- తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	లై
నరేంద్ర	మరకతమణి
మినీ నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
శ్రీచిత్ర	గౌతమ్ నంద
వెంకటేశ్వర	జయ జానకి నాయక
ప్రత్యూష	దర్శకుడు
ప్రత్యూష మినీ	ఫిదా

అత్తిలి :

వెంకట్రామ	శమంతకమణి
కనకదుర్గ	నిన్ను కోరి

చుట్టూ బోలెడు వ్యవసాయం.. ఒక పక్కన విత్తన గిడ్డంగి.. మరో పక్కన ఆంధ్రా సుగర్స్.. ఇక నియోజకవర్గంలో ఒక్క తణుకు తప్పించి మిగిలినదంతా వ్యవసాయాధారమే.. అయినా ఏనాటి నుంచో ఏఎంసీ గొడౌన్లు కలగానే మిగిలాయి.. ఎన్ని పాలకవర్గాలు మారినా అదిగో ఇదిగో అంటున్నారు తప్ప..ఏ ఒక్కరూ సాధించలేకపోతున్నారు.. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

ఆ ఒక్కటీ.. సాధించలేకపోతున్నారు!



కలగా ఏఎంసీ గొడౌన్లు - పాలకవర్గాల మారినా ఫలితం సున్నా

తణుకు : తణుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ గిడ్డంగులు కలగానే మిగిలాయి. ఎన్నో పాలకవర్గాలు మారినా గిడ్డంగులకు చేసిన ప్రయత్నాలు నెరవేరలేదు. ఆదాయం పుష్కలంగా ఉన్నా కూడా గిడ్డంగులు నిర్మించుకోలేని స్థితిలో మార్కెట్ కమిటీ ఉంది. ఇప్పటి వరకు ఎన్ని పాలకవర్గాలు మారినా ఫలితం మాత్రం సున్నా. దీంతో గిడ్డంగులు రైతుల చిరకాల కోరికగానే మిగిలిపోయింది. మార్కెట్ కమిటీ భవనంతో పాటు గిడ్డంగులు లేని స్థితిలో తణుకు ఏఎంసీ ఉంది.


ప్రభుత్వ భూమి ఉంటే ఒకే..

మార్కెట్ కమిటీ గిడ్డంగుల నిర్మాణానికి ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వం వెంటనే అనుమతిస్తుంది. తణుకు పరిసర ప్రాంతల్లో ఎక్కడా అలాంటి భూములు లేవు. భూమి కొను గోలుకు ప్రభుత్వం అనుమతి వ్వడం లేదు. ఒక వేళ మార్కెట్ ధరకు రెట్టింపు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అవకాశం ఇస్తుంది. ఉదాహరణకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధర రూ. 30 లక్షలు ఉంటే దానికి రెట్టింపు రూ. 60 లక్షలు వరకు ప్రభుత్వం ఇస్తుంది. కాని క్షేత్రస్థాయిలో మార్కెట్ ధర రూ. 90 లక్షలు వరకు ఎకరం ధర ఉంది. దీంతో భూమి కొనుగోలుకు భారీ వ్యత్యాసం ఉంది. దీని వల్ల భూమి కొనుగోలుకు ప్రభుత్వం ఏ మాత్రం సుముఖంగా లేకపోవడం ప్రధాన కారణం.

నిధులున్నా..నిర్మించలేకపోతున్నారు..

తణుకు ఏఎంసీ పరిధిలో 33 గ్రామాలు ఉన్నాయి. వాటిలో తణుకు మండలంలోని పూర్తిగా ఉన్న గ్రామాలతో పాటు తణుకు మండలం 9 ,ఉండ్రాజవరంలో 11, పెంటపాడు మండలంలో 11, తాడేపల్లిగూడెంలో 2 గ్రామాలు కలిపి 33 గ్రామాలు ఉన్నాయి. మార్కెట్ కమిటీలో గిడ్డంగులు నిర్మించుకోవడానికి రూ. 17 కోట్ల వరకు నిధులు అందుబాటులో ఉన్నాయి. అయితే భూమి కొనుగోలుకు సంబంధించి రెవెన్యూ అధికారులు భూమిని గుర్తించి సేకరించాల్సి ఉంది. ఇదంతా చాలా సమయంతో కూడిన వ్యవహారం... దీంతో సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ప్రతీ సంవత్సరం మార్కెట్ కమిటీకి రూ. 5 నుంచి రూ. 6 కోట్లు వరకు ఆదాయం వస్తుంది. అయినా గొడౌన్ కలగానే మిగిలింది.

ప్రభుత్వమే నిర్ణయించాలి : బసవా రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్



గొడౌన్‌లు నిర్మించడానికి స్థల సేకరణకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. ఇక్కడ భూమి ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అందుకే ప్రభుత్వ నిర్ణయానికి వదిలేశాం.

ప్రభుత్వమే పరిష్కరించాలి : పాపారావు, ఏఎంసీ కార్యదర్శి

సంవత్సరాలు తరబడి సమస్య ఉంది. పలు ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టిలో పెట్టాం. అయితే పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల పనులు జాప్యం జరుగుతుంది. ప్రభుత్వ భూమి లేకపోవడం వల్ల ఇబ్బందులున్నాయి. దీనిని ప్రభుత్వమే పరిష్కరించాలి.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

తణుకు: ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు మూసివేత ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోరాడ సుధీర్ బాబు డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందన్నారు. ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేసి సంఘీభావం తెలిపాయన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. శివరాజు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు.తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. మణికంఠ, పి.వినయ్, కె.ప్రదీప్‌నాయుడు, సీహెచ్ సంజయ్, నాగరాజు,విడదాసి అశోక్, బురా అరవింద్ పాల్గొన్నారు.



చిట్టూరి ఇంద్రయ్య కళాశాలలో నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



అవగాహన సదస్సుకు హాజరైన సిబ్బంది

ఇంటి నెంబర్ల మార్పుపై సర్వే

తణుకు : ఇంటి నెంబర్లను శాస్త్రీయ పద్ధతిలో అమర్చుటకు అధికారులు ఇళ్ల వద్దకు వస్తే సహకరించాలని ఓఎస్‌డీ కె. వెంకటేశ్వర్లు అన్నారు.మునిసిపాలిటీలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇంటి నెంబర్లను శాస్త్రీయ పద్ధతిలో అమర్చుట, అన్ని భవనాల వివరాలు మ్యాపింగ్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని ఆర్‌వీ అసోసియేట్స్‌కు అప్పగించిందన్నారు.మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సర్వే జిల్లాల్లో ప్రథమంగా తణుకు పట్టణంలో చేపడుతున్నారన్నారు.

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

తణుకు: ప్రతీ ఉపాధ్యాయుడు కష్టపడి పనిచేసి ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి జయప్రభ అన్నారు. వేల్పూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.తమలం జాషువా జయకుమార్ మాట్లాడుతూ టీచర్లు ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లిపురాజు,బి.రవి ప్రసాద్, కె.మాధవి, కె.వరలక్ష్మి, దేవదత్తం, వి.నిర్మల, బి.శ్రీనివాసరావు,మార్రెడ్డి రాజు, బ్రహ్మానందం, రామలింగేశ్వరరావు, ఆర్.కృష్ణమోహన్, కె. వెంకటేశ్వర రావు, బేబి, సునీత, సుశీల పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

నేడు పుంతలో ముసలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

తణుకు అర్బన్ : సజ్జాపురం శివాలయం వీధిలో పుంతలో ముసలమ్మ విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నారు.ఈ మేరకు అమ్మవారి విగ్రహాన్ని సజ్జాపురం వీధుల్లో గురువారం ఊరేగించారు. కాకిలేటి హరనాథ్, సత్యవాణి,కాకిలేటి పెనుమాళ్లస్వామి, ప్రసాద్- శ్యామల,కాకిలేటి శ్రీనివాస్-గంగాభవాని దంపతులు శుక్రవారం ఉదయం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేస్తారు.



శాంతి ర్యాలీలో క్రైస్తవ భక్తుల నినాదాలు

క్రైస్తవుల శాంతి ర్యాలీ

తణుకు : మతాల జాబితాలో కులాలు చేర్చడం అన్యాయమని ఆర్‌సీఎం తణుకు విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ తంబిరాజు అన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న అక్రమ అణచివేతలు, క్రైస్తవ ఆస్తులపై జరుగుతున్న నష్టాల గురించి తణుకు బైపాస్ రోడ్డులో ఉన్న ఆర్‌సీఎం చర్చి నుంచి నరేంద్ర సెంటర్ వరకు గురువారం క్రైస్తవ భక్తులు శాంతి ర్యాలీ చేశారు.అనంతరం తహసీల్దార్ సత్యవతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తంబిరాజు మాట్లాడుతూ క్రైస్తవుల్లో ఉన్న పేదవారికి రిజర్వేషన్‌ల సౌకర్యం కల్పించాలన్నారు. క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ అమర్,ఎస్ఎఫ్ఎస్ ప్రిన్సిపాల్ సుందరరావు, కౌన్సిలర్ పెరవలి రామకృష్ణ, బొడ్డు విక్టర్‌బాబు, చదలవాడ నాని, సింహాద్రి సుబ్బారావు, ఆకుల రాయుడు, ముళ్లపూడి సురేష్, ఎస్.రవి, ఎన్. కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

17న అత్తిలి, పాలూరు వక్ఫ్ భూములకు వేలంపాట

తహసీల్దార్ కనకరాజు

అత్తిలి: మండల పరిధిలో అత్తిలి, పాలూరులో ఉన్న వక్ఫ్ భూములకు ఈనెల 17వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్టు గురువారం ఓ ప్రకటనలో తహసీల్దార్ కనకరాజు పేర్కొన్నారు. అత్తిలిలో 21.67 ఎకరాలకు పాలూరుకు చెందిన 4 ఎకరాల భూముల వక్ఫ్ భూములను తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తున్నామన్నారు. పాటలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు ఒకరోజు ముందుగా పది వేలు దరావత్తు చెల్లించాలన్నారు. ఏడాదిపాటు సాగు చేయడానిక ఈ పాట నిర్వహిస్తున్నామని తెలిపారు.

శ్మశాన రహదారి గోతులమయం

• వర్షం వస్తే చిత్తడే.. • ఆరవల్లి వాసులకు ఇక్కట్లు
• పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు, కూలీలకు తప్పని ఇబ్బందులు


గోతులమయంగా మారిన శ్మశానానికి వెళ్లే రహదారి

అత్తిలి : ఆరవల్లి గ్రామంలో శ్మశానానికి వెళ్లే రహదారి గోతులమయంగా తయారయింది. గ్రామంలో ఎవరైనా చనిపోయిన వారిని ఈ రోడ్డుమీదుగా తీసుకెళ్లాలంటే నరక ప్రాయంగా అనిపిస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇక వర్షం వస్తే రహదారి చిత్తడిగా మారుతోంది. గోతులలో నిలబడిన నీళ్లతో సైకిల్ మీద వెళ్లే వారికి సైతం ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ రోడ్డు శ్మశానాలకు వెళ్లేవారితో పాటు పంట పొలాలకు గోస్తనీ నది కాలువ దాటి కొంతమంది ఇదే దారి మీదుగా వెళ్లాలి. పంట ఉత్పత్తులు తెచ్చుకోవడం మాట అలా ఉంచి కనీసం వెళ్లి వచ్చేందుకు అయినా రోడ్డును మెరుగుపరిస్తే బాగుండును అని రైతులు కూలీలు తమ ఆవేదనను వెలుబుచ్చుతున్నారు. దంతిపల్లి ,ఉనికిలి, ఆరవల్లి, స్కిన్నెరపురం, కంచుమర్రు తదితర గ్రామాల రైతులు ఈ దారి మీదుగా పొలాలకు ఎక్కువగా వెళుతుంటారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.


అత్తిలిలో మట్టిని తొలగిస్తున్న మిషన్

ముమ్మరంగా మట్టి తొలగింపు పనులు

అత్తిలి : మార్టేరు-పెంటపాడు ఆర్ అండ్‌బీ రహదారిపై మట్టి తొలగింపు పనులు గురువారం ముమ్మరంగా సాగుతున్నాయి. రోడ్డు మార్జిన్ అభివృద్ధి పనులను అత్తిలి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టింది. డెల్టా ఆధునికీకరణ పనుల్లో భాగంగా కాలువల్లో పూడిక తీసిన మట్టిన రోడ్డు వెంబడి వేశారు. వర్షాలకు మట్టి కరిగి రోడ్డుపైకి చేరడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో రోడ్డుపై నీరు నిలిచిపోతుంది. దీంతో పంచాయతీ అధికారులు కార్యదర్శి ఏకే రామయ్య పర్యవేక్షణలో మట్టి తొలగింపు పనులను చేపట్టారు. డీఆర్‌డీఏ నుంచి మండలానికి మంజూరు చేసిన బాబ్‌కాట్ మిషన్‌తో మట్టిని తొలగించారు.

అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం

జడ్పీటీసీ చుక్కా సాయిబాబు


పింఛన్‌లు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సాయిబాబు

ఇరగవరం : మండలంలో అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని జడ్పీటీసీ చుక్కా సాయిబాబు అన్నారు. గురువారం 316 పింఛన్లను ఆయా గ్రామాల్లో జన్మభూమి కమిటీ, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రేలంగిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉండే పింఛన్లను టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు రెట్లు పెంచిందన్నారు. ఆసరా లేని వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు పింఛన్ ఒక భరోసా కల్పించిందన్నారు. తూర్పువిప్పర్రులో 25, ఏలేటిపాడు 15, గోటేరు 15, అయినపర్రు 15, ఇరగవరం 37, కె.ఇల్లిందలపర్రు 40, కె.కుముదవల్లి 15, కాకిలేరు 12, కంతేరు 15, కత్తవపాడు 10, కావలిపురం 10, కొత్తపాడు 10, ఓగిడి 15, పేకేరు 9, రేలంగి 65, సూరంపూడి 8 మంజూరయ్యాయి. పింఛన్ పంపిణీ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బొల్లా రాము (దత్తుడు), ఏడుకొండలు, ఆకేటి నర్సింహారావు, యుద్ధం శ్యామల, పట్టెం కనకరత్నం, గుడిమెట్ల ఆదిలక్ష్మి, కునుకు నాగకృష్ణ, మైనం పాము, బొల్లా వెంకటలక్ష్మి, వడ్డె మార్కెండేయులు, అడ్డాల మెంటారావు, ఆయా గ్రామాల్లోని నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

గృహ లబ్ధిదారులను గుర్తించేందుకే సర్వే

తహసీల్దార్ కనకరాజు

అత్తిలి : ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే చేస్తున్నట్టు గురువారం ఓ ప్రకటనలో తహసీల్దార్ జి. కనకరాజు తెలిపారు. గతంలో నిర్వహించిన ప్రజా సాధికారిత సర్వేలో గుర్తించిన అభ్యర్థుల వివరాల ఆధారంగా మండలంలోని పలు గ్రామాల్లో మూడు బృందాలుగా పర్యటించి అర్హుల జాబితా సిద్ధం చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 12 గ్రామాల్లో సర్వే పూర్తయిందని ఆయన తెలిపారు.


హెచ్‌ఎం త్రివిక్రమరావును సన్మానిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు

హెచ్‌ఎం త్రివిక్రమరావుకు సన్మానం

అత్తిలి : విధి నిర్వహణలో విశిష్ట సేవలందించి ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమని జడ్పీటీసీ సభ్యురాలు మేడపాటి కృష్ణకుమారి అన్నారు. గురువారం ఆరవల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జె. త్రివిక్రమ్‌రావు బదిలీ అయిన సందర్భంగా సత్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ ఎనిమిదేళ్ల పాటు పాఠశాలలోని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. సమావేశంలో సర్పంచ్ నీతిపూడి మరియమ్మ, ఎంపీటీసీ సభ్యులు వెలగల వెంకటలక్ష్మి, హేమలత, వి.అప్పలరాజు, కర్రి కృష్ణారెడ్డి, ధనరాజు, సూర్యనారాయణ, మహేష్, శాంతి ప్రియ, గ్రంథ పాలకుడు చినబాబు, ఎస్‌ఎంసీ చైర్మన్ మాధవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన చేయకూడదు

ఎంపీడీవో విజయలక్ష్మి


ఇరగవరంలో మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ

ఇరగవరం : గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన చేయడం మంచిది కాదని దాని ద్వారా అనారోగ్యాలు బారినపడే ప్రమాదం ఉందని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి అన్నారు. గురువారం ఇరగవరం గ్రామంలో బహిరంగ మల విసర్జన నివారణ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అవుతున్నా కూడా స్త్రీలు బయటకు వెళ్లడం, పురుషులు, పిల్లలు కూడా బయటే మలవిసర్జన చేయడం చాలా బాధాకరమన్నారు. వీటి వల్ల గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ భాస్కర్ ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపధికన ప్రతీ ఒక్క గ్రామంలో కూడా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిచామన్నారు. ఇంకా ఎవరైనా నిర్మించాల్సి ఉంటే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కొంతమంది మరుగుదొడ్డి ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోవడం లేదన్నారు. అటువంటి వారికి అవగాహన కల్పించేందుకే ఈనెల 15వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తానేటి దాసు, టీడీపీ మండలాధ్యక్షుడు వేండ్ర నాగ రాజేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, ఈవోపీఆర్‌డీ సూర్యనారా యణమూర్తి, సెక్రటరీ వెంకటేష్, జనార్ధన్, బాబి, మండల రిసోర్సుపర్సన్‌లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అటూ.. ఇటూ..

పాత్రికేయులకు బీమా కార్డులు

ఏలూరు రూరల్: జిల్లాలో జర్నలిస్టుల సమగ్ర బీమా పథకంలో దరఖాస్తు చేసిన పాత్రికేయులకు ఈనెల 12 నుంచి సమగ్ర బీమా కార్డులు అందిస్తామని జిల్లా సమాచార పౌర సంబంధ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.భాస్కర నరసింహం తెలిపారు. జర్నలిస్టుల సమగ్ర బీమా పథకానికి దరఖాస్తు చేసిన పాత్రికేయులు ఈనెల 12 నుంచి కార్యాలయం పనివేళల్లో కార్డులు అందిస్తామని తెలిపారు.

విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

ఏలూరు రూరల్: విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ఉపాధ్యాయ వృత్తిలో అలక్ష్యం ఉండకూడదని ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అపుస్మా) ఏలూరు జోన్ అధ్యక్షుడు మార్మాని నాగ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఏపీ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఏలూరు జోన్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల్లో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, 25 ఏళ్ల పైబడి విద్యా సంస్థలు నిర్వహిస్తున్న కరస్పాండెంట్లకు గురువారం స్థానిక వైఎంహెచ్‌ఎ హాలులో జరిగిన టీచర్స్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రాం (టీఈపీ) కార్యక్రమంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేల మంది తల్లిదండ్రులు వారి పిల్లల బాధ్యత ఉపాధ్యాయుల భుజస్కంధాలపై పెడతారన్నారు. ఉపాధ్యాయులు అలక్ష్యాన్ని విడనాడి నిబద్ధతతో పనిచేయాలన్నారు. అపుస్మా ఉపాధ్యక్షుడు ఎంబీఎస్.శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఏ పనికైనా ఏలూరు జోన్ ప్రథమ స్థానంలో ఉందన్నారు.



గురు బోధ



క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలి

కేవీఆర్‌కేఎం రాజన్‌రాజు, ఉపాధ్యాయుడు
1 వార్డు ఎంపీపీ స్కూల్, పెంటపాడు

ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలి. ప్రతీ విద్యార్థిని తమ సొంత పిల్లలుగా భావించి విద్యాబోధన చేయాలి. చదువులో వెనుక బడి ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సమగ్రమూల్యాకనంలో ఉంచే ప్రాజక్టు వర్కులు ఖర్చుతో కూడుకుని ఉండటం వల్ల విద్యార్థులతో పాటూ వారి తల్లిదండ్రులు కూడా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విధానంలో మార్పు తీసుకురావాలి.

● పెంటపాడు



యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకాన్ని ఎగరవేస్తున్న నాయకులు

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

తాడేపల్లిగూడెం అర్బన్ : యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జడ్పీ హైస్కూల్ ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ముత్యాల రామకృష్ణ మాట్లాడుతూ యూటీఎఫ్ 44వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకోవడం అభినందనీయమన్నారు. యూటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో అలుపెరుగని పోరాటాలు చేసిందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి టి.శివప్రసాద్, పట్టణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు జయరాజు, ఎస్‌కే ఆలీషా, రంగారావు, పెంటపాడు అధ్యక్షుడు మురళీకృష్ణ, పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

పెంటపాడు : పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. గురువారం మౌంజీపాడు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాతూరి మాట్లాడుతూ ప్రభుత్తం నిర్దేశించిన వ్యవధిలోనే పిల్లలందరికి వ్యాక్సిన్ వేయడం పూర్తి చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అరోగ్య సిబ్బంది విద్యార్థులకు వ్యాక్సిన్‌లు వేసి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల రామకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ వెంకట్రావు, హెచ్‌ఎం శంకర్రావు, అంగన్‌వాడీలు ఉషా, దేవి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు నిర్మిస్తే జైలు

మునిసిపల్ కమిషనర్ బాలాజీ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ

తాడేపల్లిగూడెం అర్బన్ : అక్రమ కట్టడాలు నిర్మించిన ఏడుగురికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించినట్టు మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ తెలిపారు. మునిసిపల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో మునిసిపల్ అనుమతులు తీసుకోకుండా అక్రమ కట్టడాలు ఏడుగురు కట్టారన్నారు. వీరిపై 2014-15 సంవత్సరంలో కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఒక్కొక్కరికి రూ.5వేల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష కోర్టు విధించినట్టు తెలిపారు. అనధికారికంగా ఇళ్లు నిర్మించుకోవడం నేరమన్నారు. మునిసిపల్ అనుమతి తీసుకుని మాత్రమే పట్టణంలో ఇళ్ళు నిర్మించుకోవాలని ఆమె సూచించారు.

19లోగా ఖాళీస్థలా శుభ్రం చేసుకోండి... ఈనెల 19వ తేదీలోపు మునిసిపాలిటీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను ప్రైవేటు స్థల యజమానులు శుభ్రం చేసుకోవాలన్నారు. దీని వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని, అలా చేసుకోని పక్షంలో మునిసిపాలిటీ స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని కమిషనర్ తెలిపారు.

ప్లాస్టిక్ వాడితే చర్యలు.. పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిషేధించిందన్నారు. వ్యాపార యజమానులు, కొనుగోలుదారులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే దిశగా ప్రయత్నించాలని, లేని పక్షంలో లైసెన్స్‌లు కూడా రద్దు చేసే అవకాశం ఉందన్నారు. పట్టణంలో సాయంత్రం సమయంలో కూడా వ్యాపారకూడలి వద్ద పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. దీనికోసం పారిశుధ్య సిబ్బంది వెహికల్ ఏర్పాటు చేశామన్నారు.

16 నుంచి ఇంటర్వ్యూలు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ దరఖాస్తులు తీసుకునేందుకు జూలై31వ తేదీతో గడువు ముగిసిందన్నారు. బెనిఫిట్ లిస్ట్ పూర్తి చేసినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 3,112 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 2నుంచి 15వ తేదీ వరకు బ్యాంకు మేనేజర్లకు లిస్టులు అందిస్తామన్నారు. 16 నుంచి 31వ తేదీ వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు విధిగా బయోమెట్రిక్ వేయాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 15వ తేదీలోపు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. 15వ తేదీ నుంచి 31వ తేదీ మధ్య లోన్ గ్రౌండింగ్ చేపట్టాల్సి ఉందన్నారు. 2015-16సంవత్సరంలో మంజూరైన యూనిట్‌లకు సంబంధించి వెరిఫికేషన్ కార్యక్రమం జరుగుతోందన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్‌యోజనకు 1684 డీడీలు.. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద ఇళ్ళు నిర్మించుకునే లబ్ధిదారులు ఇప్పటి వరకు 1,684 మంది డీడీలు తీసి రూ.2,82,93,500లు ఇచ్చారన్నారు. వీటిలో ఎ.కేటగిరి కింద 462, బి.కేటగిరి కింద 1,999, సి కేటగిరి కింద 1,023 మంది డీడీలు ఇచ్చారన్నారు. మిగిలిన వారు ఈనెల 15లోపు చెల్లించాలన్నారు. అయితే వరుస సెలవులు రావడం వల్ల కలెక్టర్ ఆదేశాల మేరకు గడువు పెంచే అవకాశం ఉందని తెలిపారు.

హ్యాపీసండేలో విధిగా పాల్గొనాలి.. ప్రతీ ఆదివారం నిర్వహించే హ్యాపీ సండే కార్యక్రమంలో విధిగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,అధికారులు, సిబ్బంది, పట్టణంలోని ప్రజలు పాల్గొనాలని కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ కోరారు. దీనివల్ల అందరూ ఒక్కచోట చేరి ఆహ్లాదకరంగా ఆదివారం రోజున సంతోషంగా గడిపేందుకు అవకాశం ఉంటుందన్నారు. పట్టణంలో ఫౌండేషన్ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాలకు రంగులు వేయించే కార్యక్రమంతో పాటు చిల్డ్రన్ ట్రాఫిక్ పార్కును హౌసింగ్ బోర్డులో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పట్టణంలో ఫైబర్ నెట్ గిడ్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.దీనివల్ల ఇంటర్నేట్, కేబుల్, ఫోన్‌వంటివి పట్టణ ప్రజలకు ఉపయోగపడతాయన్నారు.దీని కోసం రూ.4వేలతో సెటప్ బాక్సు ఒకేసారి వేసుకోవచ్చునన్నారు. వీలుపడని పరిస్థితుల్లో నెలకు రూ.100ల వంతున చెల్లించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏసీపీ మధుసూధనరావు, టీపీవో నాగశాస్త్రిలు పాల్గొన్నారు.

‘మద్దాల’ నాటక ప్రదర్శనలు అజరామరం



సంతాప సభలో మాట్లాడుతున్న బుద్దాల వెంకటరామారావు

తాడేపల్లిగూడెం టౌన్ : కళాకారుడిగా తాడేపల్లిగూడెం పట్టణానికి ఎనలేని కీర్తి సాధించిపెట్టిన ఘనత నటరత్న మద్దాల రామారావుకే దక్కుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మద్దాల రామారావు సంతాప సభ వీకర్స్ కాలనీలోని యర్రా నారాయణస్వామి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో కళాకారుడు అడ్డగర్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. తొలుత మద్దాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సంతాప సభలో వక్తల నివాళి

అనంతరం జిల్లా సాంస్కృతిక మండలి సభ్యుడు బుద్దాల వెంకటరామారావు మాట్లాడుతూ సినీరంగంలోని నాటి ప్రముఖులతో సమానమైన ఆదరణను నాటకరంగం నుంచి మద్దాల సాధించడం గూడెం పట్టణానికే గర్వకారణమన్నారు. ఆయన ప్రదర్శనలు నేటికీ అజరామరమని అభివర్ణించారు. వక్తలు మాట్లాడుతూ ప్రతినాయక పాత్రల స్వభావాన్ని పరిపూర్ణంగా పుణికిపుచ్చుకున్న మహామనిషి మద్దాల అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కళాకారులు హాజరయ్యారు. విదేశాల నుంచి కూడా సంతాప సందేశాలు వచ్చాయి. కార్యక్రమంలో కర్రి ప్రభాకర బాలాజీ, ఖండభట్టు శ్రీనివాసరాజు, బొడ్డేపల్లి అప్పారావు, హరిబాబు, పెద్దోజు శ్రీనివాస్, నాగేంద్ర, వాలి సుబ్బారావు, నక్కా కృష్ణమూర్తి పాల్గొన్నారు.



కొట్టును పరామర్శిస్తున్న మంత్రులు గంటా శ్రీనివాసరావు, మాణిక్యాలరావు

‘కొట్టు’ను పరామర్శించిన మంత్రులు

తాడేపల్లిగూడెం అర్బన్ : వైసీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త కొట్టు సత్యనారాయణను మంత్రులు గంటా శ్రీనివాసరావు, పైడికొండల మాణిక్యాలరావు గురువారం పరామర్శించారు. ఇటీవల కొట్టు సత్యనారాయణ తండ్రి కొట్టు వెంకటేశ్వరరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. గూడెం వచ్చిన విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు నివాసానికి వెళ్ళారు.అనంతరం కొద్దిసేపు రాష్ట్ర పరిస్థితులపై ముచ్చటించుకుని అనంతరం వీరిద్దరూ కలిసి కొట్టు సత్యనారాయణ నివాసానికి వెళ్లి కొట్టును పరామర్శించారు.

వైసీపీ నాయకుల పరామర్శ.. కొట్టు సత్యనారాయణను అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకుడు వలవల బాబ్జి పరామర్శించారు. ఆయనతో పాటు ఉండి వైసీపీ సమన్వయ కర్త పాతపాటి సర్రాజు, వైసీపీ మహిళా విభాగం జిల్లా నాయకురాలు పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి పరామర్శించిన వారిలో ఉన్నారు.

శంకరంబాడి సుందరాచారి జయంతి

తాడేపల్లిగూడెం టౌన్ :
శంకరంబాడి సుందరాచారి రచన చేసిన రాష్ట్ర గీతం మా తెలుగు తల్లికి మల్లెపూదండ తేటగీతితో రాశారని, ఆయన రచనల్లో ఇది మణిపూస వంటి దని మహిళా గోయెంకా కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఎంఎస్వీ సూర్యకుమారి అన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జేవీ జయంతికుమారి అధ్యక్షతన గురువారం శంకరంబాడి సుందరాచారి జయంతి నిర్వహించారు. సూర్య కుమారి మాట్లాడుతూ అమితమైన ఆత్మవిశ్వాసం సుందరా చారి గుణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

133 చెట్లకు రంగులు

తాడేపల్లిగూడెం టౌన్ : పరిశుభ్రత- పచ్చదనంతో పాటు చెట్లను రంగులతో అలంకరించడం మంచిసంప్రదాయమని జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అవిడి శ్రీరామ చంద్రమూర్తి అన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని 133 చెట్లను ఎన్‌సీసీ విద్యార్థులు బ్యూటిఫికేషన్ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఎన్‌సీసీ అధికారి కేవీ గణపతిరావు పర్యవేక్షణలో ఎన్ సీసీ క్యాడెట్లు 18 మంది చెట్లకు రంగులు వేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ కార్యదర్శి ఏవీ రామరాజు, సంయుక్త కార్యదర్శి డి.నరసింహమూర్తి,జె.సుజాత పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

తాడేపల్లిగూడెం టౌన్ : పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్ఐ, ఏఎస్‌ఎఫ్ఐ సంస్థలు సంయుక్తంగా పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరుతూ ఐక్య కార్యాచరణ కమిటీల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. దీనిలో భాగంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి రూపాశంకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు ఎర్ర తివాచీ పరుస్తోందని దుయ్యబట్టారు. ఎస్‌ఎఫ్ఐ పట్టణ నాయకుడు సీహెచ్ భరత్ మాట్లాడుతూ ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో విద్యార్థి నాయకులు జవ్వాది మహాగణేష్,ప్రశాంత్, పసలపాటి ప్రసాద్, సయ్యద్ ఇబ్రాన్, ఎస్కే షరీఫ్, శివ, కైగాల ప్రసాద్, వీఆర్ఎస్ రాజు, డీఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, లోవరాజు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
తాడేపల్లిగూడెం
శుక్రవారం 11 ఆగస్టు 2017
తాడేపల్లిగూడెం రూరల్ । పెంటపాడు ।

పెరిచర్ల ఫౌండేషన్ సేవలు అభినందనీయం

తాడేపల్లిగూడెం టౌన్ : పెరిచర్ల ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని కాపు కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ నాయకుడు యర్రా నవీన్ అన్నారు. 33వ వార్డు పెరిచర్ల ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థికసాయం, బియ్యం, తదితరాలను నవీన్ చేతుల మీదుగా అందించారు. తొలుత జన్మదిన కేక్‌ను నవీన్ కట్ చేశారు. అనంతరం ఫౌండేషన్ తరపున బియ్యం, నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాపు యువత నాయకులు లక్కంశెట్టి కిరణ్ కుమార్, బుద్దాల విజయబాబు, మహ్మద్, కాళ్ళ గోపీకృష్ణ, ఎల్.మధుబాబు, బి.వెంకటేష్, గురజాడ బ్రహ్మాజీ పాల్గొన్నారు.

మురుగు వెళ్లే దారేది...!

- అవుట్‌లెట్ ఏర్పాటులో అలసత్వం
- భూగర్భ డ్రైయినేజీ నుంచి కదలని నీరు
- లింగారాయుడుగూడెం గ్రామస్తులు ఇబ్బందులు






మురుగు పారుదలకు కేటాయించిన స్థలం, (ఇన్‌సెట్‌లో) నిలిచిన మురుగునీరు

తాడేపల్లిగూడెం రూరల్ : దండగర్ర శివారు లింగారాయుడుగూడెంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భూగర్భ డ్రైయినేజీ మురుగువెళ్లే దారి లేక నిరుపయోగంగా మారింది. జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఈ గ్రామానికి మండలంలోనే తొలి దశలో భూగర్భ డ్రైయినేజీ నిర్మాణానికి కృషి చేశారు. ఈ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ఎవరూ రాకపోవడంతో అప్పటి ఎంపీపీ పరిమి రవికుమార్ ఆధ్వర్యంలో పనులు పూర్తి చేశారు. అనుకున్న సమయానికి పనులు కూడా పూర్తయ్యాయి. అయితే డ్రైయిన్‌లో నుంచి నీరు బయటకు వెళ్లే మార్గం లేక పోవడంతో గ్రామ శివారులో ఒక ప్రాంతం చెరువుగా చేసి మురుగునీటి కోసం ప్రతిపాదించారు. ఆ పనులు నేటికీ ప్రారంభించకపోవడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోతోంది. వర్షాల సమయంలో నీరు రోడ్లపైకి చేరి నడవడానికి ఇబ్బందిగా మారుతుండటం, ఇళ్ల మధ్యలో చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అవుట్‌లెట్ ఏర్పాటు చేస్తే తమ గ్రామానికి మురుగు సమస్య తీరుతుందని స్థానికులు కోరుతున్నారు.

అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేయాలి



మైనం నరసయ్య, స్థానికుడు

భూగర్భ డ్రైయినేజీ పనులు బాగానే ఉన్నాయి. కానీ అవుట్‌లెట్ ఏర్పాటు చేయడంలో అలసత్వం వహించడంతో మురుగునీటి పారుదల సమస్య ఏర్పడింది. పాలకులు దీనిని గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలి.

త్వరలోనే పూర్తిచేస్తాం..



టీవీ రమణ, సర్పంచ్, దండగర్ర

చెరువు తవ్వేందుకు రెండుసార్లు ప్రయత్నం చేశాం. మిషన్ దిగబడిపోవడంతో పని ముందుకు సాగలేదు. త్వరలోనే పూర్తిచేస్తాం.

చంద్రన్న రైతు క్షేత్రం సందర్శన

తాడేపల్లిగూడెం రూరల్ : ఖర్చులు తగ్గించుకుని ఆదాయం పెంచడమే చంద్రన్న రైతు క్షేత్రాల నిర్వహణ లక్ష్యమని ఏడీఏ పి.మురళీకృష్ణ పేర్కొన్నారు. వెంకట్రామన్నగూడెంలోని మారోతు నాగేశ్వరరావు పొలంలో చంద్రన్న రైతు క్షేత్రాన్ని గురువారం సందర్శించారు. ఏవో రాజారావు, ఎంపీఈవో రాముడు, ఉపసర్పంచ్ మరిడి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

ప్రజాసాధికారత గ్రామ సభలు

పెంటపాడు : హౌసింగ్ ప్రజాసాధికారిత గ్రామసభలు గురువారం మీనవల్లూరు, బి.కొండేపాడు, చింతపల్లి, ముదునూరు, ఆకుతీగపాడు, కె.పెంటపాడు గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో మల్లికార్జునరావు, ఏవో మోహన్‌రావు, హౌసింగ్ ఏఈ నాగేంద్ర ప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ జయరాజు పాల్గొన్నారు.

చదువుపై శ్రద్ధ కనపర్చాలి

పెంటపాడు : విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్ అన్నారు. పెంటపాడులోని ఎస్సీ బాలురు, బాలికల సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు గురువారం నవీన్ తన పుట్టిన రోజు సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాపునాడు మండల కార్యదర్శి కుదుళ్ళ సత్యనారాయణ, పాలూరి మురళి, కుదుళ్ళ నారాయణ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడేపల్లిగూడెం రూరల్ : వృద్ధుల మధ్య తన పుట్టిన రోజు చేసుకోవడం ఆనందంగా ఉందని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్ పేర్కొన్నారు. పడాల జీవన సంధ్య వృద్ధాశ్రమంలో గురువారం నవీన్ పుట్టిన రోజు వేడుకలు చేసుకున్నారు. కౌన్సిలర్ యెగ్గిన నాగబాబు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, యెగ్గిన నానాజీ, పడాల ఉపసర్పంచ్ కామిశెట్టి ఉమాశంకర్, మాజీ సర్పంచ్ తన్నీడి సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారం

ఎంపీడీవో రామాంజనేయశర్మ



దండగర్రలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్ : బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారమని దానిని నిర్మూలించేందుకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ పేర్కొన్నారు. బహిరంగ మలవిసర్జన నివారణ వారోత్సవాల్లో భాగంగా మండలంలో పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై వక్తృత్వ పోటీలు నిర్వహించి గ్రామాల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు. నవాబుపాలెం, జగన్నాథపురం, నీలాద్రిపురం, పెదతాడేపల్లి, మారంపల్లి, నందమూరు, కృష్ణాయపాలెంలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. దండగర్ర, మాధవరం, ఉప్పరగూడెం, అప్పారావుపేట, ఆరుగొలనులో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. సర్పంచ్‌లు టీవీ రమణ, కొలూరి పరిమళ, రాపక కృష్ణ, పులి రత్నమాణిక్యాంబ, ఎంపీటీసీ బాతురెడ్డి మార్తమ్మ, కర్రి భార్గవి, ఉప సర్పంచ్ పిల్లా రాంబాబు, పాల్గొన్నారు.



నవాబుపాలెంలో వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

661 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

తాడేపల్లిగూడెం రూరల్ : తట్టు, రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ అంతా చేయించుకోవాలని మాధవరం పీహెచ్‌సీ వైద్యాధికారి కె.విజయకుమార్ పేర్కొన్నారు. మండలం లోని దండగర్ర, నవాబుపాలెం, కృష్ణాయపాలెం గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్‌లను వేయించారు. గురువారం 779 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయడం లక్ష్యం కాగా 661 మందికి వ్యాక్సిన్ వేసినట్టు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు టీవీ రమణ, పి.వెంకటలక్ష్మి, రెడ్డి వెంకటలక్ష్మి, ఎంపీహెచ్ఈవో పి.కృపావరం, సూపర్‌వైజర్‌లు ఎన్.జోసెఫ్, ఈ.సుజాత, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వ్యాక్సిన్ వేయడంలో శ్రద్ధ వహించాలి

పెంటపాడు : మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీలో ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని వర్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మోనటరింగ్ సభ్యుడు (డబ్ల్యూహెచ్‌వో) ఎన్.మస్తాన్ రావు అన్నారు. పెంటపాడు పీహెచ్‌సీ పరిధిలోని జట్లపాలెం యూపీ పాఠశాల, మౌంజిపాడు ప్రాథమిక పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు వేసే వ్యాక్సిన్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో శామ్యూల్‌రాజు, సూపర్‌వైజర్ వెంకట్రావు, హెల్త్ అసిస్టెంట్ తేజోనాథ్, హెచ్ఎం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ సర్వే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక

తహసీల్దార్ పాశం నాగమణి

తాడేపల్లిగూడెం రూరల్ : ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో పల్స్ సర్వే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తహసీల్దార్ పాశం నాగమణి తెలిపారు. నందమూరు, ఆరుళ్ల, కృష్ణాయపాలెం, వెంకట్రామన్నగూడెం, జగన్నపేట, రామన్నగూడెం, కొండ్రుప్రోలు, ఎల్.అగ్రహారం, పడాల గ్రామాల్లో హౌసింగ్ ఇళ్ల కేటాయింపుపై గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను ప్రకటించి ఆ లబ్ధిదారుడికి ఇల్లు ఉన్నది లేనిది సర్వే ప్రకారం చూసి వచ్చేది రానిది తెల్పి చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, హౌసింగ్ ఏఈ వి.రాంబాబు, ఏవో బి.రాజారావు, ఈవోపీఆర్డీ రవికుమార్, సర్పంచ్‌లు గూడవల్లి కనకదుర్గ, అరుణకుమారి, రెడ్డి వెంకటలక్ష్మి, మందాల శ్రీనివాస్, ముళ్లపూడి కృష్ణమోహన్, మరకుర్తి వెంకటలక్ష్మి, పల్లి లక్ష్మి, పులి రత్నమాణిక్యాంబ, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం చేయండి

ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి

పెంటపాడు : తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. పెంటపాడు కూనాకారపేటలోని పాస్టర్ యెహెజ్కేల్ నివాసం వద్ద గురువారం గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా సాంబశివరావు అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న మాట్లాడుతూ రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నారన్నారు. టీడీపీ తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి కృష్ణవేణి మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారన్నారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్‌కుమార్, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి సంపత్‌రావు కృష్ణారావు, మండల తెలుగు రైతు, యువత అధ్యక్షులు నల్లమిల్లి చినగోపిరెడ్డి, కొనకళ్ళ హరినాథ్, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత సత్యనారాయణ, వార్డు సభ్యులు మేరి, టీడీపీ నాయకులు చీపుర్ల శ్రీనివాస్, పొలిమాటి అభిమన్యుడు, వాసు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి

బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఐసీడీఎస్ అధికారులు

తాడేపల్లిగూడెం రూరల్ : నీలాద్రిపురం శివారు కృష్ణాపురంలో బాల్య వివాహాన్ని ఐసీడీఎస్ అధికారులు గురువారం అడ్డుకున్నారు. పెదతాడేపల్లికి చెందిన ఒక యువకుడితో కృష్ణాపురానికి చెందిన ఒక యువతికి ఈనెల 12న వివాహం నిశ్చయించారు. అయితే పెండ్లికుమార్తె మైనర్ కావడంతో స్థానికుల ఫిర్యాదుతో ఇరు కుటుంబాలకు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి బాలికను ఏలూరు చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి తరలించారు.



గురు బోధ



విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించాలి

ఆర్వీఎస్, నారాయణ,
ఉపాధ్యాయుడు, ఆకివీడు

విద్యార్థులు నైతిక విలువల ప్రాముఖ్యతను గుర్తించి వాటిని పెంపొందించుకోవాలి. తద్వారా ఉన్నత వ్యక్తిత్వం గల పౌరులుగా వారు ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహద పడగలరు. ఉపాధ్యాయులు కూడా ఆ దిశగా విద్యార్థులను చైతన్య పర చాలి. అందరితో స్నేహం భావంతో మెలగాలి. పెద్దలతో, తల్లి దండ్రులు గురువుల పట్ల గౌరవం తో నడుచుకోవాలి. క్రమశిక్షణ పట్టుదల అంకితభావంతోనే ఉన్నత లక్ష్యాలను సాధించడం సాధ్యమని తెలుసుకోవాలి. చదువుతో పాటు విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న అంశాల్లో ప్రావీణ్యం సాధించేందుకు కృషి చేయాలి. సమైక్యతా భావం బలపడటం ద్వారానే బలమైన జాతి నిర్మాణం జరుగుతుంది. చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. వాటిని గౌరవించి అనుగుణంగా నడవాలి.

● ఆకివీడు రూరల్

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
,, రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఫిదా
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	-----



పెదఅమిరంలో పశుగ్రాస క్షేత్రం

పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు పాట్లు

కాళ్ళ : గ్రామాల్లో పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు అధికారులు పడరాని పాట్లు పడుతున్నారు. మండల వెలుగు పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ప్రతీ గ్రామంలో పాడిపరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గ్రామానికి 5ఎకరాలు చొప్పున పశుగ్రాస క్షేత్రానికి కేటాయించేలా స్థలాన్ని సేకరించే పని అధికారులకు అప్పగించింది. సొంతభూమి, కౌలుభూమి, ఎకరం భూమి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులుగా నిర్ణయించారు. డెల్టాలో ఎక్కువగా ఆక్వారంగం విస్తరించడంతో పశుగ్రాసానికి స్థలమే దొరకడం లేదు. ఇక్కడ ఎకరం చెరువు లీజు రూ.లక్ష వరకు ఉంది. ప్రభుత్వం కౌలు లీజు రూ.50వేలు పశుగ్రాసం పెంచే రైతుకు రెండు దఫాలుగా అందించేలా ప్రభుత్వం నిర్ణయించింది. డ్వాక్రాగ్రూపు ద్వారా మహిళలు పశుగ్రాసాలు పెంచి పోషిస్తారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులు అందిస్తారు. ఉపాధి కూలీలు పనిదినాలు, విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందిస్తుంది. పండించిన గడ్డి గ్రామాల్లో ఒక కేజీ గడ్డి రూపాయికి విక్రయించాలి. భీమవరం డివిజన్‌లో 1250 ఎకరాలు కేటాయించాల్సి ఉండగా 144 ఎకరాలకే పశుగ్రాసం కోసం అనుమతి లభించింది. చేపల చెరువు గట్లు, ముంపు ప్రాంతాలు, పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు అనువుగా ఉండవని అధికారులు నిర్ణయించారు. వేసవిలో నీటి సదుపాయం కలిగిన భూములే పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు అనువుగా ఉంటాయని అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వం నిర్ణయించిన లీజు ధరకు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదనితో

మీ- సేవలో రూ. 35 చెల్లించి దరఖాస్తు చేస్తే టైటిల్ డీడ్

● కాళ్ళ తహసీల్దార్ ఎంవీ తిలక్

కాళ్ళ : కాళ్ళ మండలంలోని రైతులు పొలానికి సంబంధించి పట్టాదారు పాస్‌పుస్తకం, టైటిల్ డీడ్ పొందాలంటే మీ సేవలో రూ.35లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎంవీ తిలక్ గురువారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న 15నిమిషాల్లోనే దరఖాస్తుదారుని పేరున ఇప్పటికే మంజూరు కాబడిన 1బి ఖాతా దాఖలా వ్యవసాయ భూముల నమోదుతో పట్టాదారు పాస్‌పుస్తకం పొందవచ్చునన్నారు. ఈ సదుపాయాలు రైతులు పొందాలంటే 1బి ఖాతాకు మాత్రమే పాస్‌పుస్తకం వస్తుంది. నోషనల్ ఖాతాకు రాదు. ఆధార్ అనుసంధానం 1బి ఖాతాకు తప్పనిసరిగా జరిగి ఉండాలి. రెవెన్యూ వివాద రిజిష్టర్‌లో ఉన్న భూములకు పాస్‌పుస్తకం రాదు. వ్యవసాయేతర భూములకు పాస్‌పుస్తకం రాదు. తహసీల్దార్ డిజిటల్ సంతకం లేని భూములకు పాస్‌పుస్తకం అందదు. ఆధార్ వేలిముద్రలు స్పష్టంగా ఉన్న వారికి మాత్రమే పాస్‌పుస్తకం వస్తుంది. రైతు స్వయంగా మీ సేవలో బయోమెట్రిక్ ఇవ్వాల్సి ఉంటుంది. మ్యుటేషన్ జరిగి, రెగ్యులర్ ఖాతా నెంబర్ ఉన్న భూములకు మాత్రమే పాస్‌పుస్తకం జనరేట్ అవుతుందని తహసీలార్ ఎంవీ తిలక్ వివరించారు. రైతులు ఈ సదుపాయాలు పొందాలంటే వీటిని తప్పనిసరిగా పాటించాలన్నారు.



పెదఅమిరంలో రొయ్యల పరిశ్రమల నుంచి
శుద్ధి చేయకుండా వస్తున్న కలుషిత నీరు

కాల్వలోకి కలుషిత నీరు

కాళ్ళ : పెదఅమిరం గ్రామంలో రొయ్యలు పరిశ్రమల నుంచి కలుషిత నీరు పంటబోదెల్లోకి శుద్ధి చేయకుండా వదిలేస్తున్నారు. దీనితో పంటబోదెలు కాలుష్యభరితంగా మారింది. దీనితో జువ్వలపాలెం జాతీయ ప్రధాన రహదారి నుంచి పెదఅమిరం గ్రామం వద్ద ఒక కిలోమీటరు పొడవునా రొయ్యల పరిశ్రమలు, రొయ్యలషెడ్లు ఉన్నాయి. ఈ రహదారి నుంచి ప్రయాణించేవారు ఈ కాలుష్యం దుర్వాసన భరించలేకపోతున్నారు. రొయ్యలను కొనుగోలు చేసిన తరువాత రొయ్యల కలుషితనీరు నేరుగా పంటబోదెల్లోకి వదిలేస్తున్నారు. రొయ్యలను శుభ్రం చేసేటప్పుడు వివిధ రసాయనాలు వాడతారు. ఆ నీటిని వేరే ప్రాంతాలకు పంపి శుద్ధి చేసి అప్పుడే పంటబోదెలోకి వదలాలి. అటువంటిదేమి చేయకుండానే నేరుగా కలుషిత నీటిని వదిలేస్తున్నారు. వీటిని నియంత్రించవలసిన కాలుష్యనియంత్రణ బోర్డు అధికారులు, పంచాయతీ అధికారులు వీటి గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రొయ్యల పరిశ్రమల నుంచి కలుషిత నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

గ్రామాల్లో తప్పని తాగునీటి కష్టాలు

కాళ్ళ : ఎప్పుడూ ఎటు చూసినా నీటిప్రవాహాలు.. చెరువుల్లో నీరు ఉన్నా తాగునీటి కష్టాలే. చేపలు, రొయ్యల చెరువులు ఇష్టారాజ్యంగా తవ్వడంతో పంటకాలువల్లో కలుషిత, పసరు నీరు మాత్రమే ఉంటోంది. దీనితో నీటి కోసం డెల్టా ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. స్వచ్ఛమైన నీరు అందక నీటిని కొనుగోలు చేయవలసిన దుస్థితి ఏర్పడింది. స్వచ్ఛమైన తాగునీరు గ్రామప్రజలకు అందాలంటే సమగ్ర రక్షిత మంచినీటి పథకాలే ఆధారం. ప్రజల ఆరోగ్యం కోసం నీటి కాలుష్యాన్ని అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న
లయన్స్‌క్లబ్ ఆఫ్ కాళ్ళకూరు వెంకటేశ్వర నూతన కమిటీ

ఏకగ్రీవంగా లయన్స్ క్లబ్ కమిటీ ఎన్నిక

కాళ్ళ : కాళ్ళకూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కాళ్ళకూరు వెంకటేశ్వర నూతన కమిటీ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. కాళ్ళకూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ కమిటీ ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా అడ్డాల శివరామరాజు(కాళ్ళకూరు సర్పంచ్), క్లబ్ సెక్రటరీగా అడ్డాల వెంకటనరసింహరాజు, క్లబ్ ట్రెజరర్‌గా అడ్డాల వెంకటసుబ్బరాజు ప్రమాణస్వీకారం చేశారు. విశిష్ట అతిథిగా పీఎంజెఎఫ్‌సీహెచ్ కృష్ణంరాజు, ప్రమాణస్వీకార కార్యనిర్వహణాధికారిగా మేకా శ్రీరామ్, సురేష్‌లు ప్రమాణస్వీకారానికి విచ్చేశారు. సూర్యనారాయణరాజు, పల్లి అప్పిరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు పివి జగన్నాధరాజు, వి సత్యనారాయణరాజు, ఏవి సుబ్బరాజు, అడ్డాల వెంకటనాగరాజు, కలువపూడి సొసైటీ అధ్యక్షుడు మంతెన రామరాజు(రాంబాబు), మంతెన పెదనరసింహరాజు, మంతెన చిననరసింహరాజు, అడ్డాల వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ పై ఎంపీపీ ఆగ్రహం

పాలకోడేరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు సక్రమంగా జరిగే విధంగా, కూలీలకు ఎప్పటికప్పుడు పనికి తగ్గ వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పాలా వెంకటచలపతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులపై గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాలా వెంకటచలపతి మాట్లాడుతూ మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల కోసం కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సాంబపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చీకటి పడే వరకు ఫీల్డ్ అసిస్టెంట్లను పంపించకపోవడం, తదితర విషయాలపై ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి చాలా ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ పై తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఆదేశించారు. దీనితో ఎంపీడీవో వెంకటరత్నం కలుగచేసుకుని ఫీల్డ్ అసిస్టెంట్లు ఇప్పటి వరకు తనకు ఎటువంటి ఫిర్యాదులు చెయ్యలేదని, ఫిర్యాదు అందిన వెంటనే ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని తెలిపారు.



విస్సాకోడేరులో పాఠశాలలకు బంద్
ప్రకటించడంతో తిరిగి వెళుతున్న విద్యార్థులు

విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

పాలకోడేరు : విద్యారంగ సమస్యలపై డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ పాలకోడేరు మండలంలో సంపూర్ణంగా జరిగింది. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం బంద్‌ను పాటించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు ముందుగా ఆయా గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలల వద్దకు వెళ్ళి బడులను మూయించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు అల్లూరి అరుణ్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు గడుస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కారానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడానికి ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ళను మూసివేత జరుగుతోందన్నారు. ఈ చర్యలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు.



పాలకోడేరులో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌రాజు, పంచాయతీ సిబ్బంది

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

పాలకోడేరు : పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆ గ్రామంలో ఉన్న ప్రతీఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌రాజు అన్నారు. బహిరంగ మలవిసర్జన నివారణ వారోత్సవాల్లో భాగంగా పాలకోడేరులో స్వచ్ఛభారత్ మిషన్ కింద పారిశుధ్య పనులను చేయించే కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎప్పటి మురుగు అప్పుడే వెళ్ళిపోయే విధంగా ఉండే విధంగా డ్రెయినేజీ పనులు చేపట్టారు. అదే విధంగా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను ఎక్స్‌కవేటర్ ద్వారా ట్రాక్టర్లలోకి వేయించి వేరే ప్రదేశాలకు తరలించారు. ఈ సందర్భంగా పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారందరికీ సత్వరమే అవి కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

చినకాపవరంలో 12న విగ్రహ ప్రతిష్ఠ

చినకాపవరం(ఆకివీడురూరల్ : చినకాపవరం గ్రామంలో వెంకయ్యవయ్యేరు కాలువ గట్టున శ్రీ విజయ గణపతి స్వామి వారి నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ దారపురెడ్డి కనకయ్య తెలిపారు. గ్రామస్థులు, దాతల సహకారంతో సుమారు రూ.20 లక్షలతో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయంలో శ్రీ విజయ గణపతి స్వామివారు, మూషికవాహనం, బలిపీఠం, శిఖరం, నాగబంధం, విగ్రహ ప్రతిష్ఠలు జరుగుతాయని తెలిపారు. 11వ తేదీన పుణ్యాహవచనం జరుగుతుందని, 12వ తేదీ ఉదయం 9.14 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ఠ మహా కుంభాబిషేకం జరుగుతాయని తెలిపారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు

నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




		వనామి రొయ్య ధర కేజీలో	
కట్లా-బొచ్చె	రూ.104=00	30 కౌంట్	రూ.430=00
శీలావతి	రూ.102=00	40 కౌంట్	రూ.380=00
పండుగప్ప	రూ.350=00	50 కౌంట్	రూ.330=00
గడ్డిచేప	రూ. 90=00	60 కౌంట్	రూ.300=00
రూప్‌చంద్	రూ. 85=00	70 కౌంట్	రూ.280=00
బంగారుతీగ	రూ. 90=00	80 కౌంట్	రూ.270=00
వాలుగ	రూ.140=00	90 కౌంట్	రూ.240=00
కొరమీను	రూ.330=00	100 కౌంట్	రూ.230=00
ఫంగస్	రూ. 58-00		

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్‌ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

శిథిలావస్థలో పాఠశాల భవనం

ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు, సత్వరమే తొలగించాలని వినతి

పెదకాపవరం(ఆకివీడురూరల్): పెద కాపవరం గ్రామంలోని ఎంపీపీ పాఠశాల శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతూ ప్రమాదభరితంగా ఉంది. 1985లో ఈ పాఠశాలను నిర్మించారు. ఈ భవనం పక్కనే నూతన భవనం 2016లో నిర్మించారు. పాఠశాల తరగతులను ఆ నూతన భవనంలో నిర్వహిస్తున్నారు. ఆ భవనానికి సంబంధించిన కొన్ని పనులు జరగాల్సి ఉంది. ప్రక్కనే ఉన్న పాత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. భవనం పై కప్పు పెచ్చులు పెచ్చులుగా ఊడిపోతున్నది. విద్యార్థులు ఈ భవనం పక్కనుంచే వెళ్ళాల్సి రావడంతో వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కు బిక్కుమంటూ ఉన్నామని వాపోతున్నారు. రెండుసార్లు శిథిలమైన భవనం తొలగించాలని ప్రతిపాదనలు పంపినా అధికారులు తాత్సారం చేస్తున్నారని, పిల్లల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకుని పాఠశాల పాత భవనాన్ని తొలగించాలని పలువురు కోరుతున్నారు.


పెదకాపవరంలో ప్రమాదకరంగా మారిన ప్రాథమిక పాఠశాల భవనం

అనర్హులను తొలగించేందుకే గ్రామ సభలు

ఆకివీడు: ఎన్టీఆర్ గృహాలకోసం దరఖాస్తులు చేసుకున్నవారిలో అర్హులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ వి.నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మాదివాడ కల్యాణ మండపంలో గ్రామసభ జరిగింది. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజాసాధికార సర్వేలో ఇళ్ళులేని వారి జాబితాలో ప్రజలు చెప్పిన విధంగా నమోదు జరిగిందన్నారు. ఇల్లుండి, పింక్‌కార్డు, ప్రభుత్వోద్యోగి, రెండున్నర ఎకరాలు మాగాణి పైబడి ఉన్నట్లయితే వారిని ప్రస్తుతం అనర్హులుగా గుర్తించే ప్రక్రియ సాగుతోందన్నారు. గృహనిర్మాణ ఏఈ గోపాలరాజు మాట్లాడుతూ ప్రజా సాధికార సర్వేలో మండలంలో 9,600 మంది ఇళ్ళు నిర్మించుకోవాలంటూ దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో అర్హులను గుర్తించేందుకు ఎంపీడీవో, తహసీల్దార్, వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో మూడు టీమ్‌లు పని చేస్తున్నాయన్నారు. బుధవారం అజ్జమూరు, తరటావ, ధర్మాపురం అగ్రహారం, చెరుకుమిల్లి, గురువారం మాదివాడ, కుప్పనపూడి, అయి-భీమవరం, మందపాడులో గ్రామసభలు నిర్వహించారన్నారు. శుక్రవారం గుమ్ములూరు, అప్పారావుపేట, దుంపగడప, 16న కోళ్ళపర్రు, రాజులపేట, సిద్ధాపురం, ఆకివీడు, 17న ఆకివీడు, చినకాపవరం, చినమిల్లిపాడు, 18న పెదకాపవరంలో గ్రామసభలు నిర్వహించి నివేదికను ఉన్నతధికారులకు అందజేయవలసి ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఠాగూర్, ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్, ఎంపీటీసీ పుప్పాల పండు, పంచాయితీ బోర్డు సభ్యుడు అడపా అబ్బులు, కిమిడి నాగరాజు తదితరులు ఉన్నారు.


గ్రామసభలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి


విద్యా సంస్థల బంద్‌లో పాల్గొన్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

విద్యారంగంపై అలసత్వాన్ని వీడాలి

ఆకివీడు: విద్యారంగంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి డీవీ సాగర్‌వర్మ అన్నారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ-ప్రైవేటు పాఠశాలలు బంద్ చేశారు. వర్మ మాట్లాడుతూ విద్యారంగంపై ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. గత మూడేళ్ళలో పలు ప్రభుత్వ పాఠశాలలు మూసేశారని, ఈ ఏడాది కూడా మరింత కుదించే ప్రయత్నాలు సాగుతున్నాయని విమర్శించారు. బడుగు-బలహీన విద్యార్థులకు అందుబాటులో ఉన్న కొన్ని సంక్షేమ వసతిగృహాలను కూడా సరిపడా విద్యార్థులు లేరన్న సాకుతో మూసివేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకుంటోందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తోందని వారు దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఆర్.యుగంధర్, రాజేష్, సుధీర్, శామ్యూల్, నాగరాజు, రాంబాబు, సుందరయ్య పాల్గొన్నారు.

ఉండిలో విద్యాసంస్థలు బంద్

ఉండి: ఉండిలో విద్యాసంస్థలను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ చేయించారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ బంద్ కార్యక్రమంలో సంఘం నాయకుడు సాగర్‌వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తుందంటూ విమర్శించారు. ఉండిలో బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు యుగందర్, నాగరాజు భావన, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి చెరువులను పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ఉండి: మంచినీటి చెరువులను ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరావు పరిశీలించారు. గురువారం ఉండి మండలం ఉండి, అగ్రహారంలోని మంచినీటి చెరువులను ఆయన పరిశీలించి చెరువు నీరు కలుషితం కాకుండా పంచాయతీ సిబ్బందికి సూచనలిచ్చారు. ప్రజలకు పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన తాగు నీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు ఎన్టీఆర్ సుజల మంచినీటిని అందిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ సిబ్బంది ప్రజలకు అందించే తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.


దివ్యాంగురాలికి పింఛను అందజేస్తున్న గ్రామ సర్పంచ్ గణపతి

అర్హులందరికీ పింఛన్లు అందజేస్తాం

ఆకివీడు: అర్హులైన అందరికీ పింఛన్లు అందజేయడమే తమ ధ్యేయమని ఆకివీడు సర్పంచ్ గొంట్లా గణపతి అన్నారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దివ్యాంగురాలికి పింఛను అందజేశారు. గణపతి, పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నూతనంగా 133 పింఛన్లు మంజూరైనాయని వాటిని అందిస్తున్నామన్నారు. రానున్న కాలంలో గ్రామంలో అర్హులుంటే దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా పింఛన్లు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఠాగూర్, పంచాయతీ బోర్డు సభ్యురాలు ఇల్లాపు కృష్ణవేణి, టీడీపీ నేత కిమిడి నాగరాజు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి శాంతియుతంగా కాపు నేతల నిరసనలు

ఆకివీడు: కాపులకు బీసీ రిజర్వేషన్ అమలు చేయాలంటూ ఉద్యమిస్తున్న....ముద్రగడకు మద్దతుగా శుక్రవారం నుంచి మరలా శాంతియుతంగా నిరసనలు తెలుపుతామని రాధా-రంగ మిత్ర మండలి నిర్వాహకుడు నిమ్మల నాగు.. గురువారంనాడు మీడియాకు తెలిపారు. కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభాన్ని కలిసి తమ సానుభూతిని తెలిపామని నాగు చెప్పారు. ఉదయం పురుషులు, సాయంత్రం మహిళలు కొవ్వొత్తులు-కాగడాల ప్రదర్శనలు చేయనున్నట్టు వెల్లడించారు. ముద్రగడను కలిసిన వారిలో బండారు వెంకటరత్నంనాయుడు, చిన్ని తదితరులు ఉన్నారు.


మహదేవపట్నంలో వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

రూబెల్లా టీకా వేయించాలి

ఉండి: మీజిల్స్-రూబెల్లా టీకాను పిల్లలందరికీ తప్పక వేయించాలని సర్పంచ్ జుత్తుగ శ్రీనివాసరావు అన్నారు. ఉండి మండలం మహదేవపట్నం పాఠశాలలో గురువారం విద్యార్థులకు టీకాను వేసిన సంబంధిత ఏఎన్ఎంలు ఈ టీకా వలన ఉపయోగాలు తదితర అంశాలపై వివరించారు. సంబంధిత ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహమూర్తి, ఎంపీటీసీ వనిమా వెంకట సుబ్బలక్ష్మి, గంధం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


నందమిల్లిపాడు గ్రామంలో ఫిల్టర్ బెడ్‌లను బాగు చేయిస్తున్న సర్పంచ్ తోట శివాజీ

రూ.1.60లక్షలతో ఫిల్టర్ బెడ్‌ల అభివృద్ధి

సిద్దాపురం(ఆకివీడురూరల్) : నందమిల్లిపాడు గ్రామంలోని రెండు ఫిల్టర్ బెడ్‌లను రూ.1.60లక్షలతో అభివృద్ధి చేస్తున్నట్లు సర్పంచ్ తోట శివాజీ తెలిపారు. 15యూనిట్ల ఇసుక, మూడు యూనిట్లు కంకర రెండు ఫిల్టర్ బెడ్‌లలో వేస్తున్నట్లు తెలిపారు. ఇసుక కడిగి ఫిల్టర్‌బెడ్‌లకు రంగులు వేసి, అడుగు ఉన్న ఇటుకను క్లోరిన్ వాటర్‌లో కడిగి బెడ్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని మంచినీటి చెరువులోనికి నీటిని నింపారు. ఆంధ్రజ్యోతి కథనం మేరకు పాలకులు స్పందించి ఫిల్టర్‌బెడ్‌ల అభివృద్ధి పనులు ప్రారంభించారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నేను టీడీపీకి చెందిన వాడినే.. పార్టీ కార్యక్రమాలకు పిలవండి

సర్పంచ్ బళ్ల రమేష్

ఉంగుటూరు: ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్ల పంపిణీ విషయంలో తనకు తెలియకుండా ఎంపీటీసీ ఎన్.పెద్దిరాజు లబ్ధిదారులకు అందజేశారని, తానూ తెలుగుదేశం పార్టీ వాడినే అని సర్పంచ్ బళ్ళ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై తనను కూడా పార్టీ కార్యక్రమాలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవాలని ఈ సందర్భంగా విలేకర్ల వద్ద ఆయన తన గోడును వెల్లబోసుకున్నారు.

గురు బోధ



బాలికలను విద్యలో ప్రోత్సహించాలి

కత్తుల ఝూన్సీరాణి
ఉపాధ్యాయిని, బాదంపూడి

మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభావ అనే సూక్తులు కేవలం తరగతి గదిలోని గోడలకు పరిమితమవుతున్నాయి. అటువంటి సూక్తులను విద్యార్థులకు నిత్యం నేర్పడం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల విలువలు సమాజంలో తెలియజేయవచ్చు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో గురువు (ఉపాధ్యాయుడు) విలువ ఎంతో ప్రధానమైనది. అనేక మంది నిరక్షరాస్య కుటుంబాలు ఉన్న ఈ సమాజంలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది. ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించి సమాజంలో రుగ్మతులను బాలికలకు వివరించేలా ప్రయత్నం చేయాలి.

● ఉంగుటూరు

నేడు సుంకర చంద్రమౌళి సంస్మరణ సభ

భీమడోలు: స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు, సిరామిక్ పరిశ్రమ వ్యవస్థాపకుడు సుంకర చంద్రమౌళీశ్వరరావు సంస్మరణ సభ భీమడోలు జంక్షన్‌లో జరగనుంది. శ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో జరిగే చంద్రమౌళి సంస్మరణ కార్యక్రమానికి వివిధ వామపక్షాల నాయకులు, కార్యకర్తలు, రాజకీయ నాయకులు, అభిమానులు, ప్రజలు, కార్మికులు తరలివచ్చి ఆయన సేవలను, ఆశయాలను స్మరించుకోవాలని సీఐటీయూ నాయకులు ఆర్.లింగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సుంకర చంద్రమౌళీశ్వరరావు ఈ నెల 1వ తేదీన అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :	
మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	లై
భీమడోలు :	
శ్రీనివాస	నక్షత్రం

ఆ మలుపులు... ప్రమాదాలకు పిలుపులు...



నారాయణపురం నుంచి గణపవరం వెళ్ళే రహదారిలో చేబ్రోలు సొసైటీ కార్యాలయ సమీపంలో ఉన్న మలుపు

చేబ్రోలు-ఉండి రహదారిలో తరచూ ప్రమాదాలు
హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటుచేయని వైనం

ఉంగుటూరు: చేబ్రోలు నుంచి ఉండి వెళ్ళే ఆర్ అండ్ బీ రహదారిలో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతునాయి. ఈ రహదారిలో పలు ప్రమాదకర మలుపులు వద్ద హెచ్చరిక బోర్డులు సైతం లేకపోవడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం అటుగా క్వారీ, చేపల లారీలు, కాలేజీ బస్సులు వెళ్తుంటాయి. దీనివల్ల రద్దీ పెరుగుతున్నప్పటికీ ప్రమాదాల నివారణకు ఆర్‌అండ్‌బీ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ద్విచక్రవాహనదారులైతే రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల లైటింగ్ కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాలకు పలుచోట్ల గోతులు ఏర్పడడంతో అందులో పడి గాయాలపాలవుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురుకోరుతున్నారు.



నారాయణపురం శివారు ప్రమాదకరమైన మలుపు

ఇందిరమ్మకాలనీ ఓహెచ్ నుంచి తాగునీరివ్వాలి



తాగునీటి కోసం చిన్నరామచంద్రపురం ప్రజల ర్యాలీ

చిన్నరామచంద్రపురం ప్రజలు ర్యాలీ

గణపవరం: జగన్నాథపురం ఓవర్ హెడ్ ట్యాంకు నుంచి పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదని ఇందిరమ్మకాలనీ ట్యాంకు నుంచి నీరు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉప సర్పంచ్ పాండురంగారావు ఆధ్వర్యంలో చినరామచంద్రపురం గ్రామస్తులు నిరసన ర్యాలీ నిర్వహించారు. గతంలో ఇందిరమ్మకాలనీ ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి చినరామచంద్రపురానికి వేస్తున్న పైపులైన్ పనులను ఇందిరమ్మ కాలనీ వాసులు అడ్డుకున్నారు. చినరామచంద్రపురం గ్రామానికి నీటిసరఫరా చేస్తే తమకు తాగునీటికి ఇబ్బందులు కలుగుతాయని ఇందిరమ్మ కాలనీ వాసులు పనులను అడ్డుకున్నారు. ప్రస్తుతం జగన్నాధపురం నుంచి చిన్నరామచంద్రపురం మీదుగా ఇందిరమ్మ కాలనీకి పైపులైన్ ద్వారా నీటిసరఫరా జరుగుతుంది. తమకు ఇందిరమ్మకాలనీ ట్యాంకు నుంచి నీరు ఇవ్వాలని ర్యాలీ నిర్వహించి సర్పంచ్ కూనిరెడ్డి సోమేశ్వరరావు, కార్యదర్శి కిషోర్‌కు మొరపెట్టుకున్నారు. త్వరలో నీటిసరఫరా చేస్తామని సర్పంచ్ సోమేశ్వరరావు చిన్నరామచంద్రపురం ప్రజలకు హామీ ఇచ్చారు.

'ఆమెన్' చీరల వితరణ

ఉంగుటూరు: యర్రమిల్లిపాడులో గురువారం ఆమెన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకురాలు యవాంజలిన్, డైరెక్టర్ అశోక్, ఉప సర్పంచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో చోరీ

ఉంగుటూరు: కైకరం నారాయణరాజు కాంప్లెక్స్‌లోని మూడు దుకాణాల్లో వెంటిలేటర్‌ను తొలగించి దుండగులు ప్రవేశించి వస్తువులను చెల్లాచెదురు చేశారు. అయితే దుకాణాల్లో పెద్దగా సొమ్ము ఉంచకపోవడంతో చిల్లర డబ్బులు దొంగతనం జరిగినట్టు బాధితులు చేబ్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

అర్ధవరం (గణపవరం): పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్లను వేయించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అర్ధవరం సర్పంచ్ దండు విద్యా అన్నపూర్ణశృతి అన్నారు. గురువారం పంచాయతీ కార్యాలయ భవనంలో వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.



వేదిక నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దాత శేషగిరిరావు

వేదిక నిర్మాణానికి రూ. లక్ష విరాళం

ఉంగుటూరు: నారాయణపురం నెం.1 ఎంపీపీ పాఠశాల ఆవరణలో వేదిక నిర్మాణం నిమిత్తం నారాయణపురం గ్రామానికి చెందిన దాత అప్పసాని శేషగిరిరావు రూ.లక్ష విరాళం అందించారు. ఈసందర్భంగా ఆయన వేదిక నిర్మాణానికి భూమి పూజ చేసారు. మాజీ సర్పంచ్ అక్కిన నాగమణి, మండల మానవతా సంస్థ అధ్యక్షులు పుసులూరి ప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు ఎం.అరుణ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం భేష్



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో పద్మ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

గణపవరం: పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఎంపీడీవో జి.పద్మ అన్నారు. గణపవరం చింతలపాటి బాపిరాజు జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తుప్పలు తొలగించి మొక్కలు నాటారు. ఎంపిడివో జి. పద్మ మాట్లాడుతూ ప్రపంచాన్ని కాలుష్య మహమ్మారి పీడిస్తోందని నేడు మానవుడు స్వచ్ఛమైన గాలి పీల్చలేని దయనీయ స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కలు పెంచే బాధ్యతను విద్యార్థులు తీసుకోవడం శుభపరిణామన్నారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ దశక వంశీ మాట్లాడుతూ మొక్కలు నాటిన తర్వాత వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవి, అధ్యాపకులు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బదిలీ అయిన చేబ్రోలు యస్సై సురేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

సేవలు గుర్తింపునిస్తాయి

ఉంగుటూరు: ఉద్యోగులు వారు పనిచేసిన కాలంలో చేసిన సేవలే గుర్తింపు తెస్తాయని గణపవరం సిఐ ఎన్.దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం రాత్రి చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో బదిలీపై వెళ్ళిన ఎస్ఐ చావా సురేష్‌ను గణపవరం సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జోషీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం కత్తిమీద సాములాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో గణపవరం,నిడమర్రు, చేబ్రోలు యస్సైలు హరికృష్ణ, వీరబాబు, తాడినాగవెంకట్రాజు పాల్గొని చావాసురేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బంది, హోంగార్డులు, కమ్యూనిటీ పోలీసుల బృందం పాల్గొని ఆయనను సన్మానించారు.ఈసందర్భంగా చావా సురేష్ తయారుచేసిన స్టడీ మెటీరియల్‌ను కొంతమంది సీపీవోలకు అందించారు. డాక్టర్ జోషీ చేబ్రోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని సిబ్బందికి యూనిఫారం అందజేశారు.

'సోపానం' ఇంటర్వ్యూలకు హాజరుకండి

గణపవరం: స్వయం ఉపాధి సోపానం 2017-18 సంవత్సరానికి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నవారంతా ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు గణపవరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీవో జి.పద్మ కోరారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, మైనార్టీలకు చెంది, రుణాల కోసం చేసుకున్న వారంతా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

ఎవరెవరు.. ఏయే తేదీల్లో హాజరుకావాలి

ఈ నెల 16న పిప్పర ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో జరిగే ఇంటర్వ్యూలకు ముగ్గళ్ళ, సిహెచ్ అగ్రహారం దరఖాస్తులు దారులు పాల్గొనాలన్నారు. అదేరోజు తాడేపల్లిగూడెంకు చెందిన యూబీఐ ఆధ్వర్యంలో కాశిపాడు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు గణపవరం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతాయి. 17న అత్తిలి యూకో బ్యాంకు ఆధ్వర్యంలో మొయ్యేరు, డికెవల్లి, కోమర్రు, అత్తిలి ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ముప్పర్తిపాడు, 18న పిప్పర ఎస్‌బీఐ ఆధ్వర్యంలో వీరేశ్వరపురం, వాకపల్లి, వెంకట్రాజుపురం, జల్లికొమ్మర, కోముట్లపాలెం, పిప్పర, పిప్పర ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో పిప్పర, 19న అర్ధవరం ఎస్‌బీఐ ఆధ్వర్యంలో అర్ధవరం, వెలగపల్లి, 22న యండగండి ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో కేశవరం, జల్లికాకినాడ, ఎస్.కొండేపాడు, అప్పన్నపేట, గణపవరం కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో వల్లూరు, ఎ.గోపవరం, 23న గణపవరం ఎస్‌బీహెచ్ ఆధ్వర్యంలో సరిపల్లె, కొత్తపల్లి 29న గణపవరం ఎస్‌బీఐ ఆధ్వర్యంలో గణపవరం, వరదరాజపురం దరఖాస్తుదారులు హాజరుకావాలన్నారు. 30న గణపవరం ఏబీ ఆధ్వర్యంలో గణపవరం, 31న గణపవరం డీసీసీబీ ఆధ్వర్యంలో మొయ్యేరు, డికెవల్లి, కోమర్రు, గణపవరం ధరఖాస్తుదారులు ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపిడివో పద్మ కోరారు.